తెలుగు దినపత్రిక
epaper.ninadamnews.com
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం, జులై 31, 2026 | సంపుటి - 22 | సంచిక 303 | వెల - 7 | పేజీలు - 12 - 8
Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




## ప్రధాని రాజీనామా చేస్తేనే మంచిది

- మోడీ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మారాలి
- రాష్ట్రాల్లో విద్యార్థులను వేధిస్తే మళ్లీ ఆందోళన తప్పదు
- కాక్రోచ్ చీఫ్ అభిజిత్ దీప్కే హెచ్చరిక

*ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన పదవికి రాజీనామా చేసి సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మారాలని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఎద్దేవా చేశారు. దేశాన్ని పాలించడం కంటే ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మోదీ బాగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రధాని పదవికి రాజీనామా చేసి దేశాన్ని నడిపే బాధ్యతను మరో నాయకుడికి అప్పగించాలన్నారు.*

**పుణె,జూలై30(నినాదం):** ఢిల్లీలో నిరసనలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత తొలిసారి తన స్వస్థలమైన మహారాష్ట్రకు అభిజీత్ చేరుకున్నారు. ఈ సందర్భంగా అభిజీత్ దీప్కే మీడియాతో మాట్లాడుతూ.. ఢిల్లీలో ఆందోళనలను విరమించిన

▸▸తరువాయి2లో..

# సర్‌పై ఎవరి ఎజెండా వారిదే



## ఓటుపై పోరు.. రాజకీయ పార్టీలకు టెన్షన్!

- ఓటర్ల శుద్ధి నత్తనడక... గడువు ముగిసేలోగా పూర్తి అవుతుందా?
- ఓటు బ్యాంకులపై దృష్టి... ఒక్కో ఓటు కోసం అధికారప్రతిపక్షాల హోరాహోరీ







**హైదరాబాద్ / నినాదం ప్రత్యేక ప్రతినిధి**

*తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (Special Intensive Revision - SIR) ఇప్పుడు ఎన్నికల కమిషన్ కార్యక్రమం మాత్రమే కాదు... రాష్ట్ర రాజకీయాల ప్రధాన అజెండాగా మారింది. ఆగస్టు 3తో ఫారాల సేకరణ గడువు ముగియనున్న తరుణంలో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 60 శాతం వరకు మాత్రమే డిజిటలైజేషన్ పూర్తయిందని సమాచారం వెలువడుతోంది. దీంతో గడువు ముగిసేలోగా ప్రక్రియ పూర్తి అవుతుందా? లేక మరోసారి పొడిగిస్తారా? అన్న ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో నెలకొంది.*

ఇంటింటికీ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ దాదాపు పూర్తయినప్పటికీ, ఓటర్ల నుంచి నింపిన ఫారాలను తిరిగి సేకరించడం, వాటిని డిజిటల్ రికార్డులుగా మార్చడం ఆశించిన వేగంతో సాగడం లేదని తెలుస్తోంది. సిబ్బంది కొరత, సాంకేతిక సమస్యలు, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో ప్రక్రియ ఆలస్యమవుతోందని అధికారులు చెబుతుండగా, ప్రతిపక్షాలు మాత్రం ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయలేదని విమర్శిస్తున్నాయి.

**జూలై 24తో ముగియాల్సిన గడువును ఇప్పటికే 10 రోజులు పొడిగించిన ఎన్నికల సంఘం... ఆగస్టు 10న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా, అక్టోబర్ 12న తుది జాబితా విడుదల చేస్తామని ప్రకటించింది. అయినప్పటికీ ప్రస్తుత పరిస్థితుల్లో ఈ గడువు సరిపోదని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి.**

### పరస్పర ఆరోపణలు... పెరుగుతున్న రాజకీయ వేడి

ఓటర్ల జాబితా సవరణ అంశంపై అధికార, ప్రతిపక్షాల మధ్య ఆరోపణలు మరింత తీవ్రం అవుతున్నాయి.
ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు, మైనారిటీల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని కాంగ్రెస్ ఆరోపిస్తుండగా... ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని, డూప్లికేట్ పేర్లు తొలగించాల్సిన అవసరం ఉందని బీజేపీ, బీఆర్ఎస్ వాదిస్తున్నాయి.
దీంతో ఎన్నికల ప్రక్రియ పరిపాలనా అంశం కంటే రాజకీయ అంశంగా మారిపోయిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### ప్రజల్లోనూ ఆందోళన

ఓటర్ల జాబితాలో పేరు లేకుంటే ఎన్నికల్లో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉండటంతో ప్రజల్లో కూడా ఆందోళన నెలకొంది. తమ పేరు జాబితాలో ఉందో లేదో ధృవీకరించుకోవాలని, అవసరమైన పత్రాలు సమర్పించాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామాలు, కాలనీలు, అపార్ట్‌మెంట్లలో ప్రజలు కూడా తమ పేర్లపై ఆరా తీస్తున్నారు.

### ఎన్నికల సంఘం ముందు సవాల్

ఇప్పటికీ సుమారు 40 శాతం ప్రక్రియ పూర్తి కావాల్సి ఉండటం, గడువు సమీపించడం, రాజకీయ ఒత్తిడి పెరగడం వంటి పరిస్థితుల్లో ఎన్నికల సంఘం ముందున్న సవాళ్లు మరింత పెరిగాయి. అదనపు సిబ్బందిని నియమించడం, డిజిటలైజేషన్ వేగవంతం చేయడం, ప్రతి ఫారాన్ని సమయానికి నమోదు చేయడం ఇప్పుడు అత్యవసరంగా మారింది.

### ప్రధాన ప్రశ్న

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన రాజ్యాంగ హక్కు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా, అలాగే అనర్హ పేర్లు కూడా లేకుండా పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయడం ఎన్నికల సంఘం ప్రధాన బాధ్యతగా మారింది.

**గడువు ముగిసేలోగా ప్రక్రియ పూర్తి అవుతుందా? మరోసారి గడువు పొడిగిస్తారా? లేక ఎన్నికల షెడ్యూల్‌ను దృష్టిలో పెట్టుకుని వేగవంతంగా పూర్తి చేస్తారా? అనే అంశాలపై ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల దృష్టి మొత్తం కేంద్రీకృతమైంది. రాబోయే రోజుల్లో ఎన్నికల సంఘం తీసుకునే నిర్ణయాలు తెలంగాణ రాజకీయాలపై కీలక ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.**




### ఒక్కో ఓటు కోసం రంగంలోకి పార్టీలు

*ఈ ప్రక్రియలో రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో నిమగ్నమయ్యాయి. తమకు అనుకూల ఓటర్లు జాబితాలో ఉండేలా, ఒక్క ఓటు కూడా కోల్పోకుండా చూసేందుకు బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాయి.*

**బీఆర్ఎస్ ..**
బీఆర్ఎస్ ఇప్పటికే ఆరు నెలల పాటు గడువు పొడిగించాలని డిమాండ్ చేసింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పార్టీ శ్రేణులతో వరుస సమావేశాలు నిర్వహిస్తూ ప్రతి ఇంటికి వెళ్లాలని ఆదేశిస్తున్నారు.

**బీజేపీ ..**
బీజేపీ కూడా ఈ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టింది. అక్రమ చొరబాటుదారులు, డూప్లికేట్ ఓట్లు, అర్హత లేని పేర్లను తొలగించాలని, అదే సమయంలో అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని పార్టీ నాయకత్వం సూచిస్తోంది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు జిల్లా వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు.

**మజ్లిస్ ..**
మజ్లిస్ (AIMIM) తన బలమైన పట్టణ ప్రాంతాల్లో ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా బూత్ స్థాయి నాయకులను అప్రమత్తం చేసింది.

**కాంగ్రెస్ ..**
కాంగ్రెస్ అయితే ఈ అంశాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు జూమ్ సమావేశాలు నిర్వహించి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రక్రియను నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఢిల్లీలో ఏఐసీసీ నాయకత్వంతో కూడా ఆయన ఈ అంశంపై ప్రత్యేకంగా సమీక్షించినట్లు సమాచారం.

## ఓటరు జాబితా సవరణతోపథకాలకు సంబంధం లేదు

- ప్రజలు అనవసర అపోహలకు గురి కావద్దు
- ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి స్పష్టీకరణ

▸▸తరువాయి2లో..



**హైదరాబాద్,జూలై30(నినాదం):** రాష్ట్రంలో ఎసఐఆర్ పక్రియలో భాగంగా చేపడుతున్న ఓటరు జాబితా సవరణకు, ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఎసఐఆర్ పక్రియ పురోగతిపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్లతో ఎసఐఆర్ పక్రియలో భాగంగా డిజిటలైజేషన్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

## విధి నిర్వహణలో భయానికి తావు లేదు

- నిజాయితీగా విద్యుక్త ధర్మం నిర్వహించండి
- సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ జ్ఞానేంద్ర



**న్యూఢిల్లీ,జూలై30(నినాదం):** సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. విధుల్లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన సిబ్బందికి సన్మానం చేసిన కార్యక్రమంలో ఆయన ఉత్తేజపూరిత ప్రసంగం చేశారు. ఎలాంటి భయం లేకుండా పనిచేయాలని బలగాలకు పిలుపునిచ్చారు.

▸▸తరువాయి2లో..

# 2034 వరకు నేనే సీఎం

- తెలంగాణ విద్యారంగం బలోపేతానికి కృషి
- కార్పోరేట్‌కు దీటుగా పాఠశాలల అభివృద్ధి
- పిల్లల భవిష్యత్ తీర్చి దిద్దేందుకే విద్యాశాఖ చూస్తున్నా
- పిల్లలను హాస్టళ్లలో వేయడంతో దెబ్బతింటున్న కుటుంబ బంధాలు
- మండలం క్లస్టర్‌గా విద్యా ప్రణాళిక రూపొందిస్తున్నాం
- ఉపాధ్యాయుల పదోన్నతలపై అనుమానాలు వద్దు
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జూలై30(నినాదం):** తెలంగాణను విద్యాపరంగా అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. స్కూళ్లను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకే రాష్ట్ర బడ్జెట్‌లో ఏకంగా 9 శాతం నిధులను ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. 80 వేల పుస్తకాలు చదివానన్న నాయకుడి కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది. కానీ నా ప్రాధాన్యత ప్రాజెక్టులు కావు, పిల్లల చదువులే అని సీఎం అన్నారు. లక్షల మంది ఇంజనీరింగ్ పట్టాలు పొందుతున్నా, ఉద్యోగానికి దరఖాస్తు రాసుకోలేని పరిస్థితి రాకూడదని, విద్యా ప్రమాణాలను పెంచడమే తమ నైతిక బాధ్యత అని స్పష్టం చేశారు.

▸▸తరువాయి2లో..



**తన రాజకీయ ప్రస్థానంపై స్పందిస్తూ 2034 వరకు నేనే సీఎంగా ఉంటాను, ఎలాంటి సందేహాలు వద్దని ధీమా వ్యక్తం చేశారు. దీనిపై ఎవరూ ఎలాంటి అనుమానాలు, డౌట్లు పెట్టుకోవాల్సిన అవసరం లేదని ధీమా వ్యక్తం చేశారు. ఓట్ల రాజకీయం కోసం కాకుండా, పిల్లల బంగారు భవిష్యత్తును దిద్ది తీర్చాలనే ఏకైక లక్ష్యంతోనే విద్యాశాఖ బాధ్యతలను తాను స్వయంగా పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. గతంలో ఉన్నవారు ఇరిగేషన్ శాఖను ఎంచుకుంటే, తాను విద్యాశాఖ బాధ్యతను తన వద్దే ఉంచుకున్నాని తెలిపారు.**

## 17 ఏళ్ల నిరీక్షణ ఫలితం.. ఏడాదిగా అస్తవ్యస్తం

- వేతనం తక్కువ.. దూర భారం ఎక్కువ
- 2008 డీఎస్సీ కాంట్రాక్ట్ టీచర్ల వేదన
- స్థానిక జిల్లాల్లో పోస్టింగ్ లు ఇవ్వాలనే డిమాండ్
- రాష్ట్రంలో 1,382 మంది ఉపాధ్యాయులు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** 17 ఏళ్ల నిరీక్షణకు ఫలితం ఉద్యోగం వచ్చిందని ఆనందం వారిలో కనబడటం లేదు. తక్కువ వేతనం, దూర ప్రాంత పోస్టింగ్‌లతో ఆ కుటుంబాల జీవితం అస్తవ్యస్తంగా తయారైంది. 2008లో నిర్వహించిన డీఎస్సీ పరీక్షలో అర్హత సాధించినా, వివిధ కారణాలతో దాదాపు 17 సంవత్సరాల పాటు ఉద్యోగాలకు దూరంగా ఉన్న అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వం 2025లో కాంట్రాక్ట్ సెకండరీ గ్రేడ్ టీచర్లుగా (ఎస్‌జీటీ) అవకాశం కల్పించింది.

▸▸తరువాయి2లో..



## ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

- రూ.76.46 కోట్లతో నాలుగు ప్రధాన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం
- జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు



**మేడ్చల్ కలెక్టరేట్ జులై 30 (నినాదం):** నాణ్యతతో, పారదర్శకంగా నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకుతెలంగాణ రాష్ట ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు& వాణిజ్య శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో రూ.76.46 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

▸▸వివరాలు12లో..

## శ్రీరాగా.. మూడేళ్లుగా దగా

- పర్మిషన్ రాకున్నా కొత్తగూడెంలో పాఠశాల నిర్వహణ
- ఆర్జేడీ చెప్పినా చర్యలు శూన్యం!
- ఆదేశాల అమలులోనూ అధికారుల మీనమేషాలు.
- మౌలిక వసతులు లేకున్నా పట్టించుకోని వైనం..
- విద్యాశాఖ అధికారుల తీరుపై విమర్శల వెల్లువ!

▸▸వివరాలు12లో..

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూలై30(నినాదం)** ఉన్నతాధికారుల ఆదేశాలు ఇక్కడి అధికారులకు పట్టవు.. పాఠశాల పర్మిషన్ల విషయంలో వారిదే ఇష్టారాజ్యం..!! ఎలాంటి అనుమతులు లేకున్నా.. మౌలిక వసతులు లేకున్నా దర్జాగా పాఠశాల నడిపించుకోవచ్చు. అనుమతి లేకుండా నడుపుతున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు వచ్చినా.. వాటిని పట్టించుకోరు.!! అందుకు నిలువెత్తు సాక్ష్యంగా కొత్తగూడెం పట్టణంలోని శ్రీరాగా స్కూల్ నిర్వాకం అద్దం పడుతోంది. షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా నాలుగేండ్లుగా పాఠశాల నడుపుతున్నా.. కనీసం ఆ స్కూల్‌పై చర్యలు తీసుకోకపోవడం పట్ల అధికారుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది.




## ధరణి అక్రమాలపై ఉక్కుపాదం.. బాధ్యులపై కఠిన చర్యలు!

- ధరణి మోసాలను త్వరలోనే బయటపెడతాం
- పేదల భూములు కాజేసిన వారిపై చర్యలు తప్పవు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం ప్రతినిధి కల్లూరు జులై 30: (నినాదం )** ధరణి పోర్టల్ ద్వారా జరిగిన భూ అక్రమాలను సమూలంగా వెలికితీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు.

▸▸వివరాలు12లో..

## కూరగాయల సాగును ప్రోత్సహించండి




- సెంట్రలైజ్డ్ కిచెన్స్ పరిసర ప్రాంతాల్లో దృష్టి పెట్టండి
- ఆర్గానిక్ సాగు దిశగా రైతులకు అవగాహన కల్పించండి
- నిపుణుల కమిటీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎల్ నినో పరిస్థితుల ప్రభావంపై నివేదికను అందజేసిన కమిటీ
- వర్షా లతో రైతులకు ఊరట
- ఆరుతడి పంటల ప్రోత్సాహానికి చర్యలు
- రైతుల జీవనోపాధికి సంబంధించి పలు సూచనలు
- సిఎంకు సమర్పించిన నివేదికపై చిన్నారెడ్డి వివరణ

▸▸వివరాలు2లో..

# ప్రధాని రాజీనామా చేస్తేనే మంచిది

తర్వాత వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి నిరసనకారులను గుర్తించి వేధిస్తున్నాయని ఆరోపించారు. ఆయా ప్రభుత్వాలు వెంటనే ఈ వేధింపులను ఆపాలని, లేకపోతే రానున్న ఎన్నికల్లో విద్యార్థులు, యువత తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో విద్యార్థుల్లో ఉన్న ఆగ్రహం ఏమాత్రం తగ్గలేదన్నారు. యువత ఆగ్రహం ఒక్క మంత్రిపై కాదని, కేంద్ర ప్రభుత్వంపైనే ఉందన్నారు. యువతలో ఉన్న అసంతృప్తిని బీజేపీ ఇప్పటికీ అర్థం చేసుకోలేకపోతోందని అభిజీత్ విమర్శించారు. ఇలాగే విద్యార్థులను లక్ష్యంగా చేసుకుంటే ఉద్యమం మరింత ఉద్ధృతమవుతుందని అభిజీత్ హెచ్చరించారు. వీరు ఉగ్రవాదులు కాదని, దేశ భవిష్యత్తని ఆయన పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును ఇలాంటి పరిస్థితులకు గురి చేస్తే, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినట్లే అవసరమైతే ప్రభుత్వాన్నీ మార్చే ఉద్యమం చేపడతామని తేల్చిచెప్పారు. ఈసారి ఆందోళన మరింత భారీస్థాయిలో ఉంటుందని హెచ్చరించారు. ఢిల్లీ జంతర్‌మంతర్‌లో సీజేపీ నిరసన సందర్భంగా విద్యార్థులపై పె `లలెట్ గన్ వినియోగించిన ఘటనపైనా అభిజీత్ స్పందించారు. అమిత్ షా అయినా, మరెవరైనా సరే పెల్లెట్ గన్ కాల్పులకు ఆదేశాలు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం సీజేపీ కార్యకర్తలు సంబరాలు చేసుకోవడంపై వచ్చిన విమర్శలను సీజేపీ వ్యవస్థాపకుడు తిప్పికొట్టారు. కార్యకర్తలు 36 రోజుల పాటు ఎండ, వర్షాన్ని లెక్కచేయకుండా కష్టపడి పోరాడారని, అలాంటి విజయం తర్వాత సంబరాలు చేసుకోవడంలో తప్పేముందని ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత బీజేపీ కూడా సంబరాలు చేసుకుంటుందని గుర్తు చేశారు. తమ కార్యకర్తలు బీజేపీ మాదిరిగా రహదారులను దిగ్బంధం చేయలేదన్నారు. ఈ సందర్భంగా రాజీనామా చేసిన ధర్మేంద్ర ప్రధాన్‌ను పార్లమెంట్‌లో బీజేపీ సన్మానించడం సిగ్గుచేటని విమర్శించారు. విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న తర్వాత ఆయనను సన్మానించడం ద్వారా బీజేపీ ఏ సందేశం ఇవ్వాలనుకుంటోందని ప్రశ్నించారు. పేపర్ లీక్ కేసుల విషయంలో కేంద్ర ప్రభుత్వం చెప్పే మాటలకు, చేతలకు పొంతన లేదని అభిజీత్ ఆరోపించారు. ప్రధాని మోదీ 3 రోజుల క్రితం పేపర్ లీక్ కేసుల కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించారని, అయితే తొలి విచారణకే సీబీఐ తరపు న్యాయవాది హాజరుకాకపోవడంతో కేసు వాయిదా పడిందని విమర్శించారు. బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చేసిన విమర్శలపైనా అభిజీత్ దీప్కే స్పందించారు. ఆమె పార్ట్‌టైమ్ రాజకీయ నాయకురాలని, సీరియస్ రాజకీయ నాయకులు చేసే వ్యాఖ్యలకే తాను స్పందిస్తానని వ్యాఖ్యానించారు.




# 17 ఏళ్ల నిరీక్షణ ఫలితం.. ఏడాదిగా అస్తవ్యస్తం

సుదీర్ఘ న్యాయపోరాటం, ప్రభుత్వ స్థాయిలో జరిగిన చర్చల అనంతరం మొత్తం 1,382 మంది అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉద్యోగం రావడంతో ఆనందించిన ఉపాధ్యాయులు, ఇప్పుడు పోస్టింగ్‌ల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## వేతనం తక్కువ.. దూర భారం ఎక్కువ

రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగినప్పటికీ, ఈ కాంట్రాక్ట్ టీచర్లను అప్పటి ఉమ్మడి జిల్లాల పరిధిలో పోస్టింగ్ చేశారు. దీంతో చాలామంది తమ స్వస్థలాలకు 150 నుంచి 300 కిలోమీటర్ల దూరంలోని పాఠశాలల్లో పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతిరోజూ ప్రయాణం సాధ్యం కాక అద్దె గదుల్లో ఉంటూ విధులు నిర్వహిస్తున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగం కావడంతో అందుతున్న వేతనం పరిమితంగానే ఉంది. అదే వేతనంతో ఇంటి అద్దె, ప్రయాణ ఖర్చులు, కుటుంబ పోషణ, పిల్లల చదువులు వంటి అవసరాలు తీర్చడం కష్టంగా మారిందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. భార్యాభర్తలు, చిన్నారులను స్వగ్రామాల్లో వదిలి ఉద్యోగం చేయాల్సి రావడం వల్ల మానసిక ఒత్తిడి కూడా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## స్థానిక పోస్టింగ్‌లే పరిష్కారం

ప్రస్తుతం కొత్త జిల్లాల వారీగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్న నేపథ్యంలో, ఖాళీలు ఉన్న స్థానిక పాఠశాలల్లో తమను సర్దుబాటు చేయాలని కాంట్రాక్ట్ టీచర్లు కోరుతున్నారు. దీంతో ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం ఉండదని, విద్యార్థులకు కూడా స్థిరమైన బోధన అందుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. "17 ఏళ్ల తర్వాత ఉద్యోగం రావడం ఆనందమే. కానీ కుటుంబానికి దూరంగా, తక్కువ జీతంతో వందల కిలోమీటర్ల దూరంలో పనిచేయడం చాలా కష్టంగా ఉంది. మానవతా దృక్పథంతో స్థానిక జిల్లాల్లోని ఖాళీల్లో పోస్టింగ్‌లు కల్పిస్తే కుటుంబాలతో కలిసి జీవిస్తూ మరింత సమర్థంగా విధులు నిర్వహించగలం" అని కాంట్రాక్ట్ టీచర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రభుత్వ నిర్ణయంపైనే ఆశలు

ఈ సమస్యను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, స్థానిక జిల్లాల్లో ఖాళీల ఆధారంగా పోస్టింగ్‌లు లేదా పునఃసర్దుబాటు చేస్తే వేలాది కుటుంబాలకు ఊరట లభించే అవకాశం ఉందని ఉపాధ్యాయ సంఘాలు పేర్కొంటున్నాయి. ఈ అంశంపై త్వరలో ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని 2008 డీఎస్సీ కాంట్రాక్ట్ టీచర్లు ఆశగా ఎదురుచూస్తున్నారు.



## ఓటరు జాబితా సవరణతో పథకాలకు సంబంధం లేదు

ఈ సందర్భంగా సిఇఓ మాట్లాడుతూ కొనసాగుతున్న ఎసఐఆర్ పక్రియ కేవలం తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనకు మాత్రమేనని, ప్రభుత్వం పథకాలకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించేందుకు మరో నాలుగు రోజులు గడువు మాత్రమే ఉన్నందున ఆగస్టు 3వ తేదీలోగా డిజిటలైజేషన్ పక్రియ 100శాతం పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 76శాతం డిజిటలైజేషన్ పక్రియ పూర్తయిందని, గ్రామీణ ప్రాంతాల్లో 90శాతం పూర్తయిందని, ఇందులో ఖానాపూర్, బాల్కొండ, ఎల్లారెడ్డి, హుజూర్ నగర్, నర్సంపేట్, వర్ధన్నపేట్, పరకాల, బోద్ నియోజకవర్గాల్లో 100శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని, ఇందుకు సంబంధించిన అధికారులను సిఇఒ ప్రశంసించారు. శేరిలింగంపల్లి, రంగారెడ్డి, మేడ్చల్, జిహెచఎంసితో పాటు నిజామాబాద్, వరంగల్, ఖమ్మం లిం పట్టణ ప్రాంతాలలో డిజిటలైజేషన్ పక్రియపై సంబంధిత డిఇఒలు ప్రత్యేక దృష్టి సారించి డిజిటలైజేషన్ పక్రియను గడువులోగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఎన్యూమరేషన్ ఫారాలను డిజటలైజేషన్ చేయడంలో ఓటరు పేర్లను తప్పులు లేకుండా అప్ లోడ్ చేసేలా బిఎలఒలు, సూపర్ వైజర్లు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇఆరఒ, ఎఇఆరఒలు దీనిపై సమీక్షించి తప్పులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. డిజిటలైజేషన్ లో నిర్లక్ష్యం వహించిన బిఎలఒలు, సూపర్ వైజర్లపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఇఒ హెచ్చరించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్ స్టేషన్ల రాష్నాలైజేషన్ పక్రియను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఒకే కుటుంబ సభ్యుల పేర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలన్నారు. ఓటర్లలో మరణించిన వారు, ఇల్లుమరిన వారి వివరాలు, అందుబాటులో లేని వారి జాబితాను సిద్ధంచేసేటప్పుడు అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన బిఎలఎల సంతకాలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో ఇఆరఒ, ఎఇఆరఒ, బిఎలఒ స్థాయిలలో జరిగే రాజకీయ పార్టీల సమావేశాలను వీడియోగ్రాఫ్ చేసి డాక్యుమెంట్ చేయాలన్నారు. దాంతోపాటు విఐపి, వివిఐపిల ఓటర్లను గుర్తించి మ్యాపింగ్ చేయాలన్నారు.

## విధి నిర్వహణలో భయానికి తావు లేదు

సీఆర్‌పీఎఫ్ డైరెక్టర్‌గా ఇక్కడ నేను మీకో హామీ ఇస్తున్నాను. విధులు నిజాయతీగా నిర్వర్తించడంలో మీరు తీసుకునే నిర్ణయాలు, చర్యలకు నేను బాధ్యత వహిస్తాను. ప్రజాప్రయోజనం కోసం తీసుకునే చర్యలకు జవాబుదారీగా వ్యవహరించాల్సి వస్తే.. దానిని నేను పూర్తిగా స్వీకరిస్తానని జ్ఞానేంద్ర తన సిబ్బందిని ఉద్దేశించి పేర్కొన్నారు. ఈ నెల 20న 'చలో పార్లమెంటు' నిరసనల సమయంలో భద్రతా విధులు నిర్వర్తించిన సీఆర్పీఎఫ్`ఆరఏఎఫ్ బలగాలు, పోలీసులు.. విద్యార్థులపై పెలలెట్ గన్‌లతో కాల్పులు జరిపినట్లు ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై విమర్శలు వ్యక్తమవుతోన్న వేళ.. జ్ఞానేంద్ర ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ఆరోపణలపై సీఆర్‌పీఎఫ్ డైరెక్టర్ అంతకుముందు కూడా స్పందించారు. ఏదైనా భారీ ఆపరేషన్ తర్వాత తాము వృత్తిపరమైన మల్యాంకనం చేపడతామని చెప్పారు. నిరసనకారులపై ఆరఏఎఫ్ సిబ్బంది తీసుకున్న చర్యల విషయంలోనూ ఆ పరిశీలన చేస్తామని తెలిపారు. అది తమ నిబంధనల్లో భాగమేనని చెప్పారు. సీఆర్‌పీఎఫ్ బలగాలు దేశవ్యాప్తంగా విధులు నిర్వర్తిస్తున్నారు. రాష్ట్ర పోలీసులతో సహకరిస్తూ.. వైవిధ్య పరిస్థితులకు తగ్గట్టుగా వేగంగా స్పందించగల సామర్థ్యం వారి సొంతం. ఇక, ఏదైనా ప్రాంతంలో ఘర్షణలు, రద్దీ, అశాంతియుత పరిస్థితులను నెలకొన్నప్పుడు వాటిని నియంత్రించేందుకు సీఆర్‌పీఎఫ్‌లోని రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ను రంగంలోకి దింపుతారు.

## భారీ వర్షాలు

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు**

**అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్ : వాయుగుండం ప్రభావం నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకావంఉండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఛత్తీస్‌గఢ్ విOదుగా పయనిస్తున్న తీవ్ర వాయుగుండం, చురుగ్గా ఉన్న నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ యంత్రాంగం అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గురువారం రెవెన్యూ, విపత్తు నిర్వహణ (డిజాస్టర్ మేనేజ్‌మెంట్) అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో గడచిన రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు, రాబోయే రెండు రోజుల్లో కురిసే వర్షాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. వాగులు, వంకలు, చెరువులు, జలాశయాల వద్ద ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలి. ప్రమాదకర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తూ, అవసరమైతే వెంటనే సురక్షిత ప్రాంతాలు లేదా పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్, నీటిపారుదల, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి. ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే స్పందించి సహాయక చర్యలు అందించాలని సూచించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రవాణా, విద్యుత్, తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా చూడాలి. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా(హైడ్రా, జిహెచ్ ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సాధారణ జీవనానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నాలుగు రోజుల క్రితం వరకు రాష్ట్రంలో 30శాతం మేర ఉన్న వర్షపాతం లోటు, గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో భర్తీ అయి దాదాపు సాధారణ స్థాయికి చేరుకుందని మంత్రి తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం గురు, శుక్రవారాల్లో రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వివిధ జిల్లాలకు అలర్ట్‌లు జారీ అయ్యాయని మంత్రి తెలిపారు. ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశామని అలాగే నిజామాబాద్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశామని తెలిపారు. వచ్చే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే జిల్లాలపై ప్రధానంగా దృష్టి సారించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తుగానే చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

# 2034 వరకు నేనే సీఎం



చిన్నతనంలోనే పిల్లలను హాస్టళ్లలో వేయడం వల్ల కుటుంబ సంబంధాలు దెబ్బ తింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒంటరిగా పెరిగే పిల్లలు పెద్దయ్యాక తల్లి దండ్రులను వృద్ధాశ్రమాలకు పంపే ప్రమాదం ఉందన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులే తల్లిదండ్రుల స్థానంలో ఉండి పిల్లలకు సరైన మార్గదర్శనం చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యామ్నాయంగా, ప్రతి మండలాన్ని ఒక క్లస్టర్‌గా తీసుకుని విద్యా ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. విద్యాబోధనలో అంతర్జాతీయ ప్రమాణాలు అందించేందుకు ఏటా 10 నుండి 12 మంది ఉపాధ్యాయులను 'స్టడీ లీవ'పై విదేశాలకు పంపిస్తామని ప్రకటించారు. టీచర్ల ప్రమోషన్లు, బదిలీల బాధ్యతను తానే చూసుకుంటానని, అడగకుండానే ఒకటో తేదీన జీతాలు వేస్తున్నామని గుర్తుచేశారు. ఫిన్‌లాండ్, జర్మనీ పర్యటన ముగించుకుని వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఉపాధ్యాయుల బృందంతో ఇవాళ ఎంసీఆర్‌హెచఆర్‌డీ లో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో సీఎం మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్వహణలో తాము మానవత్వంతో వ్యవహరిస్తూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులతో మాట్లాడిన సీఎం, వారి సమస్యల పరిష్కార బాధ్యతను పూర్తిగా తానే తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రమోషన్లు, బదిలీలు ఇంటికే వస్తాయని, ఉపాధ్యాయులు కేవలం విద్యార్థుల భవిష్యత్తు, బడులలో సౌకర్యాల పైనే దృష్టి పెట్టాలని కోరారు. ఐఏఎస్ అధికారులనైనా సులభంగా బదిలీ చేయవచ్చని, కానీ టీచర్ వ్యవస్థ అత్యంత శక్తివంతమైనదని కొనియాడారు. బడులలోని పిల్లల సమస్యలపై తనతో చర్చలకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ బడులలో చదివితే ఏం అవుతావు?' అని ఎవరైనా అడిగితే, 'తెలంగాణ సీఎం అవుతాను' అని పిల్లలు ధైర్యంగా చెప్పాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తాను స్వయంగా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుని, ఎలాంటి మంత్రి పదవి అనుభవం లేకపోయినా ఈరోజు సమర్థవంతంగా రాష్ట్రాన్ని పాలిస్తున్నానని గుర్తుచేశారు. ఇటీవల తాను హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుకున్నానని చెబుతూ, కేవలం తెలివి ఉంటే సరిపోదని, క్రమశిక్షణే మనిషిని ఉన్నత స్థానంలో నిలబెడుతుందని నొక్కి చెప్పారు. ఉపాధ్యాయులు అడగకపోయినా 2024 జనవరి నుంచి ప్రతినెల ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని, అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి కూడా సమయానికి వేతనాలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే హాస్టళ్లలో డైట్, కాస్మోటిక్ ఛార్జీలను సైతం పెంచామని వివరించారు. అమెరికాపైనే కాకుండా జర్మనీ, జపాన్ వంటి దేశాల వైపు దృష్టి సారించాలని, భాష అనేది కేవలం ఒక సంభాషణ మాధ్యమం మాత్రమేనని పేర్కొన్నారు. ప్రతి ఆరు నెలలకొకసారి ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమై సమస్యలు పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇకపోతే ప్రధానమంత్రి నరేంద్రమోదీ అప్పులు ఎక్కువగా చేశారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అందరూ ప్రధాన మంత్రుల కంటే మోదీ అప్పులు ఎక్కువ చేశారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2014 వరకూ రూ.51లక్షల కోట్ల అప్పు ఉందని వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు ప్రధాని రూ.151లక్షల కోట్ల అప్పులు చేశారని తెలిపారు. విమర్శలు గుర్తు చేసుకుంటూ ఉంటే మనం మనుగడ సాధించలేమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావుకి సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. విద్యావ్యవస్థ తమ హయాంలో బలపడిందని తెలిపారు. 28వ స్థానంలో ఉన్న మన రాష్ట్రం ఇప్పుడు దేశంలో 18వ స్థానానికి చేరిందని వ్యాఖ్యానించారు. తాను ఎందుకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. విద్యాశాఖకు మంత్రి లేరని.. తాను రాజీనామా చేయాలని ప్రతిపక్షాల నేతలు అంటున్నారని అన్నారు. విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, లంచ్, స్నాక్స్ పెట్టినందుకు రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. తాను కూడా మెళకువలు నేర్చుకోవడానికి హార్వర్డ్ వెళ్లానని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు.

# కూరగాయల సాగును ప్రోత్సహించండి

**హైదరాబాద్,జూలై30(నినాదం):**

రాష్ట్రంలో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖతో కలిసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇందుకు అవసరమైన విత్తనాలను సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు కొత్తగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్ పరిసర ప్రాంతాల్లో ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. ఆర్గానిక్ పద్ధతిలో కూరగాయలు, ఇతర పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు పండించిన పంటలను నేరుగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ నుంచి ఎక్స్టెన్షన్ అధికారులను నియమించి, సంబంధిత విభాగాల్లో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గురువారం ఎంసీఆర్ హెచఆర్డీలోని బోధి పెవిలియన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎల్ నినో పరిస్థితుల ప్రభావంపై నిపుణుల కమిటీ నివేదికను సమర్పించింది. నివేదికలో కమిటీ ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేసింది. తెలంగాణలో ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల ప్రభావం, అత్యవసర కార్యాచరణ ప్రణాళికపై నివేదికలో ప్రస్తావించింది. రాష్ట్రంలో తగినంత వర్షపాతం నమోదు కాకపోవడంతో వ్యవసాయంపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపింది. ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని పేర్కొంది. గ్రామాల వారీగా అత్యవసర ప్రణాళికలు రూపొందించి పప్పు ధాన్యాలు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, కూరగాయల పంటలను ప్రోత్సహించాలని తెలిపింది. 75శాతం సబ్సిడీతో ఈ పంటలకు సంబంధించిన విత్తనాలను అందించాలని, ప్రత్యామ్నాయ పంటలకు కొత్త రుణాలు మంజూరు చేయాలని కమిటీ సూచించింది. గత ఏడాది ఈ సీజన్ లో 79.49 లక్షల ఎకరాలు సాగవగా, ఈ ఏడాది 74.56 లక్షల ఎకరాలు మాత్రమే సాగయ్యాయని పేర్కొంది. పత్తి పంట 45 లక్షల ఎకరాలు, సోయాబీన్ 3.62 లక్షల ఎకరాలు, వరి 14.92 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ప్రధాన పంటల సాగు ఉందని నివేదికలో తెలిపింది. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో 75 నుంచి 90శాతం సబ్సిడీ అందించి డ్రిప్, స్పింరక్లర్ సాగు పద్ధతులను ప్రోత్సహించాలని సూచించింది. పశుగ్రాస విత్తనాలు సబ్సిడీపై అందించి? పశు గ్రాస సాగును ప్రోత్సహించాలని, సాగునీటి కోసం నిరంతర విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని తెలిపింది. వ్యవసాయ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తల ద్వారా రైతులకు సాంకేతిక సూచనలు అందించాలంది. హైదరాబాద్ పరిసర గ్రామాల్లో కూరగాయల సాగును ప్రోత్సహిస్తూ రైతు బజార్లకు రవాణా సౌకర్యం కల్పించాలని నివేదికలో పేర్కొంది. గ్రావిణ ప్రాంతాల్లో డైరీ య నిట్లను స్థాపించేందుకు ఆర్థిక సహాయం అందించాలని, అత్యవసర చర్యల అమలును పర్యవేక్షిం చేందుకు గ్రామస్థాయి బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి, నిపుణుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, సాగునీరు, గ్రావి ణాభివృద్ధి తదితర రంగాలను పరిరక్షించేందుకు రూపొందించిన రాష్ట్ర స్థాయి సమగ్ర కార్యాచరణ నివేదికను నిపుణుల కమిటీ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి గురువారం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి బోధి సెంటర్ లో అందజేశారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, డైరెక్టర్ గోపి, వ్యవసాయ శాఖ సీనియర్ అధికారులు కృపాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయం మీడియా సెంటర్ లో నిపుణుల కమిటీ చైర్మన్ డాక్టర్ జీ.చిన్నారెడ్డి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో ఏర్పడే సవాళ్లను ముందుగానే అంచనా వేసి, వివిధ శాఖల సమన్వయంతో సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. రైతులకు నష్టం తగ్గించేలా నీటి వినియోగంలో పొదుపు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం, నాణ్యమైన విత్తనాల అందుబాటు, పశుగ్రాస భద్రత, ఉద్యాన పంటల విస్తరణ, వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు వంటి అంశాలకు నివేదికలో ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# వందేమాతరం గీతానికి పార్లమెంట్ ఆమోదం

**లోక్‌సభలో ఆమోదం పొందిన బిల్లు**

న్యూఢిల్లీ : వందేమాతరం గేయాన్ని అవమానించడం నేరంగా పరిగణించే బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. రాజ్యసభలో ఆమోదం పొందిన బిల్లుకు లోక్‌సభ కూడా తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలో ఇది చట్ట రూపం దాల్చనుంది. ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నేడు మ జువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. జాతీయ గేయాన్ని అవమానించడం నేరంగా పరిగణించేలా నేషనల్ ఆనర్ యాక్ట్`1971 చట్టంలో మార్పుల కోసం కేంద్రం తాజా బిల్లును తీసుకొచ్చిన విషయం తెలిసిందే. రాజ్యాంగం, జాతీయ జెండా, జాతీయ గీతాన్ని అవమానించిన వారికి ప్రస్తుతం గరిష్ఠంగా మ డేళ్ల వరకూ జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. ఇకపై జాతీయ గేయాన్ని అవమానించిన వారికి కూడా ఇదే శిక్ష పడేలా చట్టంలో మార్పులు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపిన ఈ గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో కేంద్రం ఈ గేయానికి మరిన్ని రక్షణలు కల్పిస్తూ తాజా బిల్లును తీసుకొచ్చింది. బంకిమ్ చంద్ర ఛటర్జీ 1875లో ఈ గేయాన్ని రచించారు. ఆనంద్‌మఠ్ నవలలో భాగంగా తొలిసారి 1882లో ఈ గేయం ప్రచురితమైంది. ఇక ప్రభుత్వ కార్యక్రమాల్లో జాతీయ గేయం ఆలాపనకు సంబంధించి కేంద్రం ఇటీవల రాష్ట్రాలకు నూతన మార్గదర్శకాలను కూడా జారీ చేసింది. రాజ్యసభలో ఈ బిల్లును జులై 24న ప్రవేశపెట్టగా జులై 29న ఆమోదం లభించింది. నేడు లోక్‌సభ కూడా బిల్లుకు ఆమోదం తెలిపింది. నీట్ పేపర్ లీక్ వ్యతిరేకంగా ప్రతిపక్షాల నిరసనల నడుమ రెండు సభల్లోనూ బిల్లుకు ఆమోదం లభించింది.

# వర్షాలతో రైతులకు ఊరట




**సిఎంకు సమర్పించిన నివేదికపై చిన్నారెడ్డి వివరణ**

**హైదరాబాద్,జూలై30(నినాదం):**

గత మూడు రోజులుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు ఆరుతడి పంటలు సాగు చేసిన రైతులకు ఊరటనిచ్చాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి తెలిపారు. ఈ వర్షాలతో లభించిన తేమను, అందుబాటులోకి వచ్చిన నీటిని సమర్థవంతంగా వినియోగించుకొని ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు పంటలను విజయవంతంగా సాగు చేసుకునేలా ప్రభుత్వం అమలు చేయదగిన ఆచరణాత్మక సూచనలను కమిటీ ప్రభుత్వానికి అందజేస్తుందని చెప్పారు. అనంతరం వివిధ శాఖల ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు, పరిశోధనా సంస్థల ప్రతినిధులు సంయుక్తంగా రూపొందించిన నివేదికలోని ముఖ్యాంశాలను కమిటీ సభ్యులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నివేదికలో తక్షణ, మధ్యకాల, దీర్ఘకాల కార్యాచరణ ప్రణాళికలతో పాటు రైతుల జీవనోపాధి పరిరక్షణ, నీటి వనరుల సమర్థ వినియోగం, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం, పశుగ్రాస భద్రత, గ్రావి ణ ఉపాధి కల్పన వంటి అంశాలపై సమగ్ర సిఫార్సులు చేశారు. రాష్ట్రంలో సాధారణ నైరుతి రుతుపవనాల వర్షపాతం 740.60 మిల్లీవి టర్లు కాగా, జులై 27 నాటికి 234.80 మిల్లీవి టర్ల వర్షపాతం మాత్రమే నమోదై, సాధారణంతో పోలిస్తే సుమారు 30 శాతం లోటు నమోదైనట్లు కమిటీ పేర్కొంది. రాష్ట్రంలోని అత్యధిక జిల్లాలు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని, జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గడంతో పాటు భూగర్భ జలమట్టం కూడా గణనీయంగా పడిపోయినట్లు నివేదికలో వివరించింది. వర్షాభావ పరిస్థితుల ప్రభావంతో సాగు విస్తీర్ణం తగ్గినందున, నీటి అవసరం ఎక్కువగా ఉండే పంటలకు బదులుగా కందులు, పెసలు, మినుములు, మొక్కజొన్న, జొన్న, సజ్జలు, రాగులు, నూనెగింజలు, కూరగాయలు, పశుగ్రాస పంటలు వంటి ప్రత్యామ్నాయ పంటలను గ్రామాల వారీ కార్యాచరణ ప్రణాళికతో విస్తృతంగా ప్రోత్సహించాలని కమిటీ సూచించింది. ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను 75 శాతం వరకు సబ్సిడీపై రైతులకు అందించాలని సిఫార్సు చేసింది. వరి సాగును నీటి లభ్యత ఆధారంగా పరిమితం చేయడంతో పాటు డ్రిప్, స్పిం `రక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను విస్తృతంగా ప్రోత్సహించాలని, బ్రాడ్ బెడ్ అండ్ ఫరో, రిడ్జ్ అండ్ ఫరో, మల్చింగ్, వర్షపు నీటి సంరక్షణ, ఫార్మ్ పాండ్లు, భూగర్భ జలాల రీఛార్జ్ వంటి నీటి సంరక్షణ చర్యలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని నివేదిక సూచించింది. ఉద్యాన పంటల సాగును విస్తరించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు నీటి వినియోగాన్ని తగ్గించవచ్చని కమిటీ అభిప్రాయపడింది. తక్కువ వ్యవధి కూరగాయల సాగు, ఆయిల్‌పామ్, పండ్ల తోటలు, పట్టుపరిశ్రమ ఆధారిత సాగును ప్రోత్సహించాలని, డ్రిప్ ఇరిగేషన్, శాశ్వత పందిళ్లు, షేడ్‌నెట్ హౌస్‌లు, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలకు సబ్సిడీలు అందించాలని సూచించింది. పశుసంవర్ధక రంగంలో పశుగ్రాస కొరత తలెత్తకుండా జిల్లా వారీగా పశుగ్రాస బ్యాంకులు ఏర్పాటు చేయడం, మేత పంటల సాగును విస్తరించడం, సైలేజ్, హే తయారీ, అజోల్లా సాగు, పశుగ్రాస విత్తనాల పంపిణీ, అవసరమైతే పశు శిబిరాల నిర్వహణ, పశువులకు తాగునీటి వసతుల కల్పన వంటి చర్యలు చేపట్టాలని కమిటీ సిఫార్సు చేసింది. గ్రావి ణ ఉపాధి హావి పథకం ద్వారా చెక్‌డ్యాంలు, ఫార్మ్‌పాండ్లు, చెరువుల పూడిక తీత, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల రీఛార్జ్ పనులను విస్తృతంగా చేపట్టి నీటి వనరులను బలోపేతం చేయడంతో పాటు గ్రావి ణ కార్మికులకు ఉపాధి కల్పించాలని సూచించింది. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, జలాశయాల్లోని నీటిని సమర్థవంతంగా వినియోగిస్తూ తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత కల్పించాలని నివేదిక పేర్కొంది. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, శాస్త్రవేత్తలు సమన్వయంతో రైతులకు వాతావరణ ఆధారిత వ్యవసాయ సాంకేతిక సూచనలు నిరంతరం అందించాలని, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కమిటీ సూచించింది. అదేవిధంగా, సేంద్రియ ఎరువులు, జీవ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడం, వర్మీ కంపోస్ట్ య నిట్ల ఏర్పాటు, పంటలు, తాగునీరు, పశుగ్రాసం, విద్యుత్ సరఫరా, ప్రజారోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. ప్రత్యామ్నాయ పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు అవసరమైతే మార్కెట్ జోక్యంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించింది. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ప్రతిపాదించిన ఈ సమగ్ర కార్యాచరణ ప్రణాళికను తక్షణమే అమలు చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తి, రైతుల జీవనోపాధి, తాగునీటి భద్రత, పశుగ్రాస లభ్యత, గ్రావి ణ ఉపాధి పరిరక్షణతో పాటు రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని మరింత స్థిరంగా నిలబెట్టవచ్చని కమిటీ పేర్కొంది. కార్యాచరణ ప్రణాళిక అమలుకు సుమారు రూ.802.92 కోట్ల నిధులు అవసరమవుతాయని నివేదికలో అంచనా వేసింది.

## రాజ్యసభకు చేరిన ప్రశ్నాపత్రాల లీకేజీ నిరోధక బిల్లు

**లీకులపై కఠిన చర్యల కోసమే బిల్లు అని చెప్పిన మంత్రి**

**విద్యార్థులపై లాఠీఛార్జ్‌పై అమిత్ క్షమాపణలు చెప్పాలన్న ఖర్గే**

న్యూఢిల్లీ: ప్రశ్నపత్రాల లీకేజీ నిరోధానికి ప్రభుత్వం తీసుకొచ్చిన 'పబ్లిక్ పరీక్షల (అనుచిత పద్ధతుల నివారణ) సవరణ బిల్లు 2026' రాజ్యసభ ముందుకు వచ్చింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ దీనిని సభలో ప్రవేశపెట్టారు. దీనిపై ఏడు గంటల పాటు చర్చించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. ప్రశ్నపత్రాల లీకులను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని, ఏమాత్రం సహించే ప్రసక్తే లేదన్నారు. పిల్లల భవిష్యత్తును ప్రమాదంలో పడేయడాన్ని అనుమతించబోమన్నారు. దేశంలోని విద్యార్థులు, యువత సంక్షేమాన్ని పరిరక్షించడంలో ప్రభుత్వ నిబద్ధతకు ఈ బిల్లు నిదర్శనమని చెప్పారు. ఈ బిల్లును తీసుకురావడానికి ప్రధాని ఏ మాత్రం ఆలస్యం చేయలేదని కేంద్ర మంత్రి వెల్లడించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తం

**జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటల ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**కంట్రోల్ రూమ్ నెంబర్ 08455-276155**



**సంగారెడ్డి బ్యూరో, జూలై 30 (నినాదం):** భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో అప్రమత్తం చేసినట్లు, జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటల పాటు పనిచేసే ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ప్రజల నుండి అందే అత్యవసర సమాచారం, నష్ట వివరాలను వెంటనే స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు చేరవేసి తక్షణ చర్యలు తీసుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు భారీ వర్షాల కారణంగా ఎలాంటి అత్యవసర పరిస్థితులు, వరదలు, రహదారి అంతరాయాలు, చెట్లు కూలిపోవడం, విద్యుత్ సమస్యలు లేదా ఇతర ప్రమాదాలకు సంబంధించిన సమాచారాన్ని 08455-276155 నంబర్‌కు వెంటనే తెలియజేయాలని తెలిపారు. కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహించనున్న సిబ్బంది మూడు షిఫ్టుల్లో నియమించబడి, అందిన ప్రతి ఫిర్యాదును రిజిస్టర్‌లో నమోదు చేసి సంబంధిత శాఖలకు వెంటనే పంపించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, మున్సిపల్, విద్యుత్, వైద్య, అగ్నిమాపక తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు అవసరం లేనప్పుడు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వాగులు, చెరువులు, వరద నీటి ప్రవాహం వద్దకు వెళ్లరాదని, అధికార యంత్రాంగం జారీ చేసే సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి

**బీసీ హక్కుల సాధన సమితి నియోజకవర్గ సమావేశం**

**మూడు మండలాల నూతన కమిటీల ఎన్నిక**



**రాజేంద్రనగర్, జూలై 30 (నినాదం):** స్థానిక సంస్థలు, చట్టసభల్లో బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లాటి యాదయ్య, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్ మండల కార్యాలయం (ఏఐటీయూసీ భవన్) లో జీ ఆనంద్ గౌడ్ అధ్యక్షతన రాజేంద్రనగర్ నియోజకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు.

**నూతన కమిటీల ఎన్నిక:**
ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలకు నూతన కమిటీలను ఎన్నుకున్నారు. రాజేంద్రనగర్ మండలం: గౌరవ అధ్యక్షుడిగా జీ ఆనంద్ గౌడ్, అధ్యక్షుడిగా జె. సదానంద గౌడ్, ఉపాధ్యక్షుడిగా గుజ్జరి శ్రీరాములు, ప్రధాన కార్యదర్శిగా కె. మనోజ్, సహాయ కార్యదర్శిగా కె. మోనికతో పాటు మరో 15 మంది సభ్యులు ఎన్నికయ్యారు. గండిపేట్ మండలం: అధ్యక్షుడిగా ఆర్. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎం. గోపాల్‌తో పాటు 11 మంది ఎన్నికయ్యారు. శంషాబాద్ మండలం: అధ్యక్షుడిగా డి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కావలి మల్లేష్‌తో పాటు 11 మంది ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శంషాబాద్ కార్యదర్శి నరసింహ, గండిపేట కార్యదర్శి మల్లేష్, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కస్తూరి లక్ష్మి, మనీశ్వర్, జి. సత్యం, జె. విజయ్ ఆనంద్ గౌడ్, గంగారం, శాలిని, జ్యోతి, మధు తదితరులు పాల్గొన్నారు.

# తొలి నిర్ణయం ప్రకారమే కోదాడ మీదుగా బుల్లెట్ ట్రైన్ నడపాలి



**కోదాడ, జూలై 30(నినాదం):** శంషాబాద్ నుండి చెన్నై వరకు నడవనున్న బుల్లెట్ ట్రైన్ ను చిట్యాల సూర్యాపేట కోదాడ మీదుగా తొలి నిర్ణయం ప్రకారమేవెళ్లేలా చర్యలు తీసుకోవాలని అఖిల పక్ష నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కోదాడ ఎమ్మెస్ కళాశాలలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మల్లేపల్లి హాలియా మీదుగా నడిచేందుకు తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు డేవిడ్ కుమార్ మేకల శ్రీనివాస్ ఎస్.కె నయీమ్ ముత్యాలు అనసూర్య వెంకటనారాయణ నరసింహారావు దొడ్డ వెంకటయ్య రామ నరసయ్య పో నుగోటి కోటయ్య ఉదయగిరి లతీపు స్వామి ఎస్ఎస్ రావు జెఆర్ మూర్తి ముత్తవరపు రామారావు పాల్గొన్నారు.

## "ఫారం నెం. INC-26"

**(కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30 అనుసరిస్తూ)**

**కంపెనీల రిజిస్టర్డ్ ఆఫీస్‌ను ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి మార్చడానికి వార్తాపత్రికలో ప్రచురించవలసిన ప్రకటన**

రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్ వారి సమక్షంలో
కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) మరియు కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 లోని రూల్ 30 లోని సబ్ రూల్ (5) క్లాజ్ (ఎ) విషయంలో
మరియు
**సింటల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో**
("దరఖాస్తుదారు కంపెనీ")
రిజిస్టర్డ్ ఆఫీస్: 8-2-293/82/ఎల్/231-ఎ/బి, శ్రీ వెంకటేశ్వర కాలనీ, ఎంఎల్ఎ కాలనీ, రోడ్ నెం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500034.
...దరఖాస్తుదారు

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా కంపెనీ వారు కంపెనీల చట్టము, 2013లోని సెక్షన్ 13 క్రింద **26 జూన్, 2026 న సా. 04.00 గం॥లకు** జరిగిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో జారీ చేసిన ప్రత్యేక తీర్మానముతో ఆమోదించి మరియు ఖరారు చేసిన కంపెనీ యొక్క మెమొరాండం ఆఫ్ అసోసియేషన్‌లోని మార్పులను కోరుతూ ఖరారు కొరకు కేంద్ర ప్రభుత్వం, రీజినల్ డైరెక్టర్, సౌత్-ఈస్ట్ రీజియన్, హైదరాబాద్ వారికి దరఖాస్తు చేసుకొనుటకు ప్రతిపాదించి, కంపెనీ యొక్క **రిజిస్టర్డ్ కార్యాలయమును "తెలంగాణ రాష్ట్రం నుండి తమిళనాడు రాష్ట్రము"నకు మార్చుటకు ప్రతిపాదించినారు.**

ఇందుకు సంబంధించి కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయ మార్పు ప్రతిపాదనపై ప్రభావితమగు ఆసక్తి గల వ్యక్తులు ఎవరైన ఉన్నచో వారి అభ్యంతరములను లేదా కారణములను అతను/ఆమె యొక్క అభ్యంతరములతో అతను/ఆమె యొక్క వ్యతిరేకతకు గల సరియైన కారణములను అఫిడవిట్ ద్వారా పొందుపరుస్తూ **ఇన్వెస్టర్ కంప్లైంట్ ఫారం దాఖలు చేయడం ద్వారా ఎంసిఎ-21 పోర్టల్ (www.mca.gov.in)**లో ఇవ్వవచ్చును లేదా ఇవ్వడానికి గల కారణము తెలియజేయవచ్చును లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా రీజనల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రా॥, హయత్‌నగర్ మం॥, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి **పద్నాలుగు రోజులలోగా** తెలుపుతూ మరియు ఒక కాపీని దరఖాస్తుదారు కంపెనీ యొక్క క్రింద తెలిపిన రిజిస్టర్డ్ కార్యాలయమునకు కూడా పంపవలెను.

**8-2-293/82/ఎల్/231-ఎ/బి, శ్రీ వెంకటేశ్వర కాలనీ, ఎంఎల్ఎ కాలనీ, రోడ్ నెం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500034.**

దరఖాస్తుదారు తరఫున మరియు కొరకు
సింటల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున
సం/-
మురళి కృష్ణ కాఖండ్కి
డైరెక్టర్
DIN: 07110854

తేది: 31.07.2026
ప్రదేశం: హైదరాబాద్

## యూనికో హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

UNICO HOUSING FINANCE

రిజిస్టర్డ్ ఆఫీస్: ది ఓవల్, 8వ అంతస్తు, నెం. 10 & 12, వెంకట నారాయణ రోడ్, టి. నగర్, చెన్నై-600017

అనుబంధము 4-ఎ (రూల్ 8(6) నిబంధనలను చూడుము)

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ (ఇంటరెస్ట్) రూల్స్, 200లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు 30 రోజుల ఇ-వేలం అమ్మకపు నోటీసు.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు క్రింద తెలిపిన స్థిరాస్తులను తనఖాపెట్టగా **యునికో హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** (CIN: U64990TN2023PTC158736) యొక్క అధీకృత అధికారి ద్వారా **నిర్మాణాత్మకముగా స్వాధీనము** చేసుకున్నారు. సదరు సెక్యూర్డ్ ఆస్తులను **02.09.2026న మ. 02.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు** ఇ-వేలము ద్వారా **"ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో", "ఏదైతే ఎలా ఉందో అది అలానే" మరియు "ఎటువంటి రికోర్స్ పద్ధతి కాకుండా"** విక్రయించబడును. కావున సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమేనగా మేము **https://www.unicohfc.com & https://www.auctionfocus.in** ద్వారా బహిరంగ ఇ-వేలము నిర్వహించబోతున్నాము.

**క్రసం.1:** రుణ ఖాతా నెంబు. **912161958801, రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తనఖాదారుల పేరు: 1. కాలిచరణ్ రాజ్ & 2. కాలికోట మానస, ఇరువురి నివాస చిరునామా:** ఇంటి నెం. 14 33, తంగళ్ళపల్లి, ఇందిరమ్మ కాలనీ, కరీంనగర్, కరీంనగర్ - 505405, తెలంగాణ. **ఇరువురి ఆస్తి చిరునామా:** ఇంటి నెం. 14 33, ఇందిరమ్మ కాలనీ లొకాలిటీ, తంగళ్ళపల్లి గ్రా॥ మరియు మం॥, రాజన్న సిరిసిల్ల జిల్లా, తెలంగాణ - 505405, **రావలసిన బకాయి మొత్తం: 28.07.2026 నాటికి రూ. 12,16,723/-.**
**స్థిరాస్తి వివరణ:** రాజన్న సిరిసిల్ల జిల్లా-505405, తంగళ్ళపల్లి మం॥, తంగళ్ళపల్లి గ్రామ పంచాయతీ, తంగళ్ళపల్లి గ్రా॥ (కోడ్ నెం. 2044009) వద్ద 99.55 చ॥గ॥లు లేదా 83.62 చ॥మీ॥ల విస్తీర్ణము గల భూమిలో 537.5 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా మరియు 537.5 చ॥అ॥ల మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా కలిగిన ఇంటి నెం. 14-33 గల ఆర్.సి.సి. గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 32'-00" వెడల్పు రోడ్డు, దక్షిణం: మంగళ్ళపల్లి లక్ష్మి ఇల్లు, తూర్పు: 24-00" వెడల్పు రోడ్డు, పడమర: అరగొండ రామచంద్రం ఇల్లు.
**రిజర్వు ధర: రూ. 21,50,000/-, ధరావత్తు: రూ. 2,15,000/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-**

**క్రసం. 2:** రుణ ఖాతా నెంబు. **901430990701, రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తనఖాదారుల పేరు: 1. మొహమ్మద్ అజారుద్దీన్, 2. అజ్గరి బేగం, ఇరువురి నివాస చిరునామా:** ఇంటి నెం. 6-2-488 1, హుస్సేనిపుర, కరీంనగర్-505001, తెలంగాణ. **ఇరువురి ఆస్తి చిరునామా:** ఇంటి నెం. 6-2 488 1, సర్వే నెం. 152 ఎ, సిట్ హుస్సేనిపుర లొకాలిటీ, కరీంనగర్ టౌన్, కరీంనగర్ జిల్లా-505001. **రావలసిన బకాయి మొత్తం: 28.07.2026 నాటికి రూ. 21,57,283/-.**
**స్థిరాస్తి వివరణ:** కరీంనగర్, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కరీంనగర్ టౌన్ ప్రాపర్‌లోని హుస్సేనిపుర ప్రాంతంవద్ద సర్వే నెం. 152/లో 329 చ॥గ॥ల విస్తీర్ణముతో డోర్ నెం. 6-2-488/1 గల గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అర్షియ అంజుమ్ మరియు నసీం సుల్తానా ఇల్లు మరియు 30 అడుగుల రోడ్డు, పడమర: ఇతరుల ఇల్లు, ఉత్తరం: డి. కొమురయ్య మరియు అక్తర్ బేగం ఇల్లు, దక్షిణం: తహెర సుల్తానా మరియు షేక్ ఫరీద్ ఇల్లు.
**గమనిక:** సదరు భూమిలో దరఖాస్తుదారు 572 చ॥గ॥ల భూమిని కొనుగోలు చేసినారు, కాని ఆమె 114 చ॥గ॥లు + 129 చ॥గ॥లు = 243 చ॥గ॥ల విస్తీర్ణము గల భూమిని అన్యాక్రాంతం చేయగా, కావున ప్రస్తుతం ఆమె వద్ద 329 చ॥గ॥ల విస్తీర్ణము గల ప్లాటు మాత్రమే ఉన్నది.
**రిజర్వు ధర: రూ. 97,00,000/-, ధరావత్తు: రూ. 9,70,000/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-**

**ఇ-వేలం తేది మరియు సమయం: 02.09.2026న మ. 02.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు (ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపుతో)**
**ధరావత్తు దాఖలుకు ఆఖరి తేది: 28.08.2026న సా. 05.00 గం॥లకు**
**ఆస్తి తనిఖీ తేది: 18.08.2026 మరియు 25.08.2026**

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ అనగా **https://www.unicohfc.com** మరియు **https://www.auctionfocus.in** లో ఏర్పాటు చేసిన లింక్‌ను రెఫర్ చేయగలరు.
ఔత్సాహిక బిడ్డర్లు **శ్రీ సరేష్ పోరగంటి అతని మొబైల్ నెం. 8341144411** కు కూడా సంప్రదించవచ్చును.
ఇ-వేలమునకు సంబంధించి ఏవైన సహాయము కొరకు హెల్ప్‌లైన్ నెం. 9016641848, **ఇ-మెయిల్ ఐడి: support@auctonfocus.in** కు సంప్రదించవచ్చును.
ఇది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద చట్టబద్ధ 30 రోజుల నోటీసుగా కూడా వర్తించును.

తేది: 29.07.2026
ప్రదేశం: కరీంనగర్
అధీకృత అధికారి
యునికో హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

## CIL SECURITIES LIMITED

CIN L67120TG1989PLC010188 Reg Off: 214 Raghava Ratna Towers, Chirag Ali Lane, Abids, Hyderabad - 500 001, Phone No. 040-2320 3155, 6901 1111 Email Id:advisors@cilsecurities.com; Web: www.cilsecurities.com

**NOTICE TO SHAREHOLDERS**
**Transfer of Shares to Investor Education and Protection Fund (IEPF) Authority**

Members are hereby informed that pursuant to the provisions of Section 124 of the Companies Act, 2013 read with the Investor Education and Protection Fund Authority (Accounting, Audit, Transfer and Refund) Rules, 2016 the unclaimed dividend for the Financial Year 2018-19 and the Ordinary Shares of the Company in respect of which dividend entitlements have remained unclaimed for seven consecutive years from the said financial year will be due for transfer to the Investor Education and Protection Fund of the Central Government (IEPF) on 05th November, 2026. The relevant details of such shares are available on the Company's website at https://www.cilsecurities.com/Investor-Relations. Individual letters in this regard have been sent to the concerned Members at their address registered with the Company. Members are advised to lodge their claims in respect of the above by writing to RTA, CIL Securities Limited, 214 Raghava Ratna Towers, Chirag Ali Lane, Abids, Hyderabad - 500001 or sending e-mail at rta@cilsecurities.com. If no claim is received by that date, the Company, in accordance with the aforesaid provisions of law, shall transfer such dividend and shares to the IEPF. Clarification on this matter, if required, may be sought at telephone nos. 040-69011157 or 040-69011153 or at the aforesaid e-mail ID.

Date: 31st July, 2026
Place: Hyderabad

CIL SECURITIES LIMITED
K K Maheshwari
Managing Director

## ఆక్సిజెంట ఫార్మాస్యూటికల్ లిమిటెడ్

CIN: L24110TG1990PLC012038
రిజిస్టర్డ్ ఆఫీస్ : సర్వే నెం. 252/1, ఆరూర్ గ్రామం, సదాశివపేట్ మండలం, మెదక్, తెలంగాణ, 502291
కార్పొరేట్ ఆఫీస్: లెవల్-1, ప్లాట్ నెం. బి1 & బి2, ఐడిఎ గాంధీనగర్, బాలానగర్ టౌన్‌షిప్, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ, ఇండియా-500037, ఫోన్ నెం. 08455-250280/250080
ఇ-మెయిల్: cs@oxygentapharma.com, వెబ్‌సైట్: www.oxygentapharma.com

**33వ వార్షిక సాధారణ సమావేశము కు సంబంధించి వాటాదారులకు నోటీసు**

ఈ నోటీసు ద్వారా **ఆక్సిజెంట ఫార్మాస్యూటికల్ లిమిటెడ్** యొక్క సభ్యులకు తెలియజేయడమేమనగా 33వ వార్షిక సాధారణ సమావేశం (AGM) ను **21 ఆగస్టు, 2026 శుక్రవారము ఉ. 10.30 గం॥లకు** (VC)/ఇతర ఆడియో విజువల్ సాధనాలు ("OAVM") ద్వారా నిర్వహించి AGM నోటీసులో తెలిపినట్లు వ్యాపార లావాదేవీలను పూర్తి చేయుదురు. 8 ఏప్రిల్, 2020 నాటి సాధారణ సర్క్యులర్ నెం. 14/2020ను అనుసరించి మరియు ఇందుకు సంబంధించి అనంతరం జారీ చేసిన సర్క్యులర్లను అనుసరిస్తూ కార్పొరేట్ వ్యవహాల మంత్రిత్వ శాఖ (MCA) ద్వారా జారీ చేసిన ఇటీవలి సర్క్యులర్ నెం. 09/2024 తేది 19 సెప్టెంబర్, 2024 మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) ద్వారా జారీ చేసిన సర్క్యులర్ నెం. SEBI/HO/CFD/CFD-PoD-2/PICIR/ 2024/133 తేది 03 అక్టోబర్, 2024 లను అనుసరించి కంపెనీ, రిజిస్ట్రార్ & షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (RTA) లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్(లు) (DP) ల వద్ద నమోదైన ఇ-మెయిల్ ఐడిలతో గల సభ్యులందరికీ ఎలక్ట్రానిక్ విధానములో ఆర్థిక సంవత్సరం (FY) 2025-26 కొరకు ఆడిట్ అయిన ఆర్థిక స్టేట్‌మెంట్లతో పాటు సమగ్ర వార్షిక రిపోర్ట్ మరియు 33వ AGM నోటీసును పంపడమైనది మరియు (VC)/ (OAVM) ద్వారా AGM నిర్వహించబడును.

AGM నోటీసు యొక్క ఎలక్ట్రానిక్ కాపీలు మరియు వార్షిక రిపోర్టును తేది: 12 మే, 2020 నాటి SEBI సర్క్యులర్‌ను అనుసరించి కంపెనీ/డిపాజిటరీల వద్ద నమోదైన ఇమెయిల్ ఐడిలు గల వాటాదారులందరికీ 30.07.2026న పంపడమైనది.

కంపెనీ చట్టము, 2013లోని సెక్షన్ 91 ను అనుసరించి సభ్యుల రిజిస్టార్ & కంపెనీ యొక్క షేర్ ట్రాన్స్‌ఫర్ పుస్తకములను 15.08.2026 నుండి 21.08.2026 (రెండు రోజులు కలుపుకొని) వార్షిక సాధారణ సమావేశ ప్రయోజనార్థం మూసివేయబడును.

సభ్యులకు (VC)/ (OAVM) ద్వారా AGM కు హాజరగుటకు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (CDSL) ద్వారా ఒక సదుపాయము ఏర్పాటు చేయడమైనది. కావున సభ్యులు (www.evotingindia.com) అనుసంధానము కావచ్చును.


కంపెనీల చట్టము, 2013 లోని సెక్షన్ 108 నిబంధనలు మరియు SEBI (LODR) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్స్ 44 ను అనుసరించి సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (CDSL) యొక్క ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానము ద్వారా AGM నోటీసులో తెలిపినట్లు అన్ని తీర్మానములపై ఎలక్ట్రానిక్ విధానములో వారు ఓటు వేయు సదుపాయమును కంపెనీ వారు ఏర్పాటు చేసినారు (రిమోట్ ఇ-ఓటింగ్). CDSL ద్వారా ఏర్పాటు చేసినట్లు AGM తేదీ నాటికి ఇ-ఓటింగ్ విధానము అదే విధముగా రిమోట్ ఇ-ఓటింగ్ వినియోగిస్తూ సభ్యులకు వారి ఓటు వేయు సదుపాయమును కల్పించినారు. కావున సభ్యులందరికీ తెలియజేయడమేమనగా:

(1) ఎలక్ట్రానిక్ విధానము ద్వారా ఓటింగ్ ద్వారా 33వ AGM నోటీసులో తెలిపినట్లు వ్యాపారలావాదేవీలు పూర్తి చేయవచ్చును.
(2) రిమోట్ ఇ-ఓటింగ్ **18.08.2026న ఉ. 09.00 గం॥లకు** ప్రారంభమగును.
(3) అట్టి రిమోట్ ఇ-ఓటింగ్ **20.08.2026న సా. 05.00 గం॥లకు** ముగియును.
(4) AGM వద్ద లేదా ఎలక్ట్రానిక్ విధానములో ఓటు వేయుటకు అర్హతను నిర్ధారించుటకు కటాఫ్ తేది **14.08.2026,** సభ్యుల రిజిస్టర్‌లో రికార్డు అయిన పేరుతో గల ఎవరైన వ్యక్తి లేదా కటాఫ్ తేదీ నాటికి డిపాజిటరీల ద్వారా నిర్వహిస్తున్న ప్రయోజిత యజమానుల రిజిస్టర్‌లో నమోదైన వారు మాత్రమే సాధారణ సమావేశములో ఓటింగ్ అదే విధంగా రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయము పొందుటకు అర్హులు.
(5) కంపెనీ యొక్క వాటాలు కలిగిన ఎవరైన వ్యక్తి మరియు AGM నోటీసు పంపిన తరువాత సభ్యులైన వారు helpdesk.evoting@cdslindia.com కు ఒక వినతిని పంపి లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందవచ్చును.
(6) రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయము AGM వద్ద కూడా లభించునని సభ్యులు గమనించ గలరు మరియు VC సదుపాయము ద్వారా AGM లో హాజరైన సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మానములపై వారి ఓటు వేయని వారు AGM వద్ద ఇ-ఓటింగ్ విధానము ద్వారా ఓటు వేయుటకు అర్హులు. AGM కు పూర్వమే రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు AGM కు హాజరు కావచ్చును. కాని తిరిగి ఓటు వేయుటకు అనుమతించరు. సదరు తేది మరియు సమయం దాటిన తరువాత రిమోట్ ఇ-ఓటింగ్ అనుమతించదు.
(7) ఇమెయిల్ చిరునామాలతో నమోదు కానీ సభ్యులందరూ వారి ఇమెయిల్ చిరునామాలను డిపాజిటరీలు/కంపెనీ/రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అనగా వెంచర్ క్యాపిటల్ & కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద నమోదు చేయించి 33వ వార్షిక సాధారణ సమావేశముతో పాటు 2025-26 నాటి వార్షిక రిపోర్ట్ కాపీలను అందుకోవచ్చును.
(8) AGM నోటీసు కంపెనీల యొక్క వెబ్‌సైట్ https://www.oxygentapharma.com మరియు CDSL's వెబ్‌సైట్ https://www.evotingindia.com వద్ద కూడా లభించును.
(9) ఒక వేళ ఏవైన ఫిర్యాదులున్నచో సభ్యులు తరచుగా అడుగు ప్రశ్నలు (FAQs) కు రెఫర్ చేయవచ్చును మరియు వాటాదారులకు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్ https://www.evotingindia.com లోని డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద అందుబాటులో కలదు లేదా మిస్ కుంకుం బజాజ్, కంపెనీ సెక్రటరీ, లెవల్-1, ప్లాట్‌నెం. బి1 మరియు బి2, ఐడిఎ గాంధీనగర్, బాలానగర్ టౌన్‌షిప్, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ, ఇండియా-500037, ఇమెయిల్ ఐడి: cs@oxygentapharma.com, ఫోన్: 08455-250280/250080 కు సంప్రదించవచ్చును.

బోర్డు ఆదేశానుసారం
ఆక్సిజెంట ఫార్మాస్యూటికల్ లిమిటెడ్ తరఫున
సం/-
చంద్ర మౌలీశ్వర్ రెడ్డి గంగవరం
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
(DIN: 00046845)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 30.07.2026

# యువత అవకాశాలను సద్వినియోగం కోవాలి



**ఆమనగల్లు, జూలై 30(నినాదం):** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న జాబ్ డ్రైవ్ -- ఇంటర్వ్యూ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగం -- కుటుంబానికి భరోసా -- సమాజానికి అభివృద్ధి" అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ ఇంటర్వ్యూకు కల్వకుర్తి మండలం నుండి ఏడుగురు, ఆమనగల్లు మండలం నుండి నలుగురు, తలకొండపల్లి మండలం నుండి ఐదుగురు, కడ్తాల్ మండలం నుండి ఐదుగురు నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 21 మంది నిరుద్యోగ యువత ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు వీర, శ్రీనివాస్ ఐక్యత పౌండేషన్ సభ్యులు, పాల్గొన్నారు.

## చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola Enter a better life

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సి54 & సి55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032, తమిళనాడు

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకము)**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన కాలమ్-(సి)లో వివరించిన స్థిరాస్తి (ఆస్తులు)ను సెక్యూర్డ్ క్రెడిటార్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, హౌసింగ్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్-(డి) లో వివరించిన విధముగా స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడతాయి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద కాలమ్-(ఎ)లో సూచించిన విధంగా సందర్భాన్నిబట్టి రుణగ్రహీత/ తనఖాదారు(లు)/ సంబంధిత రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) (మరణించినందున) యొక్క న్యాయవారసులు, న్యాయప్రతినిధులు (తెలిసిన లేదా తెలియనివారు), ఎగ్జిక్యూ), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అసైనీ(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.inలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| క్ర. సం. | [A] రుణ ఖాతా నెం./రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | [B] రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు(సెక్యూర్డ్ రుణాలు) | [C] స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] | [E & F] రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో) | [G] వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నం(లు): HL05IDD000044804<br>1. శ్రీ / శ్రీ రాములు ఎర్రాల<br>2. శ్రీ / శ్రీమతి అనిత ఎర్రాల<br>చిరునామా: ఇం.నెం. 6-56, పెద్దూర్, కరీంనగర్, మెయిన్ రోడ్, కోనరావుపేట్, తెలంగాణ-505301; మరియు: సర్వే నెం. 393 / ఇం.నెం. 6-56 దగ్గర, పెద్దూర్ గ్రామం, సిరిసిల్ల పరిధి క్రింద, ఆర్‌సిసి ఫ్రేమ్డ్ స్ట్రక్చర్, పెద్దూరు గ్రామం, సిరిసిల్ల మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా, ప్రభుత్వ పాఠశాల దగ్గర, రాజన్న సిరిసిల్ల-505 301. | 17.11.2025 నాటికి రూ. 24,03,774/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల మూడు వేల ఏడు వందల డెబ్బై నాలుగు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల పట్టణం, పెద్దూర్ వద్ద, సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ మరియు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో సర్వే నంబర్ 396లో, 349.24 చదరపు గజాల విస్తీర్ణంలో షెఎసె నంబర్ కేటాయించబడని మరియు నిర్మాణ దశలో ఉన్న (జి+1) ఇంటికి సంబంధించిన ఆస్తి (నిర్మించబడబోయే ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా: 1130.49 చదరపు అడుగులు & ఆర్‌సిసి మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా: 1130.49 చదరపు అడుగులు). సరిహద్దులు: తూర్పు: రోడ్డు; పడమర: మోటం గంగారాం యొక్క ఖాళీ ప్రదేశం; ఉత్తరం: మోటం గంగారాం యొక్క ఖాళీ ప్రదేశం; దక్షిణం: కొండపెల్లి లింగం యొక్క ఖాళీ ప్రదేశం. సంబంధిత పక్షం వారు తక్కువగా ఉన్న స్టాంప్ డ్యూటీకి రూ. 12,400/-, రిజిస్ట్రేషన్ రుసుముకు రూ. 2,500/-, వినియోగదారుల రుసుములకు రూ. 500/- & హరిత నిధికి రూ. 50/- చొప్పున మొత్తం రూ. 15,450/- మొత్తాన్ని ఆన్‌లైన్ చలాన్ నం. 753BGS100822 తేది: 10.08.2022 ద్వారా చెల్లించారు. | [illegible] | రూ. 38,01,881/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల వెయ్యి ఎనిమిది వందల ఎనభై ఒక్క మాత్రమే) / రూ. 3,80,188.10 (రూపాయలు మూడు లక్షల ఎనభై వేల నూట ఎనభై ఎనిమిది మరియు పైసలు పది మాత్రమే) | 21.08.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 2. | రుణ ఖాతా నం(లు): X0HLKRM00002643104<br>1. శ్రీ / శ్రీమతి కొమ్ము రాజు<br>2. శ్రీ / శ్రీమతి కొమ్ము లక్ష్మి<br>చిరునామా: ఇం.నెం. 7-53, యాదవ్ కాలనీ, అన్నారం, మానకొండూర్, ఆంధ్రప్రదేశ్-505 469; మరియు: ఇం. నం. 7-53, యాదవ్ కాలనీ, అన్నారం, మానకొండూర్, ప్రభుత్వ పాఠశాల దగ్గర, ఆంధ్రప్రదేశ్-505469. | 14.10.2023 నాటికి రూ. 21,05,646/- (రూపాయలు ఇరవై ఒక లక్ష ఐదు వేల ఆరువందల నలభై ఆరు మాత్రమే) | కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం అన్నారం గ్రామం సర్వే నెం. 590లో భూమి విస్తీర్ణం ఎ. 0-10 గుంటలలో 210-00 చదరపు గజాలు లేదా 1016.4 చ. మీటర్ల విస్తీర్ణంలో కొత్తగా నిర్మిస్తున్న ఆర్‌సిసి ఇల్లు (ఇం.నెం. కేటాయించబడలేదు) కింది సరిహద్దుల లోపల యూనిట్ సరిహద్దులు: తూర్పు: బండి దారి; పడమర: దాడి వెంకటయ్య భూమి; ఉత్తరం: ఆవుల రామాల భూమి; దక్షిణం: కొమ్ము శంకరయ్య భూమి. | [illegible] | రూ. 25,50,851/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల యాభై వేల ఎనిమిది వందల యాభై ఒకటి మాత్రమే) / రూ. 2,55,085/- (రూపాయలు రెండు లక్షల యాభై ఐదు వేల ఎనభై ఐదు మరియు పది పైసలు మాత్రమే) | 21.08.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 3. | రుణ ఖాతా నం(లు): HL01JAG000040095<br>1. శ్రీ / శ్రీమతి రాజేష్ శర్మ చెరుకు<br>2. శ్రీ / శ్రీమతి స్వయం చెరుకు<br>చిరునామా : ఇం.నెం. 2-94, ఆరేపేట్, మెట్‌పల్లి ఎండిఎల్ చౌలమద్ది, రామాలయం దగ్గర, ఇబ్రహీంపట్నం, తెలంగాణ-505325; మరియు: 405, సర్వే నెం. 793, బీడీ కార్మికుల కాలనీ, మెట్‌పల్లి టౌన్ & ఎండిఎల్ బస్ డిపో, మెట్‌పల్లి-505325. | 10.09.2025 నాటికి రూ. 20,82,738/- (రూపాయలు ఇరవై లక్ష ఎనభై రెండు వేల ఏడు వందల ముప్పై ఎనిమిది మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, జగిత్యాల జిల్లా, మెట్‌పల్లి పట్టణం మరియు మండలం, బీడీ వర్కర్స్ కాలనీలో ఉన్న 'ఎల్‌వి ఎస్టేట్' అనే రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో మొత్తం 1232.97 చదరపు గజాలు లేదా 1030.91 చదరపు మీటర్ల విస్తీర్ణం గల సర్వే నంబర్ 793లోని భూమిలో, 48.50 చదరపు గజాల అవిభాజ్య వాటాతో కూడిన భూమిలో, నాలుగవ అంతస్తులోని 965 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఫ్లాట్ నంబర్ 405. సరిహద్దులు: తూర్పు: 6 అడుగుల కారిడార్; పడమర: ఖాళీ ప్రదేశం; ఉత్తరం: డక్ట్ ఖాళీ ప్రదేశం & కారిడార్; దక్షిణం: డక్ట్ ఖాళీ ప్రదేశం & కారిడార్. భూమి యొక్క సరిహద్దులు: తూర్పు: ఎల్. అశోక్ యొక్క ఖాళీ ప్రదేశం; పడమర: జి. లక్ష్మి యొక్క ఖాళీ ప్రదేశం; ఉత్తరం: గోవిందు యొక్క ఖాళీ ప్రదేశం; దక్షిణం: 30 అడుగుల రోడ్డు. పైన పేర్కొన్న తేదీ, నెల మరియు సంవత్సరమున డిపాజిట్‌దారు దీనికి సాక్ష్యంగా తమ చేవ్రాలు చేశారు. | [illegible] | రూ. 19,56,717/- (రూపాయలు పందొమ్మిది లక్షల యాభై ఆరు వేల ఏడు వందల పదిహేడు మాత్రమే) / రూ. 1,95,671.70 (రూపాయలు ఒక లక్ష తొంభై ఐదు వేల ఆరు వందల డెబ్బై ఒకటి మరియు డెబ్బై పైసలు మాత్రమే) | 21.08.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 4. | రుణ ఖాతా నం(లు): HL04ERI000036734<br>1. శ్రీ / శ్రీమతి సాగర్ చిట్టిమల్ల<br>2. శ్రీ / శ్రీమతి సౌమ్య చిట్టిమల్ల<br>చిరునామా: ఇ.నం. 19-8-110, లక్ష్మి నగర్, గోదావరిఖని రామగుండం, మార్కెట్ దగ్గర, కరీంనగర్, తెలంగాణ-505209; మరియు: ఇం. నం. 19-8-100, సర్వే నెం. 663 / ఇంటి నం. 19-8-100, లక్ష్మీపూర్ నివాస ప్రాంతం గోదావరిఖని గ్రామం, రామగుండం మండలం, పెద్దపల్లి, జిల్లా-505209, తెలంగాణ రాష్ట్రం పాత మున్సిపల్ కార్యాలయం 100 మీటర్లు, కరీంనగర్-505209. | 15.09.2025 నాటికి రూ. 20,14,186/- (రూపాయలు ఇరవై లక్షల పద్నాలుగు వేల నూట ఎనభై ఆరు మాత్రమే) | రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జనగామ గ్రామం, సర్వే నంబర్ 663లో ఉన్న 60.55 చదరపు గజాలకు సమానమైన 50.63 చదరపు మీటర్ల స్థలంలో నిర్మించబడిన, 19-8-100 నంబర్ గల ఆస్తి (ఇల్లు) యావత్తు. సరిహద్దులు: తూర్పు: ఏకు రాజయ్య గారి ఇంటి నంబర్ 19-8-99; పడమర: ఎ. మొగిలి గారి ఇంటి నంబర్ 19-8-101; ఉత్తరం: ఎ. మొగిలి గారి ఇల్లు; దక్షిణం: అశోక్ నగర్ రోడ్డు. పైన పేర్కొన్న తేదీ, నెల మరియు సంవత్సరమున డిపాజిట్‌దారు దీనికి సాక్ష్యంగా తమ చేవ్రాలు చేశారు. | [illegible] | రూ. 19,34,918/- (రూపాయలు పందొమ్మిది లక్షల ముప్పై నాలుగు వేల తొమ్మిది వందల పద్దెనిమిది మాత్రమే) / రూ. 1,93,492/- (రూపాయలు ఒక లక్ష తొంభై మూడు వేల నాలుగు వందల తొంభై రెండు మాత్రమే) | 21.08.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 5. | రుణ ఖాతా నం(లు): LAP1IDD000131085<br>1. శ్రీ / శ్రీమతి ముద్దె యాదగిరి<br>2. శ్రీ / శ్రీమతి ముద్దె పుష్ప<br>చిరునామా: ఇం.నం. 2-47, మండపల్లె చిన్నకోడూర్, సిద్ధిపేట మెదక్, తెలంగాణ-502267; మరియు: ఇం. నం. 2-47, సర్వే నం. 254/ఎ, మెదక్ మండపల్లి గ్రామం, సిద్దిపేట అర్బన్ మండలం, సిద్దిపేట జిల్లా, మండపల్లి గ్రామం, సిద్దిపేట అర్బన్ మండలం, చౌరస్తా దగ్గర, సిద్దిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం-502267. | 17.11.2025 నాటికి రూ. 22,39,821/- (రూపాయలు ఇరవై రెండు లక్షల ముప్పై తొమ్మిది వేల ఎనిమిది వందల ఇరవై ఒకటి మాత్రమే) | స్థలం వివరాలు గ్రామం, నగరం, రిజిస్ట్రేషన్ వివరాలు మొదలైనవి: జిద్దిపేట జిల్లా, ఎస్ఆర్ఓ సిద్దిపేట అర్బన్, సిద్దిపేట అర్బన్ మండలం, సిద్దిపేట అర్బన్, ఆర్.ఎం. మండపల్లి గ్రామంలో సర్వే నంబర్ / విస్తీర్ణం - సర్వే నం. 254/ఎ, రెవెన్యూ రికార్డుల ప్రకారం ఇంటి నం. 2-47 మొత్తం భూమి విస్తీర్ణం-210.00 చదరపు గజాల భూమికి సరిహద్దులు: ఉత్తరం: పన్యాల అగయ్య ఇల్లు; దక్షిణం: బైరి కరకయ్య ఇల్లు; తూర్పు: ముడికె బాలయ్య ఖాళీ స్థలం; పడమర: రోడ్డు. | [illegible] | రూ. 35,15,724/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల పదిహేను వేల ఏడు వందల ఇరవై నాలుగు మాత్రమే) / రూ. 3,51,572.40 (రూపాయలు మూడు లక్షల యాభై ఒక వేల ఐదు వందల డెబ్బై రెండు మరియు నలభై పైసలు మాత్రమే) | 21.08.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 6. | రుణ ఖాతా నం(లు): LAP3IDD000043886<br>1. శ్రీ / శ్రీమతి బానోత్ సవీన్<br>2. శ్రీ / శ్రీమతి బానోత్ సంగీత<br>చిరునామా: ఇం. నం. 1-7/ఎ/6, రుద్రంగి కరీంనగర్, మెయిన్ రోడ్, చందుర్తి, తెలంగాణ-505307; మరియు: సర్వే నెం. 92/ఎ/జె/2/1/1/ ఇం.నం. 1-7-ఎ/6 దగ్గర, రుద్రంగి లొకాలిటీ రెసిడెన్షియల్ బిల్డింగ్, గ్రామం & మండలం:- రుద్రంగి, జిల్లా రాజన్న సిరిసిల్ల, అంగన్‌వాడీ స్కూల్ దగ్గర, చందుర్తి-505 307. | 09.12.2025 నాటికి రూ. 20,24,707/- (రూపాయలు ఇరవై లక్షల ఇరవై నాలుగు వేల ఏడు వందల ఏడు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా, రుద్రంగి గ్రామం మరియు మండలంలోని సర్వే నంబర్ 92/ఎ/జె/2/1/1లో 605 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన భూమిలోని ఇంటి నంబర్ (కేటాయించబడలేదు) యావత్తు. సరిహద్దులు: తూర్పు: ఖాళీ స్థలం; పడమర: 15 అడుగుల వెడల్పు గల రోడ్డు; ఉత్తరం: ఖాళీ స్థలం; దక్షిణం: ఖాళీ స్థలం. | [illegible] | రూ. 42,54,201/- (రూపాయలు నలభై రెండు లక్షల యాభై నాలుగు వేల రెండు వందల ఒకటి మాత్రమే) / రూ. 4,25,420/- (రూపాయలు నాలుగు లక్షల ఇరవై ఐదు వేల నాలుగు వందల ఇరవై మరియు పది పైసలు మాత్రమే) | 21.08.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 7. | రుణ ఖాతా నం(లు): HL02SRC000053136<br>1. శ్రీ / శ్రీమతి గౌరి పరశురాములు<br>2. శ్రీ / శ్రీమతి గౌరి స్వప్న<br>చిరునామా: ఇం.నం. 4-33, జక్కాపూర్ చిన్నకోడూర్, సిద్దిపేట, వాటర్ ట్యాంక్, మెదక్, తెలంగాణ-502276; మరియు: సర్వే నెం. 99/ఎ/ ఇంటి నం. 10-4-30/9/3 దగ్గర, నసర్‌పురా కాలనీ, లొకాలిటీ రెసిడెన్షియల్ బిల్డింగ్, సిద్దిపేట జిల్లా 502103, తెలంగాణ నసర్పురా కాలనీ, తెలంగాణ సిద్దిపేట దేవాలయం దగ్గర, మెదక్-502114. | 09.12.2025 నాటికి రూ. 21,54,985/- (రూపాయలు ఇరవై ఒక లక్షా యాభై నాలుగు వేల తొమ్మిది వందల ఎనభై ఐదు మాత్రమే) | సిద్దిపేట జిల్లా, సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంత్ నగర్‌లో గల సర్వే నంబర్ 99/ఎఎలో, 85 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించబడిన జి+2 అంతస్తుల భవనం మరియు స్థలం యావత్తు. సరిహద్దులు: తూర్పు: గీతకు చెందిన ఖాళీ స్థలం; పడమర: మల్లేశంకు చెందిన ఖాళీ స్థలం; ఉత్తరం: 40 అడుగుల వెడల్పు గల రహదారి; దక్షిణం: అశోక్‌కు చెందిన ఖాళీ స్థలం మరియు 6 అడుగుల రహదారి. పైన పేర్కొన్న తేదీ, నెల మరియు సంవత్సరమున డిపాజిట్‌దారు దీనికి సాక్ష్యంగా తమ చేవ్రాలు చేశారు. | [illegible] | రూ. 30,66,174/- (రూపాయలు ముప్పై లక్షల అరవై ఆరు వేల నూట డెబ్బై నాలుగు మాత్రమే) / రూ. 3,06,617/- (రూపాయలు మూడు లక్షల ఆరు వేల ఆరు వందల పదిహేడు మరియు నలభై పైసలు మాత్రమే) | 21.08.2026 న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు (ల) నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |

తనిఖీ తేది: 19.08.2026న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్యలో | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-

బిడ్ / ఇఎండి / పాల్గొనేందుకు అభ్యర్థన లేఖ సమర్పించడానికి చివరి తేదీ: 20.08.2026న సా. 05.00 గం.ల లోపు

* చెల్లింపు తేది మరియు/లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు. ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందేందుకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధికారులు మహ్మద్ ఇమ్రాన్, మొబైల్ నంబర్ : 9640992929 మరియు ఇమెయిల్ : mohammedimrana@chola.murugappa.com / మారం శ్రీనివాస్, మొబైల్ నంబర్ : 9618237560 & ఇమెయిల్: maramsrinivas@chola.murugappa.com వారిని సంప్రదించవలెను. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణభారములు లేవు.

తేది: 30.07.2026
ప్రదేశం: కరీంనగర్ / జగిత్యాల / పెద్దపల్లి / సిద్దిపేట / సిరిసిల్ల, తెలంగాణ
సం/-
అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**HYDERABAD – SURARAM**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **31.10.2026** నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Ground Floor, H No. 02-058/10,
Opp. Mallareddy Hospital,
Suraram Colony,
Medchal - Malkajgiri District,
Hyderabad, Telangana State, Pin-500055.
Phone No : 09188902285, 08138911645.
Email id : mgsur3182@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**ISNAPUR - X ROAD**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **31.10.2026** నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Elevated Ground Floor, Isnapur X Road,
H No. 8-49/2/1. Shop No 1&2,
Chitkur Road, Patancheru, Hyderabad,
Sangareddy District, Telangana State,
Pin - 502307.
Phone No : 09188903675, 09567262473.
Email id : mgisn3615@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

## చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola Enter a better life

కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, టి.ఎన్.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధనల క్రింద

చట్టం క్రింద మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్)** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేది నుండి **60 రోజులలోగా** సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలను కోరడమైనది. డిమాండ్ నోటీసు(లు) స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు విశ్వసనీయంగా భావిస్తున్నారు. అందువలన రూల్స్ ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు యొక్క సర్వీసును అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు మరియు సహ-రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది & రావలసిన బకాయి మొత్తం | ఆస్తి/ సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1 | Loan A/C. No(S). : HL24ODA000124940<br>1. శ్రీ/శ్రీమతి బచ్చలకూరి సతీష్ బాబు<br>2. శ్రీ/శ్రీమతి రేవిడాల భార్గవి<br>3. శ్రీ/శ్రీమతి కాసరబోయిన వెంకన్న<br>క్ర.సం. 1, 2 & 3 కొరకు చిరునామా: ఇం.నెం. 11-8, అప్పన్నపేట, పాత అప్పన్నపేట, గరిడేపల్లి మండలం, యుపిఎస్ ప్రైమరీ గవర్నమెంట్ స్కూల్ దగ్గర, నల్గొండ, తెలంగాణ - 508201. క్ర.సం. 1, 2 & 3 కొరకు చిరునామా: ఇం.నెం.7-193/25/ఇ, బ్లాక్ నెం.7, దుర్గానగర్, మట్టంపల్లి గ్రామం మరియు మండలం, సూర్యాపేట జిల్లా., కొనుగోలు రుణం, మట్టంపల్లి గ్రామం, మట్టంపల్లి మండలం, సూర్యాపేట జిల్లా., తెలంగాణ, 508204 | Rs. 20,00,000/- | 17.07.2026 తేది: 17.07.2026 నాటికి రూ. 20,30,413/- (రూపాయలు ఇరవై లక్షల ముప్పై వేల నాలుగు వందల పదమూడు మాత్రమే) | హుజూర్‌నగర్ ఎస్ఆర్ఓ సూర్యాపేట జిల్లా, సబ్ రిజిస్ట్రార్, మట్టంపల్లి మండలం, మట్టంపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలల గల 740 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా కలుపుకొని 150 చ.గ.ల విస్తీర్ణం గల ప్లాట్, మట్టంపల్లి గ్రామం, సర్వే నెం.828 (సర్వే నెం.828లో రెవెన్యూ రికార్డు ప్రకారం)లో గల బ్లాక్ నెం.7, డోర్ నెం.7-193/25/ఇ గల నివాసపు ఇల్లు యావత్తు. 150 చ.గ.ల భూమి సరిహద్దులు: ఉత్తరం: బజార్, దక్షిణం: పిల్లుట్ల నానయ్య ఇల్లు, తూర్పు: దండగల రజిని ఇల్లు, పడమర: సర్వేపల్లి విజయలక్ష్మి ఇల్లు. |
| 2 | Loan A/C. No(S). : HL25JAG000076357<br>1. శ్రీ/శ్రీమతి ముంజ రాజు<br>2. శ్రీ/శ్రీమతి ముంజ మానస<br>క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా: ఇం. నెం.. 3-102/3, సుద్దపల్లి గ్రామం, పెగడపల్లి మండలం, జగిత్యాల జిల్లా, నరసింహా స్వామి ఆలయం దగ్గర, మల్యాల, తెలంగాణ - 505452. క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా: సర్వే నం. 383/సి/2/2, సుద్దపల్లి గ్రామం, పెగడపల్లి మండలం, జగిత్యాల జిల్లా, సుద్దపల్లి గ్రామం, పెగడపల్లి మండలం, జగిత్యాల జిల్లా,తెలంగాణ - 505452. | Rs. 15,00,000/- | 17.07.2026 తేది: 17.07.2026 నాటికి రూ. 20,17,880/- (రూపాయలు ఇరవై లక్షల పదిహేడు వేల ఎనిమిది వందల ఎనభై మాత్రమే) | కరీంనగర్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు మల్యాల రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా పరిధిలో జగిత్యాల జిల్లా, సుద్దపల్లి గ్రామపంచాయతి పరిధిలలో, పెగడపెల్లి మండలం, ఆరవెల్లి గ్రామంలో గల 242.00 చ.గ.ల భూమిలో సర్వే నెం.383/సి/2/2 లో గల ఇల్లు ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: 12'-00" వెడల్పు మార్గం, దక్షిణం: గంట్యాల కిష్టయ్య ఖాళీ ప్రదేశం, తూర్పు: ముంజ పెద్ద గంగన్న ఇల్లు, పడమర: ముంజ పెద్ద గంగన్న ఖాళీ ప్రదేశం. |
| 3 | Loan A/C. No(S). : HL04KHL000050321<br>1. శ్రీ/శ్రీమతి లక్ష్మీకాంత్ పిట్టల<br>2. శ్రీ/శ్రీమతి రేణుక పిట్టల<br>క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా: ఇం.నెం. 3-7-182/65/ఎ, పంపింగ్‌వెల్ రోడ్, మంచికంటి నగర్, ఖమ్మం అర్బన్, ఖమ్మం, అభినవ్ కాన్సెప్ట్ స్కూల్, అశ్వాపురం, తెలంగాణ - 507003. క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా: సర్వే నెం.140, సుందరయ్య నగర్ స్ట్రీట్, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, ఖమ్మం రిజిస్ట్రార్, ఖమ్మం జిల్లా ఆటో స్టాండ్, అశ్వాపురం 507003. | Rs. 30,00,000/- | 17.07.2026 తేది: 17.07.2026 నాటికి రూ. 30,60,015/- (రూపాయలు ముప్పై లక్షల అరవై వేల పదిహేను మాత్రమే) | ఖమ్మం ఎస్ఆర్ఓ (ఆర్ఓ), జాయింట్ రిజిస్ట్రార్ 1, ఖమ్మం జిల్లా మరియు ఖమ్మం మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలలో, సుందరయ్యనగర్ పరిధిలలో కలిగిన 738 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ఇల్లుతో సహా 133.33 చ.గ.లు = 111.48 చ.మీ.ల విస్తీర్ణం గల ప్లాట్, సుందరయ్యనగర్ గ్రామం, ప్లాట్ నెం.5, సర్వే నెం.140 (సర్వే నెం.140 ప్లాట్ నెం.5 రెవెన్యూ రికార్డు ప్రకారం)లో గల డోర్ నెం.3-7-182/22/13 గల నివాసపు ఇల్లు యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ సం. 5 లోని భాగం, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: బివిఎస్ కుమార్ ఆస్తి. |
| 4 | Loan A/C. No(S). : HL25CTP000078398<br>1. శ్రీ/శ్రీమతి జార్పుల వినోద్ కుమార్<br>2. శ్రీ/శ్రీమతి జార్పుల హీరా దేవి<br>3. శ్రీ/శ్రీమతి జార్పుల నాయక్<br>క్ర.సం. 1, 2 & 3 కొరకు చిరునామా: ఇం.నెం. 18-33/1, జార్పుల తండా, అందుగుల్ ఆలయం దగ్గర, మద్గుల్, తెలంగాణ - 509327. క్ర.సం. 1, 2 & 3 కొరకు చిరునామా: సర్వే నెం. 267/^/^A లో నిర్మాణంలో ఉన్న ఇల్లు, అనార్కపల్లి గ్రామం, మద్గుల్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ. | Rs. 30,00,000/- | 17.07.2026 తేది: 17.07.2026 నాటికి రూ. 31,06,189/- (రూపాయలు ముప్పై ఒక లక్షల ఆరు వేల నూట ఎనభై తొమ్మిది మాత్రమే) | ఇబ్రహీంపట్నం యూనిట్ ఎస్ఆర్ఓ పరిధిలో డాక్యుమెంట్ నెం.8508 ఆఫ్ 2023, తెలంగాణ రాష్ట్రం-509327, రంగారెడ్డి జిల్లా, మద్గుల్ రెవెన్యూ మండలంలోని అర్కపల్లి గ్రామం వద్ద గల సర్వే నెం.267/^^A లో 363.00 చ.గ.లు లేదా 303.50 చ.మీ.ల విస్తీర్ణంతో ఓపెన్ ప్లాట్ (కొత్తగా ఇల్లు నిర్మించబడినది) గల భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు: 12 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర 11 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తర 14 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: జార్పుల వివేక్ భూమి. |

డిమాండ్ నోటీసు(ల)ను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీతలు గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తు(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు మరియు చెల్లింపు వసూలు చేసుకుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు/ లేదా సీలు** వేయుటకు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తు(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది.


సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/ నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైనా సాధారణ కార్యాలయ పని వేళలో తీసుకోవచ్చును.

ప్రదేశం : సూర్యాపేట, కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి, తెలంగాణ
తేది: 17.07.2026
సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

# నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం ఈ పాఠశాల

## పెచ్చులూడుతున్న బడి.. భయం గుప్పిట్లో విద్యార్థులు

**వంటగది లేక ఆరుబయటే మధ్యాహ్న భోజనం తయారీ... రూ.10 లక్షల ప్రతిపాదన ఫైళ్లకే పరిమితం**


**నాగర్‌కర్నూల్, జూలై 30 (నినాదం)**

విద్యార్థులకు విద్యతో పాటు భద్రత కల్పించాల్సిన ప్రభుత్వ పాఠశాల ప్రజా పాలనలో నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనంలో విద్యార్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని చదువుకుంటుండగా, మధ్యాహ్న భోజనాన్ని వండేందుకు సరైన వంటగది లేక ఆరుబయటే మూత్రశాలల పక్కనే వంట చేయాల్సిన దుస్థితి నెలకొంది. చినుకు పడినా వంట నిలిచిపోయే పరిస్థితి ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంటగది నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.10 లక్షల నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపినా, జీఎస్టీ పేరుతో దాదాపు రూ.2 లక్షలు మినహాయించబడటంతో మిగిలిన రూ.8 లక్షలతో పనులు చేయడం సాధ్యం కాదని కాంట్రాక్టర్ వెనక్కి తగ్గినట్లు సమాచారం. దీంతో వంటగది నిర్మాణం ప్రారంభం కాకుండానే నిలిచిపోయింది. ఇక పాఠశాల భవనం కూడా శిథిలావస్థకు చేరుకుంది. గోడల పెచ్చులు ఊడిపడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను వెంటాడుతోంది. అయినప్పటికీ అధికారులు శాశ్వత పరిష్కారం చూపకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులను స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్, బాదం రమేష్ వార్డు కౌన్సిలర్ ఎండి నిజాం స్వయంగా పాఠశాలను సందర్శించి పరిశీలించారు. శిథిల భవనం, వంటగది సమస్యలను ప్రత్యక్షంగా చూసిన వారు విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇచ్చి తక్షణమే భవన మరమ్మతులు చేపట్టడంతో పాటు వంటగది నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను కోరారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని ఈ ఘటన స్పష్టం చేస్తోంది. ప్రమాదం జరిగాక స్పందించడం కంటే, ముందస్తుగా చర్యలు తీసుకుని విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని తల్లిదండ్రులు, ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## యువతకు ఉద్యోగం.. కుటుంబానికి భరోసా

### టాస్క్ సిఓఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి జులై 30 (నినాదం)**

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో తుక్కుగూడ ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో నిర్వహిస్తున్న జాబ్ డ్రైవ్ ఇంటర్వ్యూ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సీఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా నిరుద్యోగ యువతను ఉద్దేశించి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, నైపుణ్యాలను పెంపొందించుకుని ప్రతి ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువతకు ఉపాధి కల్పించడం, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడం లక్ష్యంగా ఇలాంటి జాబ్ డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.యువతకు ఉద్యోగం కుటుంబానికి భరోసా సమాజానికి అభివృద్ధి అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ ఇంటర్వ్యూ కు కల్వకుర్తి మండలం నుండి 07 గురు ఆమనగల్ మండలం నుండి 4 గురు, తలకొండపల్లి మండలం నుండి 5 గురు , కడ్తాల్ మండలం నుండి 5 గురు నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 21 మంది నిరుద్యోగ యువత ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతి నిధులు వీర, శ్రీనివాస్, మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు , నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్‌పై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**నియోజకవర్గంలో 99.59 శాతం ఓటర్ల వివరాల నమోదు పూర్తి**

**మిగిలిన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి.. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**



**నాగర్ కర్నూల్ జులై 30 (నినాదం)**

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చేపట్టిన డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ గురువారం నాగర్ కర్నూల్ పట్టణంలోని 116వ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న పనుల పురోగతిని తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. 116వ పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ)తో మాట్లాడిన కలెక్టర్, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ఎంత మేర పూర్తయిందని అడిగి తెలుసుకున్నారు. 116వ పోలింగ్ కేంద్ర పరిధిలో మొత్తం 1,276 మంది ఓటర్లు ఉండగా, వారిలో 99.25 శాతం మంది వివరాలను ఇప్పటికే డిజిటలైజేషన్ చేసినట్లు బీఎల్ఓ తెలిపారు. మిగిలిన కొద్దిమంది ఓటర్ల వివరాలను కూడా మరో రెండు రోజుల్లో పూర్తిచేస్తామని కలెక్టర్‌కు ఆమె వివరించారు. అనంతరం నాగర్ కర్నూల్ నియోజకవర్గం మొత్తం డిజిటలైజేషన్ పురోగతిపై ఆర్డీఓ అర్చన తో కలెక్టర్ ఆరా తీశారు. నియోజకవర్గంలోని 270 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 2,40,571 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,39,563 మంది వివరాల డిజిటలైజేషన్ పూర్తయిందని, దీంతో 99.59 శాతం ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న 1,008 మంది ఓటర్ల వివరాలను ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా ధ్రువీకరించి, అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు ఆర్డీఓ వెల్లడించారు. తాడూరు, నాగర్ కర్నూల్ రూరల్ మండలాల్లో డిజిటలైజేషన్ ప్రక్రియను ఇప్పటికే వంద శాతం పూర్తిచేసినట్లు కూడా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ ప్రతి అర్హ ఓటరు వివరాలు ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు కావాలని, డిజిటలైజేషన్ ప్రక్రియను పారదర్శకంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల వివరాల నమోదు విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, నాగర్ కర్నూల్ ఆర్డీఓ అర్చన నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, తహసీల్దార్ తబితా రాణి, డీటీ కిరణ్ కుమార్, బూత్ లెవల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైతులు వరికి ప్రత్యామ్నాయంగా పంటలు వేయాలి

### నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్




**నాగర్‌కర్నూల్, జూలై 30: (నినాదం)**

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు అధిక నీటి అవసరమున్న వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ సూచించారు. ప్రభుత్వ నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత పాటిస్తూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, గ్రామ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం నాగర్‌కర్నూల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సర్వసభ సమావేశంలో కలెక్టర్ వ్యవసాయం, గ్రామాభివృద్ధి, తాగునీరు, ఇందిరమ్మ ఇళ్లు, పంచాయతీల ఆర్థిక నిర్వహణ, భూగర్భ జలాల సంరక్షణ, సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. భారత వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు జిల్లాలో వర్షాభావ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉన్నందున రైతులకు గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. కూరగాయలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు వంటి తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించాలని, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సబ్సిడీలు, విత్తనాలు, సాంకేతిక సహాయంపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. శ్రీశైలం జలాశయానికి ఆశించిన స్థాయిలో నీటి ప్రవాహం లేకపోవడంతో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని చెప్పారు. భూగర్భ జలాలను పొదుపుగా వినియోగించాలని, చెక్‌డ్యాంలు, ఇంకుడు గుంతలు, రీచార్జ్ నిర్మాణాల పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వంటి సమస్యలను సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. వనపట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఆదర్శంగా నిలవడాన్ని అభినందించిన కలెక్టర్, ఇతర గ్రామాలు కూడా అదే స్ఫూర్తితో ముందుకు రావాలని కోరారు. లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని, రెండో దశ ఇందిరమ్మ ఇళ్లకు అర్హుల జాబితాను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ఆరోగ్యం, విద్య, ఉపాధి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ శాశ్వత అభివృద్ధి దిశగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో ఆర్డీఓ అర్చన, ఎంపీడీవో చెన్నమ్మ, ఎంఈఓ కురుమయ్య, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ఎడతెరిపి లేని వర్షాల నేపథ్యంలో అర్బన్ ఎమ్మెల్యే సూచన**

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 30 (నినాదం) :**



గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది నగరవాసులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రధానంగా శానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్రపరచాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిండకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్, ఉన్నతాధికారులతో పాటు సంబంధిత విభాగాధిపతులు సిబ్బందితో సమాచారం తెలుసుకుంటూ ముందుకెళ్లాలని చెప్పారు. నాలాలు సరిగా లేనిచోట ముంపు సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో వర్షపు నీరు చేరి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అధిక వర్షపాతం నమోదైనప్పుడు నాలాలు వెంటనే శుభ్రం చేయాలన్నారు. నీరు నిండిన చోట తోడేందుకు భారీ మోటార్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అవసరమైతే ప్రత్యేక బృందాన్ని సిద్ధంగా ఉంచాలన్నారు.

## హజ్ యాత్రకు 19 మంది ఎంపిక

**జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్**

**నాగర్ కర్నూల్ జులై 30 (నినాదం)**



నాగర్ కర్నూల్ జిల్లా నుంచి 19 మంది 2027 హజ్ యాత్రకు ఎంపికైనట్లుజిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం హైదరాబాద్ లోని స్టేట్ వక్ఫ్ బోర్డు కార్యాలయం లోని స్టేట్ హజ్ సొసైటీ భవనంలో లక్కీ డ్రా ద్వారా ఈ ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుంచి 04 గురు, కల్వకుర్తి నుంచి 11 మంది అచ్చంపేట నుంచి నలుగురు చొప్పున మతం 19 మంది పవిత్ర హజ్ యాత్రకు ఎంపిక కావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. హజ్ యాత్రకు ఎంపికైన వారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా హజ్ సొసైటీ కార్యాలయంలో సంప్రదించి తదుపరి ప్రక్రియను ముందుకు తీసుకెళ్లే విధంగా కమిటీ సభ్యులు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా హజ్ సొసైటీ సభ్యులు 2027 పవిత్ర హజ్ యాత్రకు ఎంపికైన వారిని అభినందించారు.



## దిగుబడి రాకపోవడంతో పంట తొలగింపు.. షాప్ ముందు రైతు ధర్నా

**గద్వాల ప్రతినిధి జూలై 30 (నినాదం)**

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో బుడ్డల గుండ్లు కొనుగోలు చేసి సాగు చేసిన రైతుకు నష్టం వాటిల్లడంతో సంబంధిత దుకాణం ముందు ధర్నా నిర్వహించిన ఘటన చోటుచేసుకుంది. పర్దపురం గ్రామానికి చెందిన రైతు తిమ్మప్ప గౌడ్ అయిజ పట్టణంలోని ఓ వ్యక్తి వద్ద రెండు క్వింటాళ్ల బుడ్డల గుండ్లను కొనుగోలు చేశారు. వాటిని తనకు చెందిన రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో సాగు చేశారు. అయితే పంట ఆశించిన స్థాయిలో దిగుబడి ఇవ్వకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. పంటకు దిగుబడి రాకపోవడంతో చివరకు పంటను తొలగించినట్లు రైతు తెలిపారు. దీంతో తనకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు బుడ్డల గుండ్లు విక్రయించిన వ్యక్తి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సంబంధిత వ్యక్తి దుకాణం ముందు రైతు ధర్నా నిర్వహించారు. తనకు జరిగిన నష్టానికి న్యాయం చేయాలని కోరారు. అధికారులు స్పందించి ఘటనపై విచారణ చేపట్టాలని రైతు విజ్ఞప్తి చేశారు. పంట దిగుబడి రాకపోవడానికి గల కారణాలను పరిశీలించాలని కోరారు. తనకు తగిన న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానని రైతు తిమ్మప్ప గౌడ్ తెలిపారు.కావాలంటే దీనికి మరింత సంచలనాత్మక హెడ్డింగ్ లేదా సాధారణ పత్రికా హెడ్డింగ్ కూడా తయారు చేసి ఇస్తాను.

## ఎల్ నినో ప్రభావం ప్రజలపై పడకుండా చూడాలి

**సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**




**కల్వకుర్తి జులై 30 (నినాదం)**

రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ సూచించారు. వెల్దండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఎల్ నినో ప్రభావం పై అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా ఉంటుందని అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని, తద్వారా పంట మార్పిడి చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎంపీడీఓ సులోచన, మండల వ్యవసాయాధికారి శోభ రాణి, ఏఈఓ రాజు, పంచాయతీ కార్యదర్శి గిరి, ఉప సర్పంచి బస్నమోని శ్రీనివాస్ , వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

**బోధన్ ప్రతినిధి, జులై 30 (నినాదం)**

బోధన్ పట్టణంలో ని సాయిబాబా కమాన్ వద్ద గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ శ్రీ హరి సేవ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ ఇంటర్నేషనల్ మాజీడైరెక్టర్ లయన్ ఘట్టమనేని బాబురావు జన్మదినం సందర్భంగా ప్రజలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ కొత్తపల్లి నవిత,ట్రెసరర్ తన్నీరు రాజ్యలక్ష్మి , రీజినల్ చైర్మన్ లయన్ తన్నీరు సుబ్బారావు, మంజూష కులకర్ణి,ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ సుధాకర్, చిరంజీవి పాల్గొన్నారు.

## రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలి

**గద్వాల బ్యూరో జులై 30 (నినాదం)**



ప్రస్తుతం ఉపరితల వాతావరణ మార్పుల ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నప్పటికీ, ఎల్‌నినో ప్రభావం కారణంగా ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు సూచిస్తున్న నేపథ్యంలో రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు వరి సాగు విషయంలో జాగ్రత్తలు పాటించాలని, నీటి లభ్యత తక్కువగా ఉండే చోట ఆరుతడి పంటలు సాగు చేయాలన్నారు. బోర్లు, బావులు, ఇతర వనరుల ద్వారా పంట కాలమంతా భరోసా కలిగిన నీటి లభ్యత ఉన్న రైతులు మాత్రమే వరి సాగు చేపట్టాలని తెలిపారు. తగినంత నీటి వనరులు లేని రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను ఎంచుకోవడం ద్వారా నష్టాలను నివారించవచ్చన్నారు. రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో పంట కుంటలను నిర్మించుకోవాలని, ఫలితంగా వర్షాలు మందగించినప్పుడు నీటి కుంటల్లో నిలువ చేసుకున్న నీళ్లను పంటలకు పారించుకోవచ్చన్నారు. జిల్లాలో కూరగాయల సాగుతో పాటు ఆయిల్ పామ్ తోటల విస్తీర్ణాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందున రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలను అనుసరించి పంటల ఎంపిక చేసుకోవాలని రైతులకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



## పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

**ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ నాణ్యమైన బోధన అందించాలి**

**ఖమ్మం నగరం 8వ డివిజన్ వైఎస్ఆర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జూన్ 30(నినాదం ):**

విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల శ్రేయస్సు, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం ఖమ్మం కార్పొరేషన్ పరిధి 8వ డివిజన్ వైఎస్ఆర్ కాలనీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పరిశుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ప్రతి విద్యార్థికి అన్ని సౌకర్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, పాఠశాల వయస్సు గల ప్రతి ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని అన్నారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసానికి ఎంతో అవసరమని పేర్కొ న్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని కలెక్టర్ ప్రోత్సహించారు. విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల శ్రేయస్సు, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయులు, అధికారులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజనం అన్నం, ఆకుకూరల పప్పు, సాంబారు, రాగిజావ ను పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతతో పాటు పరిశుభ్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల నిల్వ, వంట ప్రక్రియ, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, విద్యాశాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## అంగవైకల్యం శారీరానికే మేధస్సుకు కాదు

**దివ్యాంగ విద్యార్థులను అండగా నిలుస్తున్న స్నేహ సొసైటీ నిర్వాహకులు సిద్దయ్య జ్యోతిలు అభినందనీయం**

**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 30 (నినాదం)**

అంగవైకల్యం అనేది శారీరానికి మాత్రమే కానీ మనిషి మేధస్సుకు కాదని ఇక్కడున్న దివ్యాంగ విద్యార్థులు నిదర్శనమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా దేశభక్తిపై అవగాహన చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, జిల్లా సంక్షేమ అధికారిని సౌందర్య, వయోజన విద్య ఉపసంచాలకులు పురుషోత్తం హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాలు పోరాటాల ద్వారా పరాయి దేశంతో పోరాడి మనం స్వాతంత్రాన్ని సాధించుకున్నామని తెలిపారు.. దేశ సమైక్యత, సౌభ్రాతత్వం ఐక్యత ప్రపంచ నలుమూలల చాటి చెప్పే బాధ్యత నేటి యువతతో పాటు చిన్న పెద్ద ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. పరాయి దేశంతో పోరాడి ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాలతో స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నమని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య విద్యార్థులకు తెలిపారు..అలాంటి దేశ సమైక్యత, సమగ్రత, సౌభ్రాతత్వాన్ని ఐక్యతను చాటి చెప్పే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన చెప్పారు.ఎలాంటి నిరుత్సాహానికి గురికాకుండా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని అప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందని చెప్పారు. తమ పోలీస్ శాఖ తరపున సైతం తమ అంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.దివ్యాంగ విద్యార్థులైనప్పటికీ వారిని ప్రోత్సహిస్తూ వారికి అండగా నిలుస్తున్న స్నేహ సొసైటీ నిర్వాహకులు ఎస్. సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు.. అయితే అంధ, మానసిక దివ్యాంగ విద్యార్థులు అయినప్పటికీ కూడాను వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను పాటలను విన్న పోలీస్ కమిషనర్ వారిని అభినందించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన క్విజ్, చిత్రలేఖనం ఇతర పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు.. అనంతరం జిల్లా సంక్షేమ అధికారిని సౌందర్య మాట్లాడుతూ స్నేహ సొసైటీ దివ్యంగ విద్యార్థుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. ఒక ఆశయంతో ముందుకు సాగుతూ దివ్యాంగ విద్యార్థులు అన్ని రంగాల్లో జిల్లా, రాష్ట్ర , జాతీయ స్థాయిలో సైతం గుర్తింపు సాధించి జిల్లాను జాతీయస్థాయిలో నిలిపారని తెలిపారు. అలాగే దేశ స్వాతంత్రాన్ని పురస్కరించుకొని దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు లాంటి ఎందరో మహనీయులు చేసిన పోరాటాలు,వారి ప్రాణ త్యాగాల గురించి విద్యార్థులకు తెలియజేశారు.అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను ప్రతి ఒక్కరిని శాలువలు , జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ సభ్యులు తాటి వీరేశం , 42 వ డివిజన్ కార్పొరేటర్ బెల్లల్ శశాంక్ రెడ్డి, 18వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి రమేష్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దాసరి విజయనంద రావు, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు దారం గంగాధర్, అందుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి పాఠశాలల సిబ్బంది అంద విద్యార్థులు, మానసిక వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# కాలువల్లో నీటి మట్టాన్ని తనిఖీ చేసిన మంత్రి నిమ్మల



**కాకినాడ, జూలై 30 (నినాదం):** మంత్రి నిమ్మల రామానా యుడు. కాకినాడ జిల్లాలో ఇరిగేషన్ అడ్వైజర్, ఈఎన్సీ, అధికారులతో కలసి కాలువల్లో నీటి మట్టాన్ని తనిఖీ చేసారు. గోదావరి డెల్టా ఈస్టర్న్ కెనాల్, సామర్లకోట, పిఠాపురం బ్రాంచ్ కెనాల్స్ వెంట తిరుగుతూ నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఆయకట్టు చివరి పంట భూములకు సైతం నీరందేలా పిఠాపురం బ్రాంచ్ కెనాల్ పరిధిలో యుద్ధప్రాతిపదికన పూడికతీత పనులు చేపట్టేందుకు అనుమతులిచ్చాం. రైతులకు సాగునీటి నిర్వహణలో అడ్డంకులు లేకుండా, ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. రైతులకు 24 గంటలు అందుబాటులో ఉండేలా పవన్ సూచన మేరకు జిల్లా స్థాయి హెల్ప్‌లైన్ నంబర్ తీసుకొచ్చాం అన్న మంత్రి ఎల్ నినో నేపథ్యంలో నీటిని పొదుపుగా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించి, ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డెల్టా లో మెరక ప్రాంత రైతులు ఆరుతుడి పంటలకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

## నేడు విజయవాడ తూర్పులో

# ప్రత్యేక గ్రీవెన్స్

### కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, జూలై 30 (నినాదం):** ఈ నెల 31వ తేదీ శుక్రవారం విజయవాడ తూర్పు నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం జరుగు తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం పటమట ఎన్ఎస్ఎం పబ్లిక్ స్కూల్ సమీపంలోని నళ్లూరివారి కళ్యాణ మండపంలో జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలోని స్థానిక ప్రజల నుంచి అధికారులు అర్జీలను ఉదయం 10 గంటల నుంచి స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు పాల్గొంటారని ప్రజల సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి పరిష్కార చర్యలు చేపడతారని పేర్కొన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

## పవన్‌తో మంత్రి నిమ్మల భేటీ

**ఎల్‌నినోపై ఇరు నేతల చర్చ**
**ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలన్న పవన్**



**అమరావతి, జూలై 30 (నినాదం):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గురువారం భేటీ అయ్యారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై చర్చించారు. సూపర్ ఎల్‌నినో, తద్వారా రాష్ట్రంలో నెలకొన్న సాగు నీటి సంక్షోభంపై రైతుల్లో అవగాహన కల్పించాలని పవన్ సూచించారు. రైతులతో ప్రత్యక్ష సమావేశాలు నిర్వహించి పరిస్థితులను వివరించాలన్నారు. సంక్షోభ నివారణకు ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణపై దృష్టి సారించాలని అన్నారు. ఏలేరు ప్రాజెక్టు నుంచి 1,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినందుకు నిమ్మలకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. నీటి విడుదలతో పిఠాపురం, పెద్దాపురం, జగ్గంపేట రైతులకు సాగునీటి సమస్యకు ఊరట లభించిందని పవన్ అన్నారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంపై గ్రామస్థాయిలో ప్రచారం చేపట్టాలని సూచించారు. ప్రతి రైతు పీఎం ఫసల్ బీమా యోజనలో చేరేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం ప్రతి నీటి బొట్టు విలువైనదే అని... నీటి వృథాను అరికట్టాలని చెప్పారు. కాకినాడ జిల్లా, పిఠాపురంపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినోపై రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా భుజం శస్త్రచికిత్స చేయించుకున్న పవన్‌ను మంత్రి నిమ్మల రామానాయుడు పరామర్శించారు.

## ఉత్తరాంధ్రకు మకుటాయమానం..

# భోగాపురం విమానాశ్రయం

**ఆంధ్రుల సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా రూపుదిద్దుకున్న టెర్మినల్**
**గ్లోబల్ ఇమేజ్‌కి చిరునామా భోగాపురం ఎయిర్‌పోర్ట్**
**మంత్రి కందుల దుర్గేష్**



**భోగాపురం, జూలై 30 (నినాదం):** ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ప్రాంత రాజకీయ, ఆర్థిక, పర్యాటక వృద్ధికి ప్రధాన చిరునామాగా మారనుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఆగస్టు 1న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరగనున్న "అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం" ప్రారంభోత్సవ ఏర్పాట్లను బుధవారం ఆయన సహచర మంత్రులతో, ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎయిర్‌పోర్ట్ లోపల ఏర్పాటు చేసిన సాంస్కృతిక కట్టడాలు, కళాకృతులను మంత్రి దుర్గేష్ ఆసక్తిగా తిలకించగా సంబంధిత వివరాలను సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లిఖార్జున రావు వివరించారు. అనంతరం టెర్మినల్ భవనంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం ప్రస్ఫుటించేలా చేసిన ఏర్పాట్లను మంత్రి దుర్గేష్ కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. అభివృద్ధికి రెక్కలు వచ్చినట్లుగా, ఉత్తరాంధ్రకు గ్లోబల్ లుక్ వచ్చేలా దర్శనమిస్తున్న ఈ ఎయిర్‌పోర్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన బొబ్బిలి వీణలు, కూచిపూడి నృత్య భంగిమలు, ఏటికొప్పాక బొమ్మలు, తోలుబొమ్మలాట చిత్రాలు, కలంకారీ పెయింటింగ్స్ ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవానికి అద్దంపట్టేలా ఉంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రత్యేకించి శ్రీశైలం, తిరుమల, లేపాక్షి నంది వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, మన్యం అందాలను చాటిచెప్పే డిజిటల్ స్క్రీన్‌లు, వాల్ పెయింటింగ్స్‌తో ఆంధ్రా వైభవం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా ఉందని అభినందించారు. 'ఫ్లైయింగ్ ఫిష్' ఆకారంలో రూపొందించిన టెర్మినల్ డిజైన్, విద్యుద్దీపాలంకరణతో అత్యంత సుందరంగా ఉందన్నారు. అంతేగాక ఎయిర్‌పోర్టులోని ఏరో బ్రిడ్జ్, ఏరో ట్రాఫిక్ కంట్రోల్ టవర్, రన్‌వే, టాక్సీవేలు, ఏప్రాన్ ప్రాంతాలు, అప్రోచ్ రోడ్లను మంత్రి దుర్గేష్ నిశితంగా పరిశీలించారు. హైస్పీడ్ సెక్యూరిటీ స్కానింగ్, ఫాస్ట్ డిజిటల్ చెక్-ఇన్, సెల్ఫ్ బ్యాగేజ్ డ్రాప్ ఇ-గేట్స్, విశాలమైన పార్కింగ్ స్థలాలు, ఎస్కలేటర్లు, ఎలివేటర్లు వంటి ఆధునిక వసతులు ప్రయాణికులకు అంతర్జాతీయ స్థాయి అనుభూతిని అందిస్తాయని తెలిపారు. ఎయిర్‌పోర్ట్ నమూనాను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విశాఖ రైల్వే జోన్‌తో పాటు భోగాపురం ఎయిర్‌పోర్టు ద్వారా కేంద్ర సహకారంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధికి పెద్దపీట వేసిందని మంత్రి తెలిపారు. ఈ విమానాశ్రయం వల్ల ఈ ప్రాంతానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు, పెట్టుబడులు తరలివస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యాటకం, విమానయాన, పారిశ్రామిక రంగాలలో విపరీతమైన అవకాశాలు పెరుగుతాయని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర భవిష్యత్తును మార్చే గేమ్ చేంజర్ ఈ ఎయిర్ పోర్ట్ అని చెబుతూ.. విశాఖ ఎకనామిక్ రీజియన్‌లో ఇది కీలక భూమిక పోషిస్తూ, ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ ఇమేజ్ తీసుకొస్తుందని మంత్రి దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని.. అందుకు అనుగుణంగానే ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రధాని పర్యటన సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న 'థింసా' నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని వెల్లడించారు. ఆగస్టు 1న జరగనున్న ఈ చారిత్రాత్మక ఘట్టంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

## ఆగస్టు 18వ తేదీన ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళన




**ఏలూరు, జూలై 30 (నినాదం):** కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధా నాలను నిరసిస్తూ ఆగస్టు 18వ తేదీన ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలలో ఏలూరు జిల్లాలో పెద్ద ఎత్తున ఉద్యోగులు, కార్మికులు పాల్గొనాలని ఏ ఐ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. సోమ సుందర్ పిలుపునిచ్చారు. గురువారం నాడు స్థానిక స్ఫూర్తి భవనంలో ఏఐటియుసి ఏలూరు జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు తొర్లపాటి బాబు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డి. సోమ సుందర్ మాట్లాడుతూ ఏ ఐ టి యు సి రాష్ట్ర సమితి నిర్ణయాలను వివరిస్తూ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక మరియు ప్రైవేటీకరణ విధానాలను దుయ్యబట్టారు. 105 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏఐటియుసి సాధించిన 44 కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు కార్మిక కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి అమలు చేయుటకు పూనుకున్నదని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10 న దేశవ్యాప్తంగా తలపెట్టిన సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన ఆందోళన కార్యక్రమాలలో ఏఐటీయూసీ అనుబంధ ఉద్యోగ, కార్మిక సంఘాలు పాల్గొనాలని ఆయన కోరారు. ఏలూరు జిల్లాలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై ఏఐటియుసి జిల్లా నాయకత్వం క్రియాశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని సోమ సుందర్ పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ ని సంస్థాగతంగా నిర్మాణం చేపట్టుటకు కృషి చేయాల న్నారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ జిల్లాలో ఏఐటీయూసీ నిర్మాణా నికి, దాని కార్యక్రమాలకి పార్టీ పరంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఏఐటీయూసీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ డాంగే మాట్లాడుతూ జిల్లాలో గత మూడు మాసాలుగా ఏఐటీయూసీ మరియు అనుబంధ ఉద్యోగ కార్మిక సంఘాలు నిర్వహించిన ఆందోళన, పోరాట కార్య క్రమాలను వివరించారు. సమావేశంలో ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు బండి వెంకటేశ్వర రావు, పుప్పాల కన్నబాబు, ఏ అప్పలరాజు, డి లక్ష్మణ మూర్తి, కరటం సీతామహాలక్ష్మి, మర్రి రాంబాబు తదితరులు మాట్లాడారు.

## మహిళల, పిల్లల అక్రమ రవాణా నిరోధానికి కృషి

**వెట్టిచాకిరి నిర్మూలనకు సమష్టి కృషి అవసరం**
**కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపు**



**విజయవాడ, జూలై 30 (నినాదం):** మహిళలు, చిన్నారుల అక్రమ రవాణాను సమూలంగా అరికట్టాల ంటే సమాజంలోని ప్రతి ఒక్కరిలో అవగాహన, అప్రమత్తత పెరగడం అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరిం చుకుని గురువారం విజయవాడ కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ 'మానవ అక్రమ రవాణా నిరోధక గోడపత్రిక'ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం నిర్వహణ వెనుక ప్రధాన ఉద్దేశ్యం ప్రజల్లో అవగాహన పెంపొందించడమేనని తెలిపారు. మహిళలు, పిల్లల అక్రమ రవాణాపై సమాజంలో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల్లో అవగాహన పెంపొందితే వారు తమ కుటుంబ సభ్యులతో పాటు సమాజాన్ని కూడా రక్షించగలరని కలెక్టర్ పేర్కొన్నారు. యువతలో బాధ్యతాయుతమైన ఆలోచన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాలను ఉపయోగించి యువతను మోసగించే ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు, విద్య, మంచి అవకాశాల పేరుతో మోసగాళ్లు వల వేస్తున్నందున యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందినప్పటికీ మానవ అక్రమ రవాణా, లైంగిక దోపిడీ, వెట్టిచాకిరి, బాలల అక్రమ రవాణా, బలవంతపు భిక్షాటన, బలవంతపు వివాహాలు, అవయవాల అక్రమ విక్రయాలు వంటి దారుణాలు ఇప్పటికీ కొనసాగుతుండటం ఆందోళనకరమని కలెక్టర్ పేర్కొన్నారు. వీటిపై సమాజమంతా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అవగాహన లోపం కారణంగానే మహిళలు, చిన్నారులు మోసపోతున్నారని కలెక్టర్ తెలిపారు. ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేయడం, సామాజిక మాధ్యమాల ద్వారా మోసాలకు పాల్పడడం వంటి ఘటనల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చిన్నారులు, మహిళలు, అనాథలు, చదువు మధ్యలో మానేసిన పిల్లలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారు మానవ అక్రమ రవాణాకు ఎక్కువగా బలవుతున్నారని తెలిపారు. గ్రామ, వార్డు స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఈ నేరాలను అరికట్ట వచ్చని చెప్పారు. సందేహాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. మానవ అక్రమ రవాణా, బాలల రక్షణ, లైంగిక నేరాల నియంత్రణకు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), పోక్సో చట్టంతో పాటు ఇతర చట్టాల్లో కఠినమైన శిక్షలు ఉన్నాయని తెలిపారు. 18 సంవత్సరాల లోపు పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చిన్నారులకు సంబంధించిన అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని సూచించారు.


"ఫారం నెం. INC-26"
(కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30 అనుసరిస్తూ)
కంపెనీల రిజిస్టర్డ్ ఆఫీస్‌ను ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి మార్చడానికి వార్తాపత్రికలో ప్రచురించవలసిన ప్రకటన
రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్ వారి సమక్షంలో
కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) మరియు కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 లోని రూల్ 30 లోని సబ్ రూల్ (5) క్లాజ్ (ఎ) విషయంలో
మరియు
సింటల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో
("దరఖాస్తుదారు కంపెనీ")
రిజిస్టర్డ్ ఆఫీస్: 8-2-293/82/ఎల్/231-ఎ/బి, శ్రీ వెంకటేశ్వర కాలనీ, ఎంఎల్ఏ కాలనీ, రోడ్ నెం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500034.
...దరఖాస్తుదారు
ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా కంపెనీ వారు కంపెనీల చట్టము, 2013లోని సెక్షన్ 13 క్రింద **26 జూన్, 2026 న సా. 04.00 గం॥లకు** జరిగిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో జారీ చేసిన ప్రత్యేక తీర్మానముతో ఆమోదించి మరియు ఖరారు చేసిన కంపెనీ యొక్క మెమొరాండం ఆఫ్ అసోసియేషన్‌లోని మార్పులను కోరుతూ ఖరారు కొరకు కేంద్ర ప్రభుత్వం, రీజనల్ డైరెక్టర్, సౌత్-ఈస్ట్ రీజియన్, హైదరాబాద్ వారికి దరఖాస్తు చేసుకొనుటకు ప్రతిపాదించి, కంపెనీ యొక్క **రిజిస్టర్డ్ కార్యాయలమును "తెలంగాణ రాష్ట్రం నుండి తమిళనాడు రాష్ట్రము"నకు మార్చుటకు ప్రతిపాదించినారు.**
ఇందుకు సంబంధించి కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయ మార్పు ప్రతిపాదనపై ప్రభావితమగు ఆసక్తి గల వ్యక్తులు ఎవరైన ఉన్నచో వారి అభ్యంతరములను లేదా కారణములను అతను/ఆమె యొక్క అభ్యంతరములతో అతను/ఆమె యొక్క వ్యతిరేకతకు గల సరియైన కారణములను అఫిడవిట్ ద్వారా పొందుపరుస్తూ **ఇన్వెస్టర్ కంప్లైంట్ ఫారం దాఖలు చేయడం ద్వారా ఎంసిఎ-21 పోర్టల్ (www.mca.gov.in)లో** ఇవ్వవచ్చును లేదా ఇవ్వడానికి గల కారణము తెలియజేయవచ్చును లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా రీజనల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రా॥, హయత్‌నగర్ మం॥, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి **పద్నాలుగు రోజులలోగా** తెలుపుతూ మరియు ఒక కాపీని దరఖాస్తుదారు కంపెనీ యొక్క క్రింద తెలిపిన రిజిస్టర్డ్ కార్యాలయమునకు కూడా పంపవలెను.
**8-2-293/82/ఎల్/231-ఎ/బి, శ్రీ వెంకటేశ్వర కాలనీ, ఎంఎల్ఏ కాలనీ, రోడ్ నెం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500034.**
దరఖాస్తుదారు తరపున మరియు కొరకు
సింటల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున
సం/-
మురళి కృష్ణ కాఖండ్కి
డైరెక్టర్
DIN: 07110854
తేది: 31.07.2026
ప్రదేశం: హైదరాబాద్


## సిదిరితో జగన్ ములాఖత్ రద్దు

**సాయంత్రం 5 తరవాత జైలు వద్దకు జగన్**
**నిబంధనల మేరకు ములాఖత్ కుదరదని తేల్చిన సిబ్బంది**



**శ్రీకాకుళం, జూలై 30 (నినాదం):** వైసీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుతో వైఎస్ జగన్ ములాఖత్‌కు జైలు అధికారులు అనుమతి నిరాకరించారు. నిర్ణయించిన సమయం ముగిసిన తర్వాత జైలు వద్దకు చేరుకోవడంతో, జైలు నిబంధనల ప్రకారం అధికారులు అనుమతి ఇవ్వలేదు. సాయంత్రం 5 గంటల తర్వాత సీదిరి అప్పలరాజును కలిసేందుకు వైసీపీ నేతలు అనుమతి కోరారు. ఈ విషయంపై జైలర్.. ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరపగా, జైలు నిబంధనల ప్రకారమే వ్యవహరించాలని అధికారులు స్పష్టం చేశారు. సాయంత్రం 5 గంటలలోపే ములాఖత్‌కు అనుమతి ఉంటుందని తెలిపారు. దీంతో జగన్ అప్పలరాజు ములాఖత్‌కు అనుమతి లభించలేదు. ఇకచేసేది లేక జైలు వద్ద అప్పలరాజు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు. అంతకుముందు విశ్వాఖ చేరుకున్న జగన్ అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీకాకుళం చేరుకున్నారు. ప్రస్తుతం అంపోలు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును ఆయన జైలులో ములాఖత్ ద్వారా పరామర్శించాలనుకున్నారు. ఎన్నికల అనంతరం జగన్ శ్రీకాకుళం జిల్లాకు రావడం ఇదే తొలిసారి కావడంతో వైసీపీ శ్రేణులు ఈ పర్యటనకు ప్రాధాన్యం ఇచ్చాయి. సీదిరి అప్పలరాజు కుమారుడు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటనలో, కుమారుడిని కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై పోలీసులు అప్పలరాజును అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆయన శ్రీకాకుళం జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో జగన్ ఆయనను పరామర్శించడానికి ఇక్కడికి చేరుకున్నారు. భోగాపురం, పూసపాటిరేగ, పైడి భీమవరం, రణస్థలం, ఎచ్చెర్ల మీదుగా అం పోలు జిల్లా జైలుకు చేరుకుని మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు అప్పలరాజుతో ములాఖత్ నిర్వహించాలనుకున్నారు. అయితే, వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో ఆంక్షలు విధించారు పోలీసులు.. జైలు వద్ద ములాఖత్‌కు మాత్రమే పోలీసులు అనుమతి ఇచ్చారు. ర్యాలీలు, భారీ జనసమీకరణకు అనుమతి లేదని శ్రీకాకుళం పోలీసులు స్పష్టం చేశారు. గతంలో క్రౌడ్ గ్యాదరింగ్‌ల సమయంలో చోటుచేసుకున్న ఘటనలు, ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన, శాంతిభద్రతల అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకు న్నట్లు ప్రకటించారు.. అయినా జగన్ సమయానికి అక్కడికి చేరుకోలేక పోయారు.

# నిర్దేశించిన లక్ష్యాలను పోటీతత్వంతో పనిచేసి లక్ష్యాలను అధిగమించాలి

**అలసత్వం, నిర్లక్ష్యం వహించే అధికారులకు శాఖా పరమైన చర్యలు తప్పవు: కలెక్టరు కె.వెట్రిసెల్వి**



**ఏలూరు, జూలై 30 (నినాదం):** జిల్లా కలెక్టరేటు గోదావరీ సమావేశ మందిరంలో గురువారం రెవిన్యూ పరమైన పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్లు, లావాదేవీలు మరియు సవరణలు కోసం మ్యూటేషన్, పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ, అర్హులు అందరికీ గృహాలు, ఐవిఆర్ఎస్ ఫోనుకాల్స్, ఆర్ వోఆర్ కేసులు, 22 (ఏ) కేసులు, కోర్టుకేసులు, డిజిటలైజేషన్ రెవెన్యూ ఇన్వెంటరీ, వరద మరియు విపత్తునిర్వహణ తదితర 14 అంశాలుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె. వెట్రిసెల్వి అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం. జె. అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి. హెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి యం. శ్రీదేవి లు పాల్గొన్నారు. ఒక్కొక్క అంశం మీద మండలాలు వారీగా సమీక్షించి, నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు కలిసికట్టుగా పనిచేసి లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు. లక్ష్యాలులో వెనుకబడిన అధికారులకు చర్యలు తప్పవని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు కలిసికట్టుగా పనిచేసి లక్ష్యాలు అధిగమించాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌరసేవలు అందించుటలో మనస్సుపెట్టి పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. అలసత్వం, నిర్లక్ష్యం వహించే అధికారులకు చర్యలు తప్పవని హెచ్చరించారు. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్లు అర్జీలు శాశ్వత పరిష్కారం చూపాలి అన్నారు. కొందరు అధికారులు మాశాఖకు సంబంధించింది కాదని, కాలయాపన చేస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. వివాదాలకు తావులేకుండా పట్టాదారు పాసుపుస్తకాలు రూపొందించాలని, అర్హులు అయిన వారందరికీ అందజేయ్యాలని అన్నారు. పౌరసేవలో ఎక్కడ కూడా ఒక్కఫిర్యాదు రాకుండా ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహాలు మంజూరు చెయ్యాలని, నిర్మాణంలో ఉన్న గృహాలను వేగవంతం చేసి లబ్ధిదారులతో గృహప్రవే శాలు చేయించాలని అన్నారు. కొన్ని శాఖలు పనితీరుపై ఐవీఆర్ఎస్ రిపోర్టులు వివరిస్తూ, అసహనం వ్యక్తం చేస్తూ పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని అన్నారు. కోర్టుకేసులు పురోగతిపై ఎప్పటికప్పుడు పరిశీలన చేసుకోవాలని, కాలయాపనలు చేస్తే ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. గత అనుభవాలను జోడిస్తూ వరదలుపై ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలాలు వారీగా ప్రత్యేక అధికారులను నియమిస్తూ, కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం చెయ్యాలని అన్నారు. ప్రతి అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని, సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచెయ్యాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పెండింగులో ఉన్న ధరఖాస్తులు, ఫిర్యాదులు, కేసులను వేగంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, రెవెన్యూ సేవలు అందించుటలో పారదర్శకత, జవాబు దారీతనంతో పనిచెయ్యాలని సూచించారు. ఈ సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎల్. దేవకీదేవి, ఆర్డీవోలు కె. లక్ష్మీప్రసన్న, యం. వి. రమణ, సంబంధిత జిల్లా అధికారులు, తహాశీల్దార్లు, డిప్యూటీ తహాశీల్దార్లు, మండల సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వాయుకాలుష్య నియంత్రణకు

# పక్కాచర్యలు చేపట్టాలి

### కలెక్టరు కె.వెట్రిసెల్వి



**ఏలూరు, జూలై 30 (నినాదం):** ఏలూరు నగరంలో వాయు కాలుష్య నియంత్రణ కు పటిష్టమైన ప్రణాళిక అమలుచేసి, లక్ష్యాలను అధిగమించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టరు కె. వెట్రిసెల్వి ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేటు గౌతమీ సమావేశమందిరంలో కాలుష్య నియంత్రణా మండలి, నగరపాలక సంస్థ, రవాణా, పోలీసు, అటవీ, పరిశ్రమలు, సంబంధిత అధికారులతో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్ సి ఏపి) జిల్లా స్థాయి అమలు కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు కె. వెట్రిసెల్వి అధ్యక్షతన నిర్వహించారు. కేంద్రప్రభుత్వం (ఎన్ సి ఏపి) 2024-25, 2025-26 నిధులతో చేపట్టిన పనులు, చేపట్టబోయే పనులు పై సమీక్షించి, మిగిలిన పనులు త్వరగా పూర్తిచెయ్యాలని నగరపాలక సంస్థ, పోలీసు శాఖలు అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు నగరవాసులకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. నగర ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించేందుకు అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అందుకు అనుగుణం గా చర్యలు చేపట్టాలని అన్నారు. చెత్తకుప్పలు లేకుండా నగరాన్ని పరిశుభ్రంగా ఉండేలా, పొడి, తడి చెత్త వేరువేరుగా ఇచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మొక్కలునాటి సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. చెత్తను, వ్యర్థపదార్థాలను తగలబెట్టకుండా పక్కాచర్యలు చేపట్టాలని అన్నారు. నగరంతో పాటు రూరల్ ప్రాంతాల్లో గల ప్రైవేటు బంకులను తనిఖీచేసి పెట్రోల్, డిజిల్ నాణ్యతను పరీక్షించాలని, నాణ్యత లోపిస్తే సీజ్ చేసి, పోలీసు కేసులు పెట్టాలని అన్నారు. నగరపాలక సంస్థలో గ్రీన్ వాహనాలు ఏర్పాటు చెయ్యాలని, అదేవిధంగా బ్యాటరీ వాహనాలు, తక్కువ దూరంలో సైకిల్ మీద ప్రయాణించేలా ప్రజలకు రవాణా శాఖ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. గాలిలో దుమ్ము, ధూళి శాతాన్ని మిషన్ ద్వారా ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి, అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. అటువంటి కేసులు పట్ల క్షేత్రస్థాయిలో పరిశీలన చేసుకుని, అప్రమత్తంగా ఉండాలన్నారు.

# జిల్లాలో పెద్దపులి సంచారం తీవ్ర కలకలం

**కొయ్యలగూడెం సమీపంలో సంచరిస్తున్నట్లు గుర్తింపు**

**రాజమండ్రి, జూలై 30 (నినాదం):** జిల్లాలో పెద్దపులి సంచారం తీవ్ర కలకలం రేపింది. దీంతో ఏజెన్సీ ప్రాంతంలో అటవీశాఖ అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. పెద్దపులి తూర్పు గోదావరి నుంచి ఏలూరు జిల్లా ఏజెన్సీ ప్రాంతానికి చేరుకోవడంతో అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. గత కొన్ని రోజులుగా తూర్పు గోదావరి జిల్లా దేవరాపల్లి, గోపాలపురం మండలాల్లో అలజడి సృష్టించిన పెద్దపులి.. కొయ్యలగూడెం మండలం మంగపతిదేవిపేట సమీపంలోని అటవీ ప్రాంతంతో సంచరిస్తోంది. ట్రాకర్ ద్వారా పులి కదలికలను గుర్తించిన అటవీశాఖ అధికారులు బుధవారం అర్ధరాత్రి నుంచే గ్రామస్థులను అప్రమత్తం చేశారు. ఉదయం పొలాలకు వెళ్లిన రైతులు పులి పాద ముద్రలను రెండు ఆవులపై దాడి చేసి చంపినట్లు గుర్తించారు. అధికారులు అక్కడే ఉండి పులి కదలికలపై ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. గోపాలపురం మండలం నుంచి కొయ్యలగూడెం మండలం పరిధిలోని మంగపతిదేవిపేట, మెత్తప్పగూడెం అటవీ ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. రేడియో కాలర్ సిగ్నల్స్ ఆధారంగా పులి కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్న అధికారులు, దాని జాడ కోసం ప్రత్యేక బృందాలతో అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. రేడియో కాలర్ సిగ్నల్ ప్రకారం.. పులి కేవలం 100 మీటర్ల పరిధిలోనే ఉన్నట్లు గుర్తించినప్పటికీ, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. వర్షం తగ్గిన వెంటనే పులి సంచారాన్ని మరింత స్పష్టంగా ట్రాక్ చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. పులి సంచారం నేపథ్యంలో ఏజెన్సీ పరిసర గ్రామాల ప్రజలను అటవీ శాఖ అప్రమత్తం చేసింది. ప్రజలు ఒంటరిగా అటవీ ప్రాంతాల్లోకి వెళ్లవద్దని, ముఖ్యంగా రాత్రి వేళల్లో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పొలాల్లో ఉన్న పశువులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, పులి కనిపించినా లేదా దాని అడుగుజాడలు గుర్తించినా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

## మద్యం మత్తులో యువకుడి కారు బీభత్సం

**ప్రజల మీదకు దూసుకెళ్లడంతో పలువురికి గాయాలు**

**పల్నాడు, జూలై 30 (నినాదం):** చిలకలూరిపేటలో మద్యం మత్తులో ఓ యువకుడు కారుతో బీభత్సం సృష్టించాడు. గడియారం స్తంభం సెంటర్ నుంచి కళామందిర్ సెంటర్ వరకు అతివేగంగా కారు నడుపుతూ రోడ్డుపై వెళ్తున్న ద్విచక్ర వాహనాలు, పాదచారులను ఢీకొడుతూ వెళ్లాడు. దీంతో ప్రజలు భయాందోళనతో పరుగులు తీశారు. ఈ ఘటనలో గాయపడిన క్షతగాత్రులను చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. కారు నడిపిన యువకుడిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

# ప్రతిపక్షంగా కాంగ్రెస్ విఫలం!

సంపాదకీయం

ఈ దేశ దౌర్భాగ్యం ఏమంటే అసమర్థ కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండడం. అధికారంలో ఉంటే అవి నీతికి పాల్పడడం, కుంభకోణాలను చేయడం, పాలనను గాలికి వదిలి వేయడం చూశాం. పదేళ్ల య పిఎ పాలనలో మన్మోహన్ సింగ్‌ను ముందుకు పెట్టి ఎన్ని అరాచకాలు చేశారో చెప్పలేం. అలాగే ప్రతిపక్షంలో గత పదేళ్లుగా నిర్మాణాత్మక పాత్ర పోషించడంలోనూ విఫలం అవుతూ వస్తోంది. నిజానికి ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షానిదే బలమైన పాత్ర అని చెప్పాలి. దీనిని గుర్తించి నడచుకోవడంలో కూడా కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యింది. అధికార ఎన్‌డిఎ తప్పుడు పనులు చేస్తుంటే నిలదీయడం లేదు. ఆశ్రిత పక్షపాతం చూపితే నిలదీయడం లేదు. ప్రజల్లో చైతన్యం తెచ్చే కార్యక్రమాలు చేయడం లేదు. ఎందుకంటే ఆశ్రితపక్షపాతం, బంధుప్రీతి, కుటుంబ పాలన కాంగ్రెస్‌లో నరనరాన జీర్ణించుకుపోయింది. ఇంట్లో ఉన్న ముగ్గురు వ్యక్తులు పార్లమెంట్‌లోనే ఉన్నారు. కుటుంబ పాలనకు ఇదే నిదర్శనం. ఇకపోతే పార్లమెంట్ సమావేశాల్లో కూడా బలంగా ప్రజల వాణిని విన్పించడం లేదు. కాక్రోచ్ పార్టీకి వస్తున్న ఆదరణను తమ ఖాతాలో వేసుకునేందుకు ఎత్తులు వేస్తున్నారు. వారి ఉద్యమాన్ని హైజాక్ చేసి లబ్ధి పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. ఈ క్రమంలో వారుచేస్తున్న ఆందోళనలు ఎబ్బెట్టుగా ఉన్నాయి. తాజాగా పార్లమెంట్ లోపలా బయటా విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు ఎవరు ఆదేశించారో చెప్పాలన్న డిమాండ్ చేస్తున్నారు. పార్లమెంట్ బయట ప్లకార్డులు పట్టుకుని ఆందోళనకు దిగారు. అందరూ గతంలో పాలన చేసిన వారే. కాంగ్రెస్, సమాజ్‌వాదీ, తృణమÖల్ అంతా పాలకులుగా ఉండివచ్చిన వారే. లాఠీ ఛార్జ్ చేయమని హోంమంత్రి ఆదేశిస్తారా అన్నది కూడా తెలియని వారు మన పాలనా వ్యవస్థలో ఉండడం దౌర్భాగ్యం. పోలీస్ మాన్యువల్ కూడా తెలియకుండా రాహుల్, ప్రియాంక, అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతున్నారు. లా అండ్ ఆర్డర్ కంట్రోల్ తప్పితే పోలీసులే నిర్ణయం తీసుకుని లాఠీఛార్జ్ చేస్తారు. నిషేధిత పార్లమెంట్ పరిసరాల్లో, ప్రధాని నివాసం వద్ద ఎలాంటి ఆందోళనలు జరిగినా తప్పకుండా కంట్రోల్ చేస్తారు. ఇదికూడా తెలియ నట్లుగా ప్లకార్డులు పట్టుకుని లాఠీఛార్జ్‌కు ఎవరు ఆదేశాలిచ్చారో చెప్పాలని నినాదాలు చేయడం సిగ్గుచేటు. ఇది కేవలం రాజకీయంగా చేస్తున్న ఆందోళన తప్ప ఇందులో చిత్తశుద్ధి లేదని వారికి కూడా తెలుసు. అసలు కాంగ్రెస్ నిర్మాణాత్మకంగా వ్యవహరించి ఉంటే ఇవాళ విద్యార్థులు రోడ్డుకెక్కాల్సిన అవసరం వచ్చి ఉండేది కాదు. జూన్ 6న సీజేపీ ఏర్పడడంపై వచ్చిన ప్రతిస్పందన చూసిన తర్వాతగానీ కాంగ్రెస్ గళం విప్పలేదు. మే మొదటి వారంలో పేపర్ లీక్ జరిగి, మే 12న పరీక్ష రద్దయిన తర్వాత కాంగ్రెస్ తీవ్రంగా ప్రతిస్పందించి ప్రభుత్వాన్ని జవాబుదారీ చేసేందుకు చేయాల్సినన్ని ప్రయత్నాలు చేయలేదు. జూన్ 17న రాజస్థాన్‌లోని కోటాలో 'ఛాత్రోంకి గుంజ' పేరిట విద్యార్థుల ర్యాలీని నిర్వహించిన రాహుల్‌గాంధీ ఆ తర్వాత 23 రోజుల పాటు అదృశ్యమై జర్మనీలో కాలక్షేపం చేశారు. సీజేపీ వ్యవస్థాపకుడు ఢిల్లీలో ప్రవేశించి తమ ఆందోళన తీవ్రతరం చేసిన తర్వాత, పార్లమెంటు సమావేశాలు మరో మÖడు రోజుల్లో జరుగుతా యనగా రాహుల్‌లో కలవరం కలిగింది. అందుకే అమాంతంగా లేచి ప్రధాని నివాసం ముందు ధర్నాకు దిగారు. రాజకీయాల్లో నిరంతరత్వం, నిత్య క్రియాశీలత్వం లేకపోతే పరిస్థితి మరొకరి చేతుల్లోకి వెళుతుందన్న విషయం రుజువైంది. మునుపటిలాగా నాటకీయంగా ధర్నాలు చేయడం, అరెస్టు కావడం వల్ల ప్రజల సానుభూతి లభించదని కాంగ్రెస్ గ్రహించాలి. 2014 నుంచీ పార్లమెంట్‌ను కాంగ్రెస్ స్తంభింపజేయడం, నిరసన ప్రదర్శనలు నిర్వహించడం వంటివి చేస్తూనే ఉన్నది. అందంతా కేవలం నాకీయ రాజకీయ ప్రయోజనం కోరి చేస్తున్నవే. కేవలం నెలరోజుల నిరసనతో కాక్రోచ్ పార్టీ ప్రభుత్వాన్ని దిగివచ్చేలా చేయగలిగింది. అటువంటి నైతిక సౌ్ధర్యం కాంగ్రెస్, ప్రతిపక్షాలకు ఎందుకు లేకుండా పోయిందన్నదే ప్రశ్న. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడానికే కాదు, పరీక్షల్లో అక్రమాలను నిరోధించేం దుకు ప్రభుత్వం ఆగమేఘాలపై బిల్లు తేవడానికి, ప్రధానమంత్రి రాత్రి పొద్దుపోయిన తర్వాత ఈ బిల్లు గురించి ప్రకటించడానికి సిజెపి ఉద్యమమే కారణం. నెల రోజులకు పైగా శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేస్తూ పరీక్షా పత్రాల లీక్‌కు విద్యామంత్రి నైతిక బాధ్యత వహించాలని కోరిన యువతీ యువకులతో దేశవ్యాప్తంగా ఎంతోమంది కనెక్టయ్యారు. నిజానికి ప్రతి ఉద్యమంలోనూ ఎంతో కొంత హింసాకాండ, విధ్వంసం జరుగుతూనే ఉన్నది. చాలాసార్లు పోలీసుల దమనకాండ అణచితేకు పోలీసులు లాఠీఛార్జ్ షరామమాలే. అంతమాత్రాన మొత్తం ఉద్యమానికి విశ్వసనీయత లేకుండాపోదు. అయితే ప్రతిపక్షంగా కాంగ్రెస్ విఫలం అవుతూనే ఉంది. ఇప్పుడు రాహుల్ వారిని భుజాన వేసుకుని ఊరేగే ప్రయత్నం చేస్తున్నారు. దీనిని ప్రజలు గమనిస్తున్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడాన్ని అవమానంగా భావించనక్కర్లేదు. జరిగిన పరిణామాల్ని ఆత్మావలోకనం చేసుకుని తగిన చర్యలు తీసుకునేందుకు లభించిన అవకాశంగా భావించాలి. కాంగ్రెస్ ఇప్పటికైనా నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించాలి. లేకుంటే కాంగ్రెస్ ప్రతిపక్ష స్థానం కూడా కోల్పోతుంది.

# జనగణమన'తో సమానంగా వందేమాతరం




**లోక్‌సభ ఆమోదంతో చారిత్రక వ్యత్యాసానికి తెర వందేమాతరం సవరణ బిల్లు – జాతీయ గౌరవ పరిర క్షణలో చారిత్రక ఘట్టం**

భారత రాజకీయాల్లో, రాజ్యాంగ పరిపాలనా వ్యవస్థలో మరియు జాతీయ చిహ్నాల గౌరవ పరిరక్షణ దిశగా సాగుతున్న పయనంలో లోక్‌సభలో 'వందేమాతరం బిల్లు' మూజువాణి ఓటుతో ఆమోదం పొందడం ఒక అత్యంత ప్రధా నమైన, మైలురాయి లాంటి పరిణామంగా నిలిచింది. ఇప్పటికే పార్లమెంటు ఎగువ సభ అయిన రాజ్యసభ ఆమోదముద్ర వేసిన ఈ బిల్లుకు, దిగువ సభ అయిన లోక్‌సభ కూడా ఆమోదం తెలపడంతో పార్లమెంటరీ శాసన ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. భారత గణతంత్ర అధిపతి అయిన రాష్ట్రపతి తుది ఆమోదం అనంతరం ఇది అధికారిక చట్టంగా అమల్లోకి రానుంది. ప్రధానంగా 1971 నాటి "ప్రివెన్షన్ ఆఫ్ ఇన్‌సల్ట్స్ టు నేషనల్ హానర్ యాక్ట్" (జాతీయ గౌరవ నిరోధక చట్టం) కు సవరణలు చేస్తూ ఈ నూతన బిల్లును ప్రవేశపెట్టారు. ఇప్పటి వరకు కేవలం జాతీయ పతాకం, భారత రాజ్యాంగం, జాతీయ గీతమైన "జనగణమన"లకు మాత్రమే పరిమితమైన చట్టబద్ధమైన రక్షణను, శిక్షార్హమైన అధికార పరిధిని ఇకపై జాతీయ గేయమైన "వందేమాతరం"కు కూడా సమాన స్థాయిలో విస్తరించడమే ఈ సవరణ ప్రధాన ఉద్దేశ్యం.

భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో "వందే మాతరం" గేయానికి మరియు ఆ నినాదానికి అపూర్వమైన, అమూల్యమైన స్థానం ఉందనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఆధునిక బెంగాలీ సాహిత్య దిగ్గజం బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ 1875 డిసెంబరు 7న ఈ అమృత గీతాన్ని సంస్కృత, బెంగాలీ భాషల మేళవింపుగా రచించారు. ఆ తర్వాత 1882లో వెలువడిన ఆయన ప్రసిద్ధ నవల "ఆనందమఠం"లో ఈ గేయాన్ని చేర్చడం జరిగింది. 1896లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సదస్సులో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ గేయాన్ని స్వయంగా ఆలాపన చేయడంతో ఇది దేశ వ్యాప్తంగా సరికొత్త చైతన్యాన్ని రగిలించింది. ఆ తదనంతర కాలంలో విదేశీ పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వదేశీ ఉద్యమం (1905), క్విట్ ఇండియా ఉద్యమాలతో పాటు వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులను ఉరికంభం ఎక్కే సమయంలో సైతం ఉత్తేజపరిచిన ఏకైక మంత్రం "వందేమాతరం". జాతీయతా భావాన్ని అమితంగా పురికొల్పిన ఈ గేయం బ్రిటిష్ పాలకుల గుండెల్లో నిద్రపోయింది.

స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం, 1950 జనవరి 24న రాజ్యాంగ సభ ముగింపు సమావేశంలో నాటి రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఒక చారిత్రాత్మక ప్రకటన చేశారు. రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన "జనగణమన"ను భారతదేశ అధికారిక "జాతీయ గీతం" (National Anthem) గాను, స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిన "వందేమాతరం" తొలి రెండు చరణాలను "జాతీయ గేయం" (National Song) గాను గుర్తించారు. అంతేకాక జాతీయ గీతంతో పాటు జాతీయ గేయమైన వందేమాతరానికి కూడా సమానమైన రాజ్య గౌరవం, హోదా ఉంటాయని స్పష్టం చేశారు. అయితే, ఆ తర్వాతి కాలంలో శాసనవ్యవస్థ రూపకల్పనలో ఒక చిన్న వ్యత్యాసం చోటుచేసుకుంది. 1971లో తీసుకొచ్చిన "జాతీయ గౌరవ నిరోధక చట్టం" ప్రకారం జాతీయ పతాకాన్ని అవమానించడం, రాజ్యాంగాన్ని ధిక్కరించడం లేదా జాతీయ గీతమైన "జనగణమన" ఆలాపనను ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం, భంగం కలిగించడం శిక్షార్హమైన నేరాలుగా నిర్దేశించబడ్డాయి. కానీ, వందేమాతరానికి అదే స్థాయిలో చట్టబద్ధమైన రక్షణ యంత్రాంగం లేకపోవడంతో అనేక సందర్భాల్లో న్యాయపరమైన సంక్లిష్టతలు తలెత్తాయి. ఈ వ్యత్యాసాన్ని, చట్టపరమైన అంతరాన్ని శాశ్వతంగా తొలగిస్తూ, రాజ్యాంగ సభ మూల ఆశయాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఈ సవరణను రూపుదిద్దింది.

ఈ నూతన సవరణ చట్టం పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చిన తర్వాత, వందేమాతరం ఆలాపనను ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం, గానం జరుగుతున్న అధికారిక లేదా సభాపూర్వక కార్యక్రమాలకు భంగం కలిగించడం, లేదా జాతీయ గేయాన్ని ప్రసిద్ధ ప్లాట్‌ఫారమ్‌లలో అవమానించేలా ప్రవర్తించడం చట్టరీత్యా తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. ప్రస్తుతం జాతీయ గీతానికి ఉన్న విధివిధానాలు, శిక్షలే వందేమాతరానికి కూడా వర్తిస్తాయి. మొదటిసారి ఈ నేరానికి పాల్పడిన వ్యక్తికి మూడేళ్ల వరకు జైలు శిక్ష లేదా భారీ జరిమానా లేదా రెండూ విధించేందుకు చట్టంలో స్పష్టమైన నిబంధనలు చేర్చారు. ఒకవేళ ఇదే నేరాన్ని పునరావృతం చేస్తే, మరింత కఠినమైన శిక్షలు మరియు నాన్-బెయిలబుల్ ప్రక్రియలు అమలవుతాయి. భారత రాజ్యాంగంలోని 51(ఎ) అధికరణం కింద పేర్కొన్న మౌలిక విధులలో ప్రతీ పౌరుడు జాతీయ చిహ్నాలను, గీతాలను గౌరవించాలని ఉటంకించిన అంశానికి ఈ చట్టం ఒక బలమైన న్యాయపరమైన రక్షణ కవచంగా మారుతుంది.

పార్లమెంటరీ చర్చల సమయంలో అధికార పక్షం ఈ బిల్లును సమర్థిస్తూ, ఇది కేవలం ఒక సాధారణ చట్ట సవరణ మాత్రమే కాదని, దేశ సమైక్యతను, అఖండతను, జాతీయ ప్రతీకల గౌరవాన్ని మరింత బలోపేతం చేసే అత్యున్నత చర్య అని నొక్కిచెప్పింది. లక్షలాది మంది వీరులు ప్రాణత్యాగాలు చేసి సంపాదించిన స్వాతంత్ర్యానికి ఊపిరిగా నిలిచిన గేయానికి చట్టభద్రత కల్పించడం భావితరాలకు ఇచ్చే గొప్ప నివాళి అని వాదించింది. మరోవైపు, ప్రతిపక్షాలకు చెందిన కొన్ని వర్గాలు ఈ బిల్లు అమలులో భావ ప్రకటనా స్వేచ్ఛకు, పౌరుల ప్రాథమిక హక్కులకు విఘాతం కలగకుండా చూడాలని, ఇది నిర్బంధ దేశభక్తిగా మారకూడదని తమ సందేహాలను లేవనెత్తాయి. వాడీవేడిగా సాగిన చర్చల నడుమ, ప్రతిపక్షాల నిరసనలు మరియు వాకౌట్ల మధ్య చివరికి ప్రజాప్రతినిధుల సభ మూజువాణి ఓటు ద్వారా ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించింది.

న్యాయ కోవిదులు, రాజ్యాంగ నిపుణుల విశ్లేషణల ప్రకారం, ఈ చట్ట అమలులో అత్యంత విచక్షణ మరియు సమతుల్యత అవసరం. ఒకవైపు జాతీయ చిహ్నాలకు గౌరవం కల్పించడం ప్రతి పౌరుడి బాధ్యత అయినప్పటికీ, అనుకోకుండా జరిగే పొరపాట్లకు, ఉద్దేశపూర్వకంగా చేసే అవమానాలకు మధ్య ఉన్న సన్నని వ్యత్యాసాన్ని పోలీసులు, న్యాయ వ్యవస్థలు సమర్థవంతంగా గుర్తించాల్సి ఉంటుంది. భావప్రకటనా స్వేచ్ఛకు, ప్రజాస్వామ్య సూత్రాలకు భంగం కలగకుండా ఈ చట్టం అమలు జరగడమే దీని అసలైన విజయానికి ప్రాతిపదిక అవుతుంది. అంతిమంగా, లోక్‌సభలో వందేమాతరం బిల్లు ఆమోదం పొందడం అనేది చారిత్రక స్వాతంత్ర్య వారసత్వాన్ని గౌరవిస్తూ, దేశీయ భావజాలాన్ని శాసనబద్ధంగా పరిరక్షించే ఒక విశిష్టమైన ప్రయత్నం. దేశ సమైక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలనే ఉన్నత లక్ష్యంతో రూపుదిద్దుకున్న ఈ చట్టం, భవిష్యత్తులో ఏ రీతిన అమల్లోకి వచ్చి పౌరుల జాతీయ చైతన్యాన్ని ప్రతిబింబిస్తుందో వేచి చూడాలి.

**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండి పెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**



## చైనా నుంచి ఇరాన్‌కు ఆయుధాలు చైనా తీరుపై ట్రంప్ అసహనం

**వాషింగ్టన్, నినాదం:**

అమెరికా విమానాలు, హెలికాప్టర్లకు తలనొప్పిగా మారిన కొన్ని ఆయుధాలను చైనా నుంచి ఇరాన్ కు సరఫరా చేసేందుకు రంగం సిద్ధమైంది. వీటి రవాణాకు పాకిస్థాన్‌ను మార్గంగా ఎంచుకొన్నట్లు అంతర్జాతీయ వార్తా సంస్థ సంచలన కథనం ప్రచురించింది. దీంతో అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. పాక్ పేరు ఎత్తకుండా చైనాపై అసంతృప్తి వ్యక్తం చేశారు. చైనా ఆయుధాల సరఫరా విషయం తెలుసుకొని తాను నిరాశకు గురైనట్లు పేర్కొన్నారు. తాము ఇరాన్‌కు ఆయుధాలు విక్రయించ బోమని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ స్వయంగా తనకు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. చైనా, రష్యాల నుంచి ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేయవద్దని గత వారం ట్రంప్ హెచ్చరికలు కూడా జారీ చేశారు. చైనా నుంచి దాదాపు 60 మిలియన్ డాలర్లకు పైగా విలువైన 400 షోల్డర్గ్ ర్డ్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల కొనుగోలుకు ఒప్పందం జరిగింది. వీటితో తమ గగనతల రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరాన్ భావిస్తోంది. అయితే.. ఈ డీల్‌కు టెహ్రాన్ పక్షాన హాంకాంగ్ చెందిన ఝూంగ్‌కింగ్ బావోషాంగ్ ఇంటర్నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ మధ్యవర్తిగా ఉంది. ఈ క్షిపణులను ఉత్తర చైనా నుంచి పాకిస్థాన్ వి దుగా ఇరాన్‌లోకి చేర్చాలని ప్రణాళిక సిద్ధం చేశారు. కాకపోతే వీటిని భూమార్గంలో తరలిస్తారా..? గగనతలంలో తీసుకెళతారా అనే అంశంపై స్పష్టత లేదు. అయితే ఈ కథనాలను చైనా కొట్టిపారేయడం గమనార్హం. ఈ క్రమంలోనే తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ అంశంపై స్పందించారు.

## అంతర్జాలం మాయలో ఆగమవుతున్న కుటుంబాలు

మన నేటి సమాజంలో రోజులు గడిచేకొద్దీ ఎన్నో మార్పులు జరుగుతున్నాయి.ఆ మార్పులకు అనుగుణంగా మనుషులు మారుతు జీవితాలను గడిపేస్తున్నారు.కానీ ఇందులో గమనించాల్సిన విషయం మార్పు అనేది మానవ సంబంధాలపై మరియు వ్యక్తిగత జీవితాలపై ఏమేర ప్రభావం చూపుతుంది అనేది చాలా ముఖ్యం.నేటి ప్రస్తుత కాలంలో ప్రతి ఒకరిపై అతి తీవ్రంగా ప్రభావం చూపుతున్నా వాటిలో ప్రధానమైనది ఇంటర్నేట్.ఈ ఇంటర్ నెట్ అనేది అనేక విధాలుగా ఫేస్బుక్, వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్ ఇలా వివిధ రూపాల్లో మన ముందు ఉంది.దీనినే సోషల్ మీడియా అని గొప్పగా పిలుస్తారు.నేటి ప్రస్తుత కాలంలో ఇంటర్ నెట్ మోసాలకు బలి అవుతున్నా అమాయకులు ఉన్నారు. మరియు మరి కొందరు దానిని ఆసరాగా చేసుకుని వింత కోరికలతో కుటుంబ విలువలను తుంగలో తొక్కి ఊహ కందని ఊహల లోకంలో విహరిస్తున్నా వారు ఉన్నారు. సోషల్ మీడియాకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోగా, మానవ సంబంధాలను మంటకలుపుతున్నా సంఘటనాలు మనం చూస్తూనే ఉన్నాం.ముఖ్యంగా కొన్ని సంఘటనలు చూస్తే సభ్యసమాజం తల దించుకునే పరిస్థితి దాపురించింది. ఒకప్పుడు యువతిపై ప్రభావం చూపిన అంతర్జాలం నేడు హద్దులు దాటి కుటుంబం,పిల్లలు, కుటుంబ బాధ్యతలు ఉన్న కొంతమంది ఆడవాళ్లను సైతం ప్రభావితం చేసింది.ఈ మధ్య కాలంలో జరిగిన సంఘటనాలు నివ్వెరపోయెలా ఉన్నాయి. ఫేస్బుక్ లో అపరిచిత వ్యక్తులతో పరిచయం వివాహేతర సంబంధంగా మారి కట్టుకున్నా భర్తలను చంపడం మరియు పరిచయం అయిన వ్యక్తితో అవసరాలను తీర్చుకున్నాక అదే వ్యక్తిని మట్టు పెట్టడం అనేది సమాజం తీరు దారి తప్పేదాని మేధావులు అభిప్రాయ పడుతున్నారు.వివాహం అయినా తరువాత భర్త అనే వాడు సంపాదన, ఉద్యోగం, కుటుంబ భారం, ఖర్చులు, పిల్లలు ఇలా ఎన్నో బాధ్యతలతో సతమతవుతుంటాడు.కానీ తనతో జీవితం పంచుకోవడానికి వచ్చి అన్ని తనే చెప్పి చివరికి కడతెర్చే పరిస్థితికి కారణాలు ఏంటి అని ఆలోచించాల్సిన అవసరం.ముఖ్యంగా పెళ్లి అయిన కొంత మంది ఆడవాళ్లు కూడా నేటి కాలంలో సోషల్ మీడియా వినియోగంలో ముందున్నారు. సోషల్ మీడియా కానీ ఇంటర్ నెట్ కానీ వినియోగించడం తప్పు అని ఎవరూ అనట్లేదు. కాకపోతే దానిని వినియోగించే తీరు మారాలి. అందుబాటులో ఉందికదా అని హద్దుల దాటి మానవతా విలువలను పాతరేస్తూ ఎంతో గొప్ప జీవితాలను నాశనం చేసుకోకుండా చూసుకోవాలి.తెలిసి,తెలియక ఏదైనా సమస్యల్లో చిక్కుకున్నప్పుడూ కుటుంబంలో దాని గురించి చెప్పి ఒక నిర్ణయాన్ని తీసుకోవాలి.ఎవరికి వారు స్వంత నిర్ణయాలతో మానసిక ఒత్తిడికి గురికాకుండా చూసుకోవాలి. ముఖ్యంగా అపరిచిత వ్యక్తుల పరిచయాలు పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. వ్యక్తిగత విషయాలను, ఫోటోలను, ప్రయాణాలకు సంబంధించిన సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ సోషల్ మీడియా వేదికల్లో తెలియజేయకుండా జాగ్రత్త పడాలి. మితిమీరిన ఆలోచనలతో క్షణిక ఆవేశంతో మానవత్వాన్ని మరిచి ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడకూడాదు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు మన బాల్యం నుండి నేడు ఎదిగిన ప్రయాణాన్ని గుర్తుచేసుకోవాలి. ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ మనకు తెలియని విషయాలను నేర్చుకున్నాం. ఈ రోజు,ఈ క్షణం, గురించి కాకుండా భవిష్యత్తు గురించి మరియు మన మీద ఆధారపడిన వాళ్ల పరిస్థితిని గురించి ఆలోచనలు చేయాలి. కుటుంబం, పిల్లలు, బాధ్యతలు,సమాజం, ఇలా ఎన్నో హద్దులు ఉన్న వాటిని దాటుకుని వివాహిత స్త్రీల ఆగడాల సంఘటనలు ఒకరకంగా భయాన్ని తలపించేలా ఉన్నాయి అనడంలో సందేహం లేదు.కుటుంబంలో భార్యాభర్తల మధ్య సఖ్యత, అన్యోన్యత ఉండేలా చూసుకోవాలి.వీలైనంత ఎక్కువ సమయం కుటుంబంతో గడిపేలా చూసుకోవాలి.ఏది ఏమి అయినా మానవ సమాజంలో బ్రతుకుతున్నామనే ఆలోచనను మరిచిపోకూడాదు.మనిషిగా మన దగ్గర ప్రేమ, అనురాగం,ఆపాయ్యత, అనే గొప్ప విలువలతో పాటు ఉన్నతమైన చదువు సంస్కారం ఉన్నాయి.కానీ నేడు అలాంటి వాళ్లలో చాలా మంది సోషల్ మీడియా వేదికగా వింత కోరికలతో కుటుంబాలను నాశనం చేసుకోవడం బాధాకరం. సాంకేతికత, విజ్ఞానం రోజులు మారే కొద్దీ పెరుగుతూనే ఉంటుంది.అది కేవలం మనం జీవితంలో ఉన్నత స్థాయి చేరడానికి తప్ప మనిషి మూలాలను మరిచి వికృత చెష్టలతో కాలం వృథా చేయడానికి కాదని ప్రతి ఒక్కరూ గుర్తించాలి.

**వంశీకృష్ణ గౌడ్.బండి**
**రంగయ్యపల్లి , రేగొండ**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా**
**9550837962**



# దేశం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది!

**భారత ప్రజాస్వామ్యంలో నిరసనలకు కొదవ లేదు. కానీ ఒక న్యాయస్థానంలో రూపుదిద్దుకున్న అవమానకరమైన పదాన్ని ("కాక్రోచ్") ఆత్మగౌరవానికి, ప్రతిఘటనకు పతాకంగా మలచుకుని ఒక తరమంతా వీధుల్లోకి రావడం ఆధునిక భారత రాజకీయాల్లో అపూర్వ ఘట్టం. "కాక్రోచ్ జనతా పార్టీ" అనేది కేవలం సోషల్ మీడియా సృష్టించిన సాటైర్ మాత్రమే కాదు.. అది విద్యా వ్యవస్థలోని కుళ్ళిపోయిన పునాదులపై, అధికార యంత్రాంగం వదులుకున్న బాధ్యతలపై జనరేషన్-జెడ్ విసిరిన విప్లవాత్మక సవాలు. పేపర్ లీక్‌లు, నీట్, సీబీఎస్ఈ వంటి జాతీయ స్థాయి పరీక్షల్లో అవకతవకలు, ఐఐటీలు-సెంట్రల్ యూనివర్సిటీల్లో పెరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు, కోట్లాది మందిని వేధిస్తున్న నిరుద్యోగం... ఇవీ ఈ దేశ యువతను చుట్టుముట్టిన సజీవ సమస్యలు. భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారినప్పుడు, భావిభారత పౌరులను "కాక్రోచ్"లతో పోల్చితే ఆ ఆగ్రహం గర్జనగా మారక ఏమవుతుంది?**

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద 36-37 రోజుల పాటు సాగిన దీర్ఘకాల ధర్నా, సోనం వాంగ్చుక్ వంటి హక్కుల కార్యకర్తల మద్దతు, పార్లమెంట్ వైపు సాగిన మార్చ్‌లు, జూలై 20న జరిగిన "చలో సంసద్" – ఇవన్నీ ప్రభుత్వాన్ని వణికించాయి. నిరసనకారులపై లాఠీఛార్జ్, టియర్ గ్యాస్, మెట్రో స్టేషన్లు మూసివేయడం, ఇంటర్నెట్ నిలిపివేత వంటి చర్యలు ఏ తరహా ప్రజాస్వామ్యానికి సంకేతమో పాలకులే సమాధానం చెప్పాల్సి వచ్చింది. రాజ్యాంగం కల్పించిన నిరసన హక్కును కేవలం "శాంతిభద్రతల సమస్య"గా చిత్రీకరించి అణచివేయాలని చూడటం నియంతృత్వ పోకడే. అయితే యువత వద్ద కేవలం జండాలు మాత్రమే లేవు.. వారి వద్ద డిజిటల్ వ్యంగ్యం, మీమ్స్, రీల్స్ రూపంలో తిరుగులేని భావప్రకటనా ఆయుధాలు ఉన్నాయి. "మమ్మల్ని ఎంత తొక్కినా మేము బ్రతికే ఉంటాం, ప్రశ్నిస్తూనే ఉంటాం" అనే భావనతో 'కాక్రోచ్' ఆకారాన్ని గౌరవ సంకేతంగా స్వీకరించడం పాలకవర్గాల నైతిక ఓటమిని ఎత్తిచూపింది.

జూలై 25, 2026న చరిత్ర సృష్టించబడింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. "జంతర్ మంతర్ మరియు దేశవ్యాప్త పరిస్థితి నేపథ్యంలో, అంతి-నేషనల్ ఫోర్సెస్ దుర్వినియోగం చేయకుండా, జాతీయ ఐక్యతను కాపాడేందుకు" అని రాజీనామా లేఖలో రాశారు. ఇది మోడీ ప్రభుత్వం యువత ఒత్తిడికి తలొగ్గిన అరుదైన సందర్భం. సి.జె.పి. 36 రోజుల ఆందోళనను ఉపసంహరించుకుంది. ప్రభుత్వం ప్రధాన డిమాండ్లను అంగీకరించింది – ప్రధాన్ రాజీనామా, నిరసనకారులపై ఎఫ్ఐఆర్‌లు ఉపసంహరణ, నీట్ బాధిత కుటుంబాలకు గౌరవపూర్వక నష్టపరిహారం (నియమాల ప్రకారం), విద్యా సంస్కరణలపై ఐదు-పాయింట్ చార్టర్‌పై నాలుగు వారాల్లో తదుపరి చర్చలు. ప్రహ్లాద్ జోషికి విద్యా శాఖ అదనపు బాధ్యతలు అప్పగించబడ్డాయి. జంతర్ మంతర్ వద్ద "కాక్రోచ్‌లు గెలిచాయి, ప్రజాస్వామ్యం గెలిచింది" అని జయఘోషాలు వినిపించాయి.



ఇది కేవలం ఒక మంత్రి రాజీనామా కాదు. ఇది యువత శక్తిని, ప్రజాస్వామ్య ఒత్తిడిని గుర్తించిన సంకేతం. ప్రభుత్వం మొదట్లో లాఠీలు, అణచివేతతో స్పందించింది. కానీ సోషల్ మీడియా బ్యాక్‌లాష్, రాజకీయ పెట్టుబడి క్షీణత, "చలో సంసద్ 2.0" బెదిరింపు, దేశవ్యాప్త నిరసనలు – ఇవన్నీ పాలకులను దిగిరావాల్సి వచ్చేలా చేశాయి. వ్యవసాయ చట్రాల నుంచి సిఎఎ వరకు ఉద్యమాలను "అస్థిరత కారకులు"గా చిత్రీకరించే నమూనా ఇక్కడ కూడా కనిపించింది. కానీ ఈసారి యువత డిజిటల్ ఆయుధాలతో, సంస్థాగత పోరాటంతో విజయం సాధించింది. అభిజీత్ దీప్కే చెప్పినట్లు – "భయపడకపోతే గెలవొచ్చు. ఇది మొదటి వికెట్ మాత్రమే."

అయితే ఈ విజయం పూర్తి కాదు. ప్రభుత్వం ఇప్పుడు టాస్క్‌ఫోర్స్, యాంటీ-పేపర్ లీక్ బిల్లు, ఫాస్ట్-ట్రాక్ కోర్టులు వంటి చర్యలు ప్రకటిస్తోంది. కానీ నిజమైన పారదర్శకత, రాజకీయ నియామకాలు లేని విద్యా వ్యవస్థ, ఉపాధి అవకాశాలు లేకపోతే ఈ గర్జన మళ్లీ లేస్తుంది. సి.జె.పి. స్వతంత్రతను కాపాడుకుంటూ, రాజకీయ పార్టీల స్వార్థానికి దూరంగా, క్షేత్రస్థాయి ఉద్యమంగా మారాలి. ప్రతిపక్షాలు దీన్ని రాజకీయ ఆయుధంగా వాడుకోవడం కూడా ప్రమాదకరం.

"లాఠీలతో శరీరాలను గాయపరచగలరు కానీ, వ్యవస్థను ప్రశ్నించే ఆలోచనలను బంధించలేరు." ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచింది. నిరసన తెలపడం నేరం కాదు, అది ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు. యువత ఉద్యోగాలు అడుగుతోంది, పారదర్శకమైన విద్యా వ్యవస్థను కోరుతోంది, భవిష్యత్తుకు హామీ అడుగుతోంది. ఈ "కాక్రోచ్ గర్జన" ఢిల్లీ వీధుల్లోనే కాదు.. భారతీయ ప్రజాస్వామ్యానికి యువత ఇచ్చిన హెచ్చరిక. ఇప్పుడు నిజమైన సంస్కరణలు జరగాలి. లేకపోతే ఈ విజయం తాత్కాలికం మాత్రమే. యువత మాటలు వినకపోతే, రేపు మరింత పెద్ద భూకంపం తప్పదు.

దేశంలో అవినీతి, అవకతవకలు, వ్యవస్థాగత వైఫల్యాలను ప్రశ్నించే వారిని వెంటనే "దేశద్రోహులు", "చైనా-పాకిస్తాన్ ఏజెంట్లు", "ప్రతిపక్షాల కుట్ర" అని ముద్ర వేయడం ఇటీవలి కాలంలో ఒక ప్రమాదకరమైన రాజకీయ అలవాటుగా మారింది. నిజమైన సమస్యలను ఎదుర్కొనే బదులు, నిరసనకారులపై పోలీసు బలగాలతో దాడులు చేయడం, నిర్బంధాలు, కేసులు పెట్టడం, సోషల్ మీడియాలో దుష్ప్రచారం సాగించడం – ఇవన్నీ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. యువత తమ భవిష్యత్తు కోసం వీధుల్లోకి వచ్చినప్పుడు వారిని "అంతి-నేషనల్ ఫోర్సెస్"తో కలిపి చూడటం కేవలం బాధ్యత తప్పించుకునే వ్యూహం మాత్రమే.

పాలకులు ప్రజల రక్షకులుగా, ప్రజా సంక్షేమానికి పాటుపడే సేవకులుగా ఉండాలి. ప్రజలను అణచివేసే, ప్రజా గళాలను నొక్కివేసే శక్తివంతులుగా కాదు. ప్రజలే నిజమైన పాలకులు. ఓటు వేసి గద్దినెక్కించిన వారు కేవలం జీతగాళ్లు, పాలేరులు, ప్రజా సేవకులు మాత్రమే. వారు ఆ ఓటును ఇచ్చిన ప్రజలను అణగదొక్కాలని చూడటం, వారి స్వరాన్ని అణచివేయాలని ప్రయత్నించడం సంపూర్ణంగా సరికాదు, ప్రజాస్వామ్య విరుద్ధం. ప్రభుత్వం ఇప్పటికైనా ఇటువంటి దురుద్దేశపూర్వక ఆరోపణలు, అణచివేత వ్యూహాలు మానుకోవాలి. నిజమైన సమస్యలను గుర్తించి, బాధ్యత తీసుకుని, సంస్కరణలు చేపట్టాలి. లేకపోతే యువత ఆగ్రహం మరింత బలంగా, మరింత విస్తృతంగా మారి, పాలనపై తీవ్ర విశ్వాస సంక్షోభాన్ని సృష్టిస్తుంది. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలు కాదు.. ప్రజల స్వరాన్ని వినడం, గౌరవించడం, వారి ఆకాంక్షలను నెరవేర్చడం కూడా.

**(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్, సెల్ 9010128884)**



# ప్రభుత్వ భూములకు రక్షణ ఎక్కడ..?

## సెల్ఫ్ అసెస్‌మెంట్ నంబర్లతో సర్కార్ భూముల అమ్మకాలు.. బోర్డులు తొలగించి కబ్జాలు

**స్మశానవాటికలు సైతం వదలని అక్రమార్కులు..!... రాజకీయ నాయకులు – రియల్టర్లు – వ్యాపారుల సిండికేట్‌పై ఆరోపణలు**

**9వ డివిజన్‌లో రూ.10 కోట్ల ప్రభుత్వ భూమిపై కన్ను.. జిల్లా కలెక్టర్ ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలన్న ప్రజల డిమాండ్**

**లక్ష్మీదేవిపల్లి, జులై 30 (నినాదం)**

ఒకప్పుడు ప్రభుత్వ భూములపై బోర్డులు ఉండేవి... ఇప్పుడు అదే భూముల్లో వెంచర్లు కనిపిస్తున్నాయి. "ఇది ప్రభుత్వ భూమి – ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు" అనే హెచ్చరిక బోర్డులు ఒక్కొక్కటిగా మాయమవుతుండగా, వాటి స్థానంలో ప్లాట్లకు రేట్లు చెప్పే బోర్డులు వెలుస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ, అటవీ, సింగరేణి భూములు కబ్జాలకు గురవుతున్నాయన్న ఆరోపణలు రోజురోజుకూ తీవ్రం అవుతున్నాయి. స్థానికుల ఆరోపణల ప్రకారం, కొంతమంది రాజకీయ నాయకులు, రియల్టర్లు, వ్యాపారులు కలిసి సిండికేట్‌గా ఏర్పడి ప్రభుత్వ భూములను లక్ష్యంగా చేసుకుని అక్రమ వెంచర్లు వేస్తున్నారని చెబుతున్నారు. అధికారుల అండదండలతో సెల్ఫ్ అసెస్‌మెంట్ నంబర్లు తెచ్చుకుని, వాటిని ఆధారంగా చూపిస్తూ అమాయక ప్రజలకు ప్లాట్లు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.





**సెల్ఫ్ అసెస్‌మెంట్ నంబర్లే అక్రమాలకు అడ్డా..?**

ప్రభుత్వ భూములకు కూడా సెల్ఫ్ అసెస్‌మెంట్ నంబర్లు మంజూరు అవుతున్నాయన్న అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల మధ్య సమన్వయం లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని అక్రమార్కులు కోట్ల రూపాయల విలువైన భూములను తమ ఆధీనంలోకి తెచ్చుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో సెల్ఫ్ అసెస్‌మెంట్ నంబర్ కోసం భారీ మొత్తంలో ముడుపులు చేతులు మారుతున్నాయన్న ఆరోపణలూ ఉన్నాయి. అయితే వీటిపై అధికారిక నిర్ధారణ లేదు.



**29వ డివిజన్‌లో రూ.10 కోట్ల ప్రభుత్వ భూమిపై కన్ను**

కార్పొరేషన్ పరిధిలోని 29వ డివిజన్ న్యూగొల్లగూడెం ప్రాంతంలో హిందూ స్మశానవాటిక ఎదురుగా ఉన్న సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి అక్రమ వెంచర్లకు గురైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. దాదాపు రూ.10 కోట్ల విలువ చేసే ఈ భూమికి అసెస్‌మెంట్ నంబర్లు తీసుకుని ప్లాట్లుగా విభజించి విక్రయాలు చేస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖలు స్పందించడం లేదని విమర్శిస్తున్నారు.

**మేదరబస్తిలో 3 వేల గజాల ఆక్రమణ..?**

కొత్తగూడెం మేదరబస్తిలో 29వ డివిజన్ మధ్య ఉన్న ప్రభుత్వ స్థలం కూడా ఆక్రమణకు గురవుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే సుమారు 3 వేల గజాల స్థలం ఆక్రమించబడి, మరో వెయ్యి గజాల్లో నిర్మాణ పనులు కొనసాగుతుండడం గమనించాల్సిన విషయం. ఈ విషయాన్ని స్థానికులు తహశీల్దార్ దృష్టికి అనేకసార్లు తీసుకువెళ్లిన కాని చర్యలు లేకపోయాయని, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని ఆరోపించారు.

**బోర్డులు మాయం... నిర్మాణాలు మొదలు**

గతంలో అధికారులు "ప్రభుత్వ భూమి" అంటూ ఏర్పాటు చేసిన బోర్డులు ఇప్పుడు కనిపించడం లేదని స్థానికులు చెబుతున్నారు. బోర్డులు తొలగించిన వెంటనే కబ్జాలు, నిర్మాణాలు ప్రారంభమవుతున్నాయని ఆరోపిస్తున్నారు. కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొన్నట్లు ప్రజలు అంటున్నారు.

**స్మశానవాటికలను కూడా వదలని కబ్జాదారులు**

మేదరబస్తిలోని స్మశానవాటిక పక్కనే కాకుండా, సమాధులను కూడా ధ్వంసం చేసి ఇంటి నిర్మాణానికి పునాదులు వేస్తున్నారన్న ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. గతంలో రెవెన్యూ అధికారులు కొన్ని అక్రమ నిర్మాణాలను కూల్చివేసినా, మళ్లీ అదే ప్రాంతంలో కబ్జా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. నాలుగు రోజుల సెలవులను ఆసరాగా చేసుకుని అక్రమ నిర్మాణాలు వేగవంతం చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ప్రభుత్వ భూములకు రక్షణ ఎక్కడ..?**

ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన శాఖల మధ్య సమన్వయం లేకపోవడం, ఫిర్యాదులు వచ్చినా తక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్ల అక్రమార్కులకు అవకాశం లభిస్తోందని ప్రజలు అంటున్నారు. రెవెన్యూ, మున్సిపల్, అటవీ, సింగరేణి శాఖలు సంయుక్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రభుత్వ భూములను గుర్తించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**కలెక్టర్ జోక్యం చేసుకోవాలని డిమాండ్**

జిల్లా కలెక్టర్ స్వయంగా ప్రత్యేక విచారణకు ఆదేశించి, ప్రభుత్వ, అటవీ, సింగరేణి భూములకు జారీ చేసిన అనుమానాస్పద సెల్ఫ్ అసెస్‌మెంట్ నంబర్లను సమీక్షించాలని ప్రజలు కోరుతున్నారు. ఆక్రమణలకు గురైన భూములను తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని, అక్కడ కమ్యూనిటీ హాళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, క్రీడా మైదానాలు, పార్కులు, ప్రజా అవసరాల భవనాలు నిర్మించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ఫ్యాటీ లివర్ సమస్యకు జీలకర్రతో చెక్

ఫ్యాటీ లివర్ సమస్యను తగ్గించడంలో ఎంతో మేలు చేసే జీలకర్ర.. అధ్యయనంలో వెల్లడి..
కొవ్వు కాలేయం (ఫ్యాటీ లివర్) సమస్య భారత్‌లో వేగంగా పెరుగుతోంది. భారతీయ వైద్య పరిశోధనా మండలి అంచనాల ప్రకారం దేశంలో సుమారు 16 నుంచి 32 శాతం మంది ఫ్యాటీ లివర్ వ్యాధితో బాధపడుతున్నారు. అంటే దాదాపు 12 కోట్ల మందిపై ఈ సమస్య ప్రభావం చూపుతోంది. జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులే దీనికి ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు.
తగ్గించడంలో ఎంతో మేలు చేసే జీలకర్ర.. అధ్యయనంలో వెల్లడి..
కొవ్వు కాలేయం (ఫ్యాటీ లివర్) సమస్య భారత్‌లో వేగంగా పెరుగుతోంది. భారతీయ వైద్య పరిశోధనా మండలి అంచనాల ప్రకారం దేశంలో సుమారు 16 నుంచి 32 శాతం మంది ఫ్యాటీ లివర్ వ్యాధితో బాధపడుతున్నారు. అంటే దాదాపు 12 కోట్ల మందిపై ఈ సమస్య ప్రభావం చూపుతోంది. జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులే దీనికి ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో ఆరోగ్యకరమైన ఆహారం, సహజ పద్ధతులపై ఆసక్తి పెరుగుతోంది. వాటిలో జీలకర్ర నీరు (జీరా వాటర్) కూడా ఒకటి. కొన్ని అధ్యయనాలు జీలకర్రలోని బయోయాక్టివ్ సమ్మేళనాలు కాలేయంలో కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించడంలో తోడ్పడతాయని సూచిస్తున్నాయి. అయితే ఇది చికిత్సకు ప్రత్యామ్నాయం కాదని గుర్తుంచుకోవాలి.
అధ్యయనాల ప్రకారం, జీలకర్రలోని కొన్ని సహజ సమ్మేళనాలు కాలేయ ఎంజైమ్‌ల పని తీరును మెరుగుపరచడం, కొవ్వు జీవక్రియను సమతుల్యం చేయడం, ఫ్యాటీ లివర్ ప్రారంభ దశలో కొంత ప్రయోజనం కలిగించడంలో సహాయపడతాయి. అయితే ఇవి వైద్య చికిత్సతోపాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించినప్పుడే మెరుగైన ఫలితాలు ఇస్తాయి.
షుగర్ లెవల్స్ తగ్గేందుకు..
జీలకర్ర నీరు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. జీలకర్రలోని పదార్థాలు జీర్ణ ఎంజైమ్‌ల పనితీరును ప్రోత్సహించడం ద్వారా కొవ్వులు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. దీంతో కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. కొన్ని పరిశోధనలు జీలకర్ర నీరు రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలో, శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గించడంలో సహాయపడుతుందని సూచిస్తున్నాయి. అలాగే ఫాస్టింగ్ షుగర్ స్థాయిలను నియంత్రించడం, బరువు తగ్గడంలో కూడా కొంత మేర ఉపయోగపడుతుందని పరిశోధకులు చెబుతున్నారు. జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గించి కణాల రక్షణకు తోడ్పడతాయి. అలాగే మెటబాలిక్ సిండ్రోమ్‌కు సంబంధించిన కొన్ని సూచికలను మెరుగుపరచడంలో కూడా పాత్ర పోషిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి.

# త్వరలో బీమా రంగంలోకి పతంజలి

## 'మాగ్మా'లో వాటా కొనుగోలు




బాబా రామ్‌దేవ్‌కు చెందిన ప్రముఖ ఎఫ్ఎంసీజీ బ్రాండ్ పతంజలి త్వరలో బీమా రంగంలోకీ అడుగుపెట్టబోతోంది. ప్రస్తుతం ఎఫ్ఎంసీజీ, ఆయుర్వేద ఉత్పత్తులను విక్రయిస్తున్న ఈ కంపెనీ.. జనరల్ ఇన్సూరెన్స్ విభాగంలోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. మాగ్మా జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలో మెజారిటీ వాటా కొనుగోలుకు బీమా నియంత్రణ సంస్థ ఐఆర్‌డీఏఐ ఆమోదం తెలిపింది. మరో ఎఫ్ఎంసీజీ కంపెనీ డీఎస్‌గ్రూప్‌తో కలిసి పతంజలి ఈ కొనుగోలు చేపట్టింది.
ఈ డీల్ ప్రకారం.. పతంజలి ఆయుర్వేదకు మాగ్మా ఇన్సూరెన్స్‌లో 73.56 శాతం వాటా దఖలుపడనుంది. డీఎస్ గ్రూప్‌నకు 24.5 శాతం వాటా దక్కనుంది. అదర్ పూనావాలా గ్రూప్‌నకు చెందిన సనోటి ప్రాపర్టీస్ ఎల్ఎల్‌పీ నుంచి రెండు కంపెనీలు కలిపి 98 శాతం వాటా కొనుగోలు చేయనున్నాయి. మూడు నెలల్లో ఈ లావాదేవీ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం మాగ్మా ఇన్సూరెన్స్ కంపెనీ మోటార్, హెల్త్, ప్రాపర్టీ, కమర్షియల్ ఇన్సూరెన్స్ ఉత్పత్తులను విక్రయిస్తోంది.
ఆయుర్వేద ఉత్పత్తుల విక్రయంతో విపణిలోకి ఎంట్రీ ఇచ్చిన పతంజలి.. కొత్త కొత్త ఉత్పత్తులను చేర్చుకుంటూ వచ్చింది. పర్సనల్ కేర్, ప్యాకేజ్డ్ ఫుడ్స్, ఇతర వినియోగ వస్తువుల ఉత్పత్తులకు విస్తరించింది. ఈ కొనుగోలు ద్వారా పతంజలి సంస్థ ఫైనాన్స్ విభాగంలోకి అడుగుపెట్టనుంది. బీమా వ్యాపారం కోసం పతంజలి తన రిటైల్, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను వినియోగించుకునే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్

## సెన్సెక్స్ 273 పాయింట్లు లాభం




భారతీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి. వరుసగా రెండో రోజూ మార్కెట్ లాభాల్లో ముగియడం విశేషం. బీఎస్ఈ సెన్సెక్స్ 273 పాయింట్లు లాభపడగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 66 పాయింట్లు లాభపడింది. ట్రేడింగ్ చివర్లో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు పాల్పడటం, ప్రస్తుతానికి వడ్డీ రేట్లు పెంపు లేకున్నా సెప్టెంబర్‌లో వడ్డీ రేట్ల పెంపు ఉంటుందని అమెరికాకు చెందిన ఫెడరల్ బ్యూరో ప్రకటించడం మార్కెట్‌కు కలిసొచ్చింది. బీఎస్ఈ సెన్సెక్స్ గురువారం ఉదయం లాభాల్లోనే ప్రారంభమైంది. రోజులో ఒక దశలో 78,007.09 పాయింట్ల గరిష్ట స్థాయికి చేరగా, 77,440.91 పాయింట్ల కనిష్ట స్థాయిని చూసింది. చివరకు 273.55 పాయింట్లు (0.35 శాతం) లాభంతో 77,928.15 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ 50 షేర్ నిఫ్టీ కూడా 66.95 పాయింట్ల లాభంతో 24,317.15 వద్ద ముగిసింది. అయితే, బీఎస్ఈ మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 67.50 పాయింట్లు నష్టపోయింది. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ కూడా 57.82 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీ ఐటీ, నిఫ్టీ మెటల్ షేర్లు లాభాలు చవిచూశాయి. అందులో నిఫ్టీ ఆటో షేర్లు 1.63 శాతం పెరిగాయి. బీఎస్ఈ 30 ఇండెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్, టెక్ మహీంద్రా, మారుతి, రిలయన్స్ భారీగా లాభపడ్డాయి. అందులో ఎం అండ్ ఎం 2.01 శాతం లాభాలు పొందింది. అదానీ పోర్ట్స్, బీఈఎల్, ఇండిగో, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. వీటిలో అదానీ పోర్ట్స్ షేర్లు 3.46 శాతం నష్టపోయాయి. అంతర్జాతీయంగా ఒడుదొడుకులు ఎదురవుతున్నప్పటికీ భారతీయ మార్కెట్లు నిలకడగా రాణిస్తున్నాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ ధర పెరిగింది. బ్యారెల్‌కు 90 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 95.67 వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్స్ ధర 4,068.45 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# ఐటీఆర్ దాఖలుకు నేడే చివరి రోజు




ఆడిట్ అక్కర్లేని ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు పన్ను రిటర్నులు దాఖలుకు ఇంకా ఒక్కరోజే మిగిలింది. జులై 31తో గడువు ముగుస్తుండడంతో రిటర్నుల దాఖలు చేయడానికి చాలామంది ఆఖరి నిమిషంలో త్వరపడుతున్నారు. బుధవారం ఒక్కరోజే 30 లక్షల మంది తమ రిటర్నులు దాఖలు చేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. నిర్ణీత గడువులోగా ఐటీఆర్ సమర్పించకపోయినంత మాత్రన రిటర్నులు దాఖలు చేయకూడదని కాదు. కానీ, కొంత ఆలస్య రుసుము చెల్లించి రిటర్నులు దాఖలు చేసే వెసులుబాటును ఆదాయపు పన్ను విభాగం కల్పిస్తోంది. మీ వార్షికాదాయం రూ.5 లక్షలకు వరకు ఉంటే రూ.1000 చెల్లించి డిసెంబర్ 31లోపు రిటర్నులు దాఖలు చేసుకోవచ్చు. ఒకవేళ మీ వార్షికాదాయం రూ.5 లక్షలకు పైబడి ఉంటే రూ.5 వేలు ఆలస్య రుసుము కింద చెల్లించాల్సి ఉంటుంది. పన్ను మినహాయింపు పరిమితిలోపు ఆదాయం ఉన్నవారికి ఈ ఆలస్య రుసుము వర్తించదు. అయితే పన్ను బకాయిలు ఏవైనా ఉంటే వడ్డీతో చెల్లించాల్సి ఉంటుంది. రిటర్నులు ఆలస్యంగా దాఖలు చేయడం వల్ల రీఫండ్ ప్రక్రియ ఆలస్యం అవ్వడంతో పాటు కొన్ని రకాల నష్టాలను తదుపరి సంవత్సరాలకు భర్తీ చేసుకునే అవకాశం కోల్పోతారని పన్ను నిపుణులు చెబుతున్నారు. కాబట్టి నిర్ణీత గడువులోగా చేయడం మంచిది.
2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటి వరకు 5.02 కోట్ల మంది (జులై 29 నాటికి) ఐటీఆర్‌ను దాఖలు చేశారు. అందులో 4.69 రిటర్నులు వెరిఫై చేశారని ఆదాయపు పన్ను విభాగం తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. అందులో 2.33 కోట్ల రిటర్నులు ప్రాసెస్ అయినట్లు తెలిపింది. గతేడాది ఐటీఆర్ ఫారాల్లో మార్పులు, ఇ–ఫైలింగ్ పోర్టల్‌లో సాంకేతిక సమస్యల కారణంగా సెప్టెంబర్ 15 వరకు గడువు పొడిగించారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులేవీ లేకపోవడం వల్ల గడువు పొడిగించే అవకాశమేదీ లేదని తెలుస్తోంది. పైగా కోటికి పైగా రిటర్నులను ఐటీఆర్ పోర్టల్ హ్యాండిల్ చేయగలదని ప్రభుత్వం చెబుతోంది. చాలా మంది ఐటీఆర్ ఫైల్ చేసిన తర్వాత 60 రోజుల్లోగా ఆధార్, ఓటీపీ, నెట్‌బ్యాంకింగ్, డిజిటల్ సిగ్నేచర్ ద్వారా ఇ–వెరిఫికేషన్ పూర్తి చేయాల్సి ఉంటుంది. లేకపోతే మీరు సబ్మిట్ చేసిన ఐటీఆర్ చెల్లుబాటు కాదు.




# త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన స్విగ్గీ

## నష్టం రూ.791 కోట్లు.. ఆదాయంలో మెరుగైన వృద్ధి

ముంబయి: ప్రముఖ ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్ సంస్థ స్విగ్గీ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్–జూన్ త్రైమాసికానికి గానూ రూ.791 కోట్ల నికర నష్టాన్ని ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1197 కోట్ల నష్టాన్ని కంపెనీ ప్రకటించింది. అప్పటితో పోలిస్తే నష్టం కాస్త తగ్గుముఖం పట్టింది. సమీక్షా త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 37 శాతం వృద్ధితో రూ.6,182 కోట్లుగా నమోదైంది. అంతకు ముందు ఏడాది ఈ మొత్తం రూ.4,961 కోట్లుగా ఉంది. మొత్తం ఆదాయం రూ.7023 కోట్లుగా ఉంది. మొత్తం ఖర్చులు 25 శాతం పెరిగి రూ.7813 కోట్లకు చేరినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. స్విగ్గీకి ఫుడ్ డెలివరీ వ్యాపారం లాభాలను తెచ్చిపెడుతోంది. ఈ విభాగంలో 48 శాతం వృద్ధితో రూ.299 కోట్ల నికర లాభాన్ని నమోదుచేసింది. ఆదాయం 23 శాతం వృద్ధితో రూ.2,208 కోట్లుగా ఉంది. ఇన్‌స్టామార్ట్ రూ.651 కోట్ల నికర నష్టాన్ని ప్రకటించింది. ఆదాయం మాత్రం 53 శాతం వృద్ధితో రూ.1232 కోట్లకు పెరిగింది. సమీక్షా త్రైమాసికంలో ఇన్‌స్టామార్ట్ డార్క్ స్టోర్ల సంఖ్య మరో 28 పెరిగాయి. మొత్తం స్టోర్ల సంఖ్య 1,171కు చేరింది.

# బంగారం కొనుగోళ్లలో కస్టమర్ల వెనుకంజ


## తగ్గిన బంగారం డిమాండ్

**దేశంలో బంగారం కొనుగోళ్లు తగ్గుతున్నప్పటికీ, వాటిపై ఖర్చు మాత్రం రికార్డు స్థాయికి చేరింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యూజీసీ) విడుదల చేసిన రెండో త్రైమాసిక పసిడి గిరాకీ ట్రెండ్స్ నివేదిక ప్రకారం, ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో దేశీయ బంగారం డిమాండ్ గత ఏడాదితో పోలిస్తే 6 శాతం తగ్గి 131.4 టన్నులకు చేరింది. గతేడాది ఇదే కాలంలో ఇది 139.7 టన్నులుగా నమోదైంది.**



అయితే, అధిక ధరల కారణంగా విలువ పరంగా రూ.1.32 లక్షల కోట్ల నుంచి రూ.1.98 లక్షల కోట్లకు పెరిగి దాదాపు 50 శాతం వృద్ధిని నమోదు చేసింది. అంటే తక్కువ పరిమాణంలో కొనుగోళ్లు జరిగినా, కస్టమర్లు బంగారంపై ఖర్చు చేయడంలో వెనుకడుగు వేయలేదని డబ్ల్యూజీసీ ఇండియా రీజినల్ సీఈఓ సచిన్ జైన్ తెలిపారు. ఈ ఏడాది మొత్తం బంగారం డిమాండ్ 650–750 టన్నుల మధ్య ఉండొచ్చని సంస్థ అంచనా వేస్తోంది. ధరలు లేదా కస్టమ్స్ సుంకం తగ్గితే ఈ అంచనా గరిష్ఠ స్థాయికి చేరే అవకాశముందని పేర్కొంది. ఇక, ఈ త్రైమాసికంలో ఆభరణాల డిమాండ్ 15 శాతం తగ్గి 75.1 టన్నులకు పరిమితమైంది. సీజన్ కాకపోవడం, బంగారం కొనుగోళ్లను తగ్గించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు, కస్టమ్స్ సుంకం పెంపు వంటి అంశాలు దీనికి ప్రధాన కారణాలని డబ్ల్యూజీసీ పేర్కొంది.
మరోవైపు, బార్‌లు, కాయిన్ల రూపంలో పెట్టుబడి డిమాండ్ మాత్రం 9 శాతం పెరిగి 50.3 టన్నులకు చేరగా, ఇండియన్ గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో కూడా 4.2 టన్నుల నికర పెట్టుబడులు నమోదయ్యాయి. అయితే, సుంకం పెంపు తర్వాత అక్రమ బంగారం, స్మగ్లింగ్ పెరిగే ప్రమాదంపై డబ్ల్యూజీసీ ఆందోళన వ్యక్తం చేసింది. ఇదే సమయంలో బంగారం రీసైక్లింగ్ 17 శాతం తగ్గి 19.2 టన్నులకు, దిగుమతులు 23 శాతం తగ్గి 98.1 టన్నులకు పడిపోయాయి. అయినప్పటికీ, పండుగలు, వివాహాల సీజన్‌తో ఈ ఏడాది ద్వితీయార్ధంలో డిమాండ్ మళ్లీ పుంజుకునే అవకాశముందని డబ్ల్యూజీసీ అంచనా వేస్తోంది.

# మైక్రోసాఫ్ట్ నుంచి కొత్త ఏఐ యాప్: సీఈవో సత్యనాదెళ్ల



ఓపెన్‌ఏఐ, ఆంత్రోపిక్‌కు పోటీగా మైక్రోసాఫ్ట్ కూడా సరికొత్త ఏఐ సూపర్ యాప్‌ను తీసుకురానుంది. ఈ విషయాన్ని కంపెనీ త్రైమాసిక ఫలితాల విడుదల వేళ సీఈవో సత్య నాదెళ్ల వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోపైలట్ చాలా వేగంగా చాట్‌బాట్ స్థాయిని దాటి సరికొత్త సూపర్ యాప్ రూపును సంతరించుకొంటోందని పేర్కొన్నారు. ఇది కీలక ముందడుగు అని అభివర్ణించారు. భవిష్యత్తులో దీనికి సంబంధించి మరిన్ని వివరాలు పంచుకొంటామని తెలిపారు. సాధారణ ఏఐ యాప్స్‌తో చేసే వాటి కంటే తమ సూపర్ యాప్‌తో చాలా పనులు సులువుగా చేయవచ్చని వివరించారు. ఈ ఏడాది మైక్రోసాఫ్ట్ వార్షిక ఆదాయం 331 బిలియన్ డాలర్లను దాటిందని సత్య నాదెళ్ల పేర్కొన్నారు. క్లౌడ్ వ్యాపారం 214 బిలియన్ డాలర్లుగా ఉందన్నారు. ఓ రకంగా తమ కంపెనీ ఆదాయం 2025లో ఈజిప్ట్ జీడీపీకి దగ్గర్లో ఉందని వ్యాఖ్యానించారు. జూన్ 30 నాటికి ముగిసిన త్రైమాసికానికి నికర ఆదాయం 35.8 బిలియన్ డాలర్లకు పెరిగిందని చెప్పారు.

## రాంలీలా మైదానాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జులై 30 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం130 – సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ "శ్రీ రాంలీలా మైదానం" నూతన కమిటీ కార్యవర్గం సభ్యులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వారాల వినోద్ ఆధ్వర్యంలో పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి రామ్ లీలా మైదానంలో నిరుపయోగంగా ఉన్న బోరుకు మోటారుకు బిగించడంతో పాటు విద్యుత్ సదుపాయాన్ని కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ అధ్యక్షులైన కొట్టే రవి, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ రవిలను శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలకు, పండుగలకు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న శ్రీ రామ్ లీలా మైదానమును మరింత అభివృద్ధి చేసేందుకు కమిటీ సభ్యులకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు ధారం సాయికుమార్, మాణిక్య రెడ్డి, జాయింట్ సెక్రటరీ మాసిరెడ్డి, శ్రీనివాస్, సెక్రటరీ లక్ష్మణ్, గోవిందప్ప, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శ్రావణ్ కుమార్, వీరన్న, భాస్కర్ రెడ్డి, సభ్యులు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## శివానగర్‌లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను ఆపివేయాలి



**జిన్నారం, జులై 30 (నినాదం):** జిన్నారం మున్సిపాలిటీలోనీ శివనగర్ గ్రామం లో గతంలో తోళ్ల పరిశ్రమకు ఇచ్చిన పట్టాలలో అక్రమంగా నిర్మిస్తున్న ఇండ్లు బ్రతుకమని తోళ్ల పరిశ్రమకు జాగలిస్తే వాటిని చనువు చేసుకొని కమర్షియల్ బిల్డింగ్లు కడుతూ టీఎస్ ఐపాస్ లో పని చేస్తున్న బడా బాబులకు కార్మికులకు కిరాయిలిస్తూ అక్రమంగా పెద్ద పెద్ద బిల్డింగులు నిర్మిస్తున్నారు తక్షణమే యొక్క నిర్మాణాలు ఆపివేయాలని జిన్నారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ వైస్ చైర్మన్ వంగేటి ప్రతాప్ రెడ్డి జిన్నారం కో ఆప్షన్ మెంబర్ సీనియర్ నాయకులు కురుపల్లి నర్సింగరావు జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి కౌన్సిలర్లు కుమార్ స్వప్న రాజేందర్ రెడ్డి శివనగర్ మాజీ వార్డ్ మెంబర్ కమ్మరి కృష్ణ ఆదిత్య యాదవ్ వడ్ల వెంకటేష్ దుబ్బ శ్రీనివాస్ రాజ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్‌లో వివరాలు నమోదు చేసుకున్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జూలై 30 (నినాదం) :** ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం ( ఎస్ ఐ ఆర్ )లో భాగంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వారి సొంత గ్రామం గాజులరామారం లో ఓటరు వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో నింపి సంబంధిత బిఎల్ ఓ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటరు తమ ఓటరు వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో సక్రమంగా నింపి, సంబంధిత అధికారులకు అందజేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ముఖ్యంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరాలను నమోదు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఆర్‌డిఎస్ ఉద్యోగుల నిరసన



**వికారాబాద్, జూలై 30(నినాదం ):** వీబి జీ రామ్ జీ, ఎఫ్ టీ ఈ ఉద్యోగులకు సంబంధించిన గత కొన్ని పెండింగ్ లో ఉన్న వేతనాలు తక్షణమే విడుదల చేయాలంటూ గురువారం వికారాబాద్ ఎం పి డి వో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతకాలంగా తమ వేతనాలు ఆలస్యంగా విడుదలవుతున్నాయంటూనే గత రెండు దశాబ్దాలుగా గ్రామాల అభివృద్ధికి నిరంతరం సేవలందిస్తున్నప్పటికీ నేటికి కూడా మూడు నెలల వేతనాలు పెండింగ్ లోనే ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు చెప్పారు. కార్యాలయానికి హాజరు కావడానికి రవాణా ఖర్చులు సమకూర్చుకోలేని పరిస్థితిలో ఉన్నామంటూ వారు ఆవేదనవ్యక్తం చేశారు. అదేవిధంగా చాలాకాలంగా అడ్మినిస్ట్రేషన్ బిల్లులు కూడా పెండింగ్ లో ఉన్నాయని ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలంటూ పలు డిమాండ్లను వ్యక్తం చేశారు. ఎస్ ఆర్ డి ఎస్ ( వి బి జి ఆర్ ఎం జి ) ఎఫ్ టి ఈ ఉద్యోగుల కు 2026 ఆగస్టు 15వ తేదీ లోపు పే స్కేలు అమలు చేసి సంబంధిత ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రతి నెల మొదటి వేతనం చెల్లించే విధంగా అమలు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ఎస్ఆర్డీఎస్ బోర్డు సమావేశంలో ఆమోదించిన అన్ని నిర్ణయాలు తక్షణమే అమలు చేయాలని అన్నారు. సెలవు దినాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులకు వర్తించిన నిబంధనలు ప్రకారం తగిన ప్రయోజనాలు కల్పించాలన్నారు. సి ఆర్ డి కార్యాలయంలోని ఫైనాన్స్ రింగు మరియు హెచ్ఆర్ వింగ్ మధ్య సమన్వయ లోపాలను వివరించాలన్నారు. క్యాడర్ స్ప్రింట్ ఖరారు పదోన్నతులు బదిలీలు మరియు కెరీర్ అడ్వాన్స్మెంట్ పాలసీలు అమలు చేయాలని కోరారు. ఉద్యోగులకు పే స్కేల్ ఆగస్టు 15వ తేదీలోపు పూర్తిగా పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆగస్టు 16వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు దశలవారీగా ఆందోళన మరియు అవసరమైతే సమ్మె కార్యక్రమాలు చేపడతామని వారు హె చ్చరించారు.

## టఫ్ ఆత్మీయ సమ్మేళనానికి తరలిన కొడంగల్ సభ్యులు



**కొడంగల్, జులై 30(నినాదం):** హైదరాబాద్ లోని సందరయ్య విజ్ఞాన భవన్ లో జరిగిన తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ (టఫ్)ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి కొడంగల్ ప్రాంతం నుండి ఉద్యమకారుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు ఎర్రన్ పల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వెళ్లి పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల కు డబుల్ బెడ్రూం ఇళ్ళు, పింఛన్లు, మంజూరు చేయాలని, ఉద్యమం లో జైలు పాలైనవారి పై ఆనాటి ప్రభుత్వం పెట్టిన కేసులు ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య నాయకులు అనిత, రేగడిమైలారం శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో తస్మాత్ జాగ్రత్త

**వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**





**వికారాబాద్ జూలై 30(నినాదం ):** రాబోయే 48 గంటల పాటు జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో వికారాబాద్ జిల్లా ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ తెలిపారు. జిల్లాలో అందరూ పోలీసు అధికారులు, సిబ్బంది 24ఐ7 అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్లో అత్యవసర పరిస్థితులకు వెంటనే స్పందించేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెవెన్యూ, అగ్నిమాపక, వైద్య, పంచాయతీరాజ్ తదితర శాఖలతో నిరంతర సమన్వయం కొనసాగించాలన్నారు. అంబులెన్సులు, వైద్యులు, సహాయక బృందాలు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె చెప్పారు. వాగులు, వంకలు, చెరువులు, ప్రాజెక్టులు ఉధృతంగా ప్రవహిస్తే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని, పిల్లలను నీటి ప్రవాహాల వద్దకు వెళ్లనివ్వకుండా చూడాలని అన్నారు. పాత ఇండ్లలో నివసించే కుటుంబాలు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని, శిథిల భవనాలు, చెట్లు, విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండవద్దని అన్నారు. రోడ్లపై నీరు నిల్వ ఉండటం, గుంతలు కనిపించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాహనదారులు నెమ్మదిగా, జాగ్రత్తగా ప్రయాణించాలని అన్నారు. గ్రామ సర్పంచ్లు, ఇతర శాఖల అధికారులతో కలిసి వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ప్రమాదకర వాగులు, కల్వర్టులు, వరద ముంపు ప్రాంతాల వద్ద రోడ్డు బ్లాక్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రమాదకర ప్రాంతాలను గుర్తించడం, ట్రాఫిక్ మళ్లించడం, సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఆమె తెలిపారు. అత్యవసర సహాయం కోసం అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 లేదా వికారాబాద్ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670056 కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు తెలియజేశారు.

## మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

**సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కొలను హనుమంత రెడ్డి**



**కుత్బుల్లాపూర్, జూలై 30 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక కృషితో సీఎంసీ ప్రత్యేక నిధుల ద్వారా 1. 08 కోట్ల (40 లక్షలు, రూ. 68 లక్షలు) ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో 277వ డివిజన్ పరిధిలోని మహాదేవపురం కాలనీలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను గురువారం కొలను హనుమంత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాదేవపురం కాలనీలోని బ్లాకులు ఏ డి ఎం డబ్ల్యు ఎక్స్ బ్లాక్‌లతో పాటు ఫేజ్--2 పరిధిలోని పలు ప్రాంతాల్లో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించామన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వము మంజూరు చేసిన సిసి రోడ్లను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని గుత్తేదార్, అధికారులకు సూచించారు. కాలనీల సమగ్ర అభివృద్ధి, నాణ్యమైన రహదారుల నిర్మాణం, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి కాలనీ అభివృద్ధే తమ లక్ష్యమని పేర్కొన్నారు. మహాదేవపురం కాలనీ అభివృద్ధికి విశేష కృషి చేసి సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి కి కాలనీ వాసులు, వెల్ఫేర్ సొసైటీ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపురం 277వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవ్ రెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు అంజలి యాదవ్, మహాదేవపురం కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కే. వెంకటరెడ్డి, ప్రసాద్, రాంచందర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ప్రవీణ్, వెంకట్ రెడ్డి, కృష్ణ రెడ్డి, దిలీప్, రాజమహేంద్ర, మల్లారెడ్డి, జాంగా రెడ్డి, శివ రెడ్డి, రాంచందర్ (ఎస్ఐ), సంతోష్, రంజిత్, వెంకటేష్, సురేష్, చావా శ్రీనివాస్, వీరయ్య, ప్రభాకర్, అనిల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ప్రశాంతి, చర్చి పాస్టర్లు, కాలనీ వాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాదా బై నామ, భూభారతి, పెండింగ్ అప్లికేషన్లు, సర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయండి

**జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశం**



**మేడ్చల్ కలెక్టరేట్, జులై 30 (నినాదం):** సాదాబైనామా, భూ భారతి, పెండింగ్ అప్లికేషన్లు, గ్రామాల రీసర్వే, ఎలక్ట్రోల్ ఎన్రోల్మెంట్ (సర్) పరిశీలించి న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఈ మేరకు గురువారం ఘట్‌కేసర్ మండల తహసీల్దార్ ఆఫీస్‌ను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సాదా బైనామా, భూ భారతి పెండింగ్ అప్లికేషన్లను, గ్రామాల రీసర్వే, ఎలక్ట్రోల్ ఎన్రోల్మెంట్ (సర్) పరిశీలించి పెండెన్సి త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దారును ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూమి రికార్డుల సమగ్ర పోర్టల్ భూభారతి లో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సూచనలు జారీ చేసారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సాదా బైనామా, భూభారతి రికార్డులను అదనపు కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. సర్ ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ తహసీల్దారు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మురుగు నీటి నిల్వను తొలగించండి



**కొడంగల్, జులై 30 (నినాదం):** కొడంగల్ మున్సిపల్ రెండోవార్డు తెలుగు వాడి లో మురుగు నీటి నిల్వలను తొలగించాలని కౌన్సిలర్ ఆర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ అన్నారు. గురువారం ఆమె కాలనీలో తిరుగుతూ సమస్యలను తెలుసుకున్నారు. బుధవారం రాత్రి వర్షం కురవడంతో మురుగు నీరు మరింత ఎక్కువగా నిల్వ అయిందని ఈ మురుగు నీటిని తొలగించకపోతే వర్షాలు కురిస్తే మురునీరు ఇళ్ళలోకీ చేరే అవకాశం ఉందని, ఇలా జరిగితే ప్రజలు ఇబ్బందులకు గురవుతారని అన్నారు. వర్షాకాలం ప్రభావం తో ప్రజలు దోమలు, ఇతర క్రిమికీటకాల, విషపురుగుల భారిన పడాల్సి వస్తుందని, వెంటనే మురుగు నీటి నిల్వను తొలగించాలని మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఛైర్మన్ ల దృష్టికి తీసుకెళ్లారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మధుసూదన్ యాదవ్, భీములు, కాలనీ వాసులు సాయిలు, చిన్న, శ్రీను, హరిఫ్, కిష్టప్ప, కురుమయ్య, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే నాలుగు రోజులు అత్యంత కీలకం

**ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేయండి**

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**





**పటాన్చెరు, జూలై 30( నినాదం ):** కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ముగియడానికి మరో నాలుగు రోజుల సమయం మాత్రమే ఉందని.. ఎస్ఐఆర్ లో తమ ఓటు వివరాలు నమోదు చేయించుకుని ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎస్ఐఆర్ లో పాల్గొని..పూర్తి వివరాలు అందించాలని పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు పటాన్చెరు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని.. ప్రతి ఓటుకు దేశం, రాష్ట్రం, నియోజకవర్గ అభివృద్ధి నిర్ణయించే శక్తి ఉంటుందని అన్నారు. గురువారం ఉదయం పటాన్చెరు పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో నియోజకవర్గస్థాయి ముస్లింలు, క్రిస్టియన్లు, మిల్లర్స్, సెంట్రింగ్ అసోసియేషన్ సభ్యులకు ఎస్ ఐ ఆర్ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 రోజులుగా ఎస్ఐఆర్ అంశంపై నియోజకవర్గ వ్యాప్తంగా సమావేశాలు, సదస్సులతో పాటు వివిధ మాధ్యమాల ద్వారా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జూలై 30వ తేదీ ఉదయం 10:00 గంటల వరకు నియోజకవర్గం వ్యాప్తంగా 63. 27 శాతం మాత్రమే నమోదు కావడం జరిగిందని తెలిపారు. బి ఎల్ వోల ద్వారా దరఖాస్తులు స్వీకరించి.. తిరిగి ఇవ్వకుండా ఉన్న ప్రతి ఓటరు వెంటనే వాటిని సమర్పించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన బలమైన ఆయుధం ఓటు హక్కు అని.. దీనిని నిర్లక్ష్యం చేయడం అంటే మన బంగారు భవిష్యత్తును చీకటిమయం చేసుకోవడమేనని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఓటు అత్యంత కీలకమని.. స్థానికంగా ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని.. నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. మసీదులు, చర్చిలు, దేవాలయాలు, ప్రార్థన స్థలాలలో రాబోయే నాలుగు రోజులపాటు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ మత, వివిధ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జామా మసీద్-ఎ-రహీమా అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

- ఎస్ఐఆర్ (సర్) ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే
- బీఎల్ఓలకు తగిన వేతనాలు, కనీస సదుపాయాలు కల్పించాలని అధికారులకు విజ్ఞప్తి



**అల్వాల్, జూలై 30 (నినాదం):** ప్రతి ఒక్కరి ఓటు పోకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వెంకటాపురం డివిజన్‌లోని కానాజిగూడ అంబేద్కర్ నగర్‌లో గల జామా మసీద్-ఎ-రహీమా ఎక్స్టెన్షన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మసీదు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తై, భక్తులకు మరింత సౌకర్య వంతమైన వాతావరణం కల్పించాలని ఆకాంక్షించారు. అనంతరం వెంకటాపురం డివిజన్‌లోని రామచంద్రయ్య పార్కు ప్రాంతంలో జరుగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను ఎమ్మెల్యే పరిశీలించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న బీఎల్ఓలు , బీఎల్ఏలుతో మాట్లాడి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓటరు జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, నిర్ణీత గడువులోగా పనులను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. బీఎల్ఓలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి , వారికి తగిన వేతనాలు చెల్లించడంతో పాటు అవసరమైన కనీస సదుపాయాలు కల్పించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జామా మసీద్ పెద్దలు ఇమామ్ మహమ్మద్ మెహమూద్, ఆరిఫ్, సయ్యద్ మోసిన్, తాజుద్దీన్, ముస్లిం మత పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, సురేష్, ప్రకాష్, జనార్దన్, ప్రభాకర్, కన్నా, వీరేశం, దేవేందర్, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలి

**జోనల్ కమిషనర్‌కు వినతి**



**మల్కాజిగిరి, జులై 30( నినాదం):** మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జయగిరి న్యూ వెంకటేశ్వర నగర్, జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ తదితర ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ గురువారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్, వెంకటేశ్వర నగర్ తదితర ప్రాంతాలలో అంతర్గత రోడ్లు, బాక్స్ డ్రైవ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాము యాదవ్ మాట్లాడుతూ సానుకూలంగా స్పందించిన కమిషనర్ తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ వెంకటేశ్వర నగర్ కాలనీవాసులు బాలయ్య, రమేష్ కుమార్ పాల్, లడ్డు జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ కాలనీవాసులు, బిఆర్ఎస్ నాయకులు మల్లేష్, రాజా, భాను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం





**రాజేంద్రనగర్, జూలై 30 (నినాదం):** రానున్న వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో ప్రశాంత వాతావరణంలో, విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశించారు. గురువారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో వినాయక ఉత్సవాల ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఉత్సవాల సందర్భంగా భక్తులకు, మండప నిర్వాహకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జీహెచ్ఎంసీ, పోలీసు, విద్యుత్, రెవెన్యూ, జలమండలి తదితర ప్రభుత్వ శాఖల అధికారులు ఒకరికొకరు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసే ప్రాంతాలు, నిమజ్జన ఊరేగింపు సాగే ప్రధాన మార్గాల్లో గుంతలను పూడ్చి రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలి. పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా ఉండాలి. నిమజ్జనం జరిగే చెరువులు, కృత్రిమ కుంటల వద్ద తగినన్ని క్రేన్లు అందుబాటులో ఉంచాలి. నిరంతర విద్యుత్ సరఫరా కోసం భారీ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించేలా విస్తృత అవగాహన కల్పించాలి. మండపాల నిర్వాహకులు సైతం నిబంధనలు పాటిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో అధికారులకు పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరారు.

## సాయిబాబా దేవాలయంలో మంత్రి శ్రీధర్ బాబు, మధుయాష్కి గౌడ్ పూజలు

**ఎల్బీనగర్, జూలై 30,(నినాదం):** రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ గురువారం దిల్ షుక్ నగర్ సాయిబాబా దేవాలయంలో సాయినాథుడిని దర్శించుకున్నారు. ఆలయంలో అభిషేకంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు, మధుయాష్కిల చేత బంగారు కిరీటం, బంగారు బిల్లపత్ర మాలను స్వామివారికి ప్రతిష్టింపజేశారు. ఈ సందర్భంగా పండితులు వారికి ఆశీర్వాదం అందించగా.. దేవాలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీపీసీసీ స్పోక్స్ పర్సన్ వేదిరె యోగేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు తులసి శ్రీనివాస్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు సునీల్ బాబు, మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ యాదవ్, శశిధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ప్రేమ్ నాథ్ గౌడ్, సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్ లింగయ్య, నాయకులు బాబ్బారి ఆనంద్ గౌడ్, దాము మహేందర్ యాదవ్, నాగార్జున రెడ్డి, శరత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్‌లో సిటీ మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల ప్రారంభం

తొలి దశలో మూడు మార్గాల్లో సేవలు.. ప్రజా రవాణాను మరింత బలోపేతం చేస్తాం : రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్, జూలై 30(నినాదం):** కరీంనగర్ నగర ప్రజలకు మెరుగైన ప్రజా రవాణా సేవలు అందించేందుకు కరీంనగర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్‌లో సిటీ మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యేలు డాక్టర్ మేడిపల్లి సత్యం, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి కరీంనగర్ బస్ స్టేషన్ నుంచి వాగేశ్వరి కళాశాల వరకు సిటీ బస్సులో ప్రయాణించారు. తొలి దశలో కరీంనగర్--వాగేశ్వరి కళాశాల, కరీంనగర్--చింతకుంట, కరీంనగర్--కొత్తపల్లి హవేలీ మార్గాల్లో సిటీ మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు నడపనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కరీంనగర్ నగరంలో చాలా కాలంగా ఉన్న సిటీ బస్సుల డిమాండ్‌ను నెరవేర్చినట్లు చెప్పారు. విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, ఉపాధి కోసం నగరానికి వచ్చే ప్రజలకు ఈ సేవలు ఎంతో



ఉపయోగపడతాయని పేర్కొన్నారు. చింతకుంట, ఒద్యారం, కొత్తపల్లి, వాగేశ్వరి విద్యాసంస్థల ప్రాంతాలకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడుతుందన్నారు. ప్రతిమ, చల్మెడ, మానకొండూరు వైపు ఉన్న వైద్య కళాశాలలకు కూడా త్వరలో బస్సు సేవలను విస్తరిస్తామని, ప్రయాణికుల ఆదరణను బట్టి అవసరమైతే అదనపు బస్సులు, రాత్రింబవళ్లు సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటున్నారని, రాష్ట్రవ్యాప్తంగా కొత్త మార్గాల్లో బస్సులు నడపడమే కాకుండా కొత్త బస్సుల కొనుగోలు, సిబ్బంది నియామకాలు, పెండింగ్ బకాయిల చెల్లింపులు కూడా చేపట్టామని తెలిపారు. ప్రతి గ్రామానికి బస్సు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రతిరోజూ ఆర్టీసీ బస్సులు సుమారు 35 లక్షల కిలోమీటర్లు ప్రయాణిస్తూ 65 లక్షల మంది ప్రయాణికులకు సేవలందిస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీసు కమిషనర్ గౌస్ ఆలం, ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ కుమార్ దేశాయ్, మున్నూరు కాపు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గంగాధర పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ గౌష్ ఆలం

సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, పెండింగ్ కేసుల సత్వర దర్యాప్తు, గ్రామస్థాయి పోలీసింగ్‌పై ప్రత్యేక ఆదేశాలు

**కరీంనగర్, జూలై 30(నినాదం):** కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని గంగాధర పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ గురువారం వార్షికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు ఎస్సై వంశీకృష్ణ మొక్కను అందించి స్వాగతం పలకగా, సాయుధ దళం గౌరవ వందనం సమర్పించింది. తనిఖీలో భాగంగా స్టేషన్ పరిసరాలు, పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు, సిబ్బంది విధుల నిర్వహణ, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. నమోదైన కేసుల వివరాలను లిలినేరాలు--నేరస్థుల సమాచార వ్యవస్థ (సీసీటీఎన్ఎస్)లిలిలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. రాష్ట్ర పోలీసు శాఖ వినియోగిస్తున్న సీసీటీఎన్ఎస్--2.0, పిటిషన్ నిర్వహణ వ్యవస్థ, ఈ-సమన్లు, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్యం, టెక్ డాటం, ఐరాడ్, దర్పణ్, సీఈఐఆర్, సైబర్ నేరాల నిర్వహణ వ్యవస్థలు, కాల్ డేటా రికార్డులు తదితర సాంకేతిక వ్యవస్థలపై పూర్తి అవగాహన పెంపొందించుకొని రోజువారీ విధుల్లో సమర్థంగా వినియోగించాలని సూచించారు. స్టేషన్‌కు కేటాయించిన పరికరాలు, బ్లూ కోల్ట్స్ సిబ్బంది వినియోగిస్తున్న పోర్టబుల్ వేలిముద్రల పరికరాన్ని పరిశీలించారు. ప్రాథమిక సమాచార నివేదికల నమోదుపై సమీక్ష నిర్వహించి, పెండింగ్ కేసుల ఆలస్యానికి గల కారణాలను తెలుసుకున్నారు. దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి, సైబర్ నేరాల దర్యాప్తుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రజలకు కనిపించే విధంగా పోలీసింగ్‌ను మరింత సమర్థంగా



అమలు చేయాలని సూచించారు. గంగాధర పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను సెక్టార్లు, ఉపసెక్టార్లుగా విభజించి గ్రామ పోలీసు అధికారులను నియమించాలని, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించి ప్రతి నెల వారి తాజా వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో రూరల్ ఏసీపీ విజయకుమార్, చొప్పదండి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ కుమార్, గంగాధర ఎస్సై వంశీకృష్ణతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అటవీ శాఖ వ్యాసరచన పోటీల్లో
# పారమిత విద్యార్థుల ప్రతిభ

జీవ వైవిధ్యంలో పులుల పాత్రపై జిల్లా స్థాయిలో మూడు ప్రథమ బహుమతులు కైవసం



**కరీంనగర్, జూలై 30(నినాదం):** తెలంగాణ అటవీ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ డీర్ పార్క్‌లో "జీవ వైవిధ్యంలో పులుల పాత్ర" అంశంపై నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. 9వ తరగతి విభాగంలో చింతల శ్రీనిధి, 8వ తరగతిలో తుమ్మ శ్రీ శ్రాన్వి, 7వ తరగతిలో యశస్వి పోలుసాని ప్రథమ బహుమతులు సాధించారు. పులుల సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ, పర్యావరణ సమతుల్యతలో వాటి ప్రాధాన్యాన్ని తమ వ్యాసాల్లో సమగ్రంగా వివరించి న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉప అటవీ సంరక్షణాధికారి ఎస్. సత్యనారాయణ, కరీంనగర్ అటవీ పరిధి అధికారి షౌకత్ హుస్సేన్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లో అటవీ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం అవసరమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ ఈ. ప్రసాదరావు విద్యార్థులను అభినందిస్తూ, పుస్తక విజ్ఞానంతో పాటు ప్రకృతి సంరక్షణ పట్ల బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, వి.యు.ఎం. ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీకర్, సమన్వయకర్త దీప్తి రాణి, ఉపాధ్యాయులు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్వోబీ పనులజాప్యంపై కేంద్రమంత్రి సంజయ్ ఆగ్రహం

ప్రత్యామ్నాయ రహదారి, కల్వర్టు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశం.
భూసేకరణ ఆలస్యమే ప్రధాన కారణమని అధికారుల వివరణ

**కరీంనగర్, జూలై 30(నినాదం):** తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్‌బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణ పనులు ఆలస్యమవడంతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్న నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్వోబీ సమీపంలోని కల్వర్టులో ఓ వృద్ధురాలు పడిపోయిన ఘటనపై స్పందించిన ఆయన, ప్రజలకు ప్రత్యామ్నాయ సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం ఎందుకు జరిగిందని రహదారులు-భవనాల శాఖ అధికారులు, కాంట్రాక్టర్‌ను ప్రశ్నించా రు. అధి కారులు స్పందిస్తూ, ఆర్వోబీ నిర్మాణానికి అవసరమైన భూసేకరణలో తీవ్ర జాప్యం జరగడం వల్లే పనులు ఆలస్యమయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో భూసేకరణ పూర్తికాకపోగా, ప్రస్తుతం ఆ ప్రక్రియ



వేగవంతమైందని, త్వరలోనే నోటిఫికేషన్ జారీ కానుందని వెల్లడించారు. అలాగే నిర్మాణ సమయంలో ప్రత్యామ్నాయ బీటీ రహదారి, కల్వర్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయక పోవడంతో ఆ పనులు నిలిచిపోయాయని వివరించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ న్యూఢిల్లీ నుంచి కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావుతో ఫోన్‌లో మాట్లాడి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మంత్రి ఆదేశాల మేరకు మేయర్ కొలగాని శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆర్వోబీ ప్రాంతాన్ని పరిశీలించి, రాష్ట్ర ప్రభుత్వం నిధులు అందించని నేపథ్యంలో మున్సిపల్ కార్పొరేషన్ నిధులతోనే బీటీ రహదారి, కల్వర్టు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, సేతు బంధన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం పూర్తి నిధులు సమకూర్చినప్పటికీ పనులు ఎందుకు ఆలస్యమయ్యాయని బండి సంజయ్ ప్రశ్నించగా, భూసేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని కాంట్రాక్టర్ వివరించారు. వచ్చే ఆరు నెలల్లో ఒక వైపు నిర్మాణ పనులను పూర్తి చేసి, ఒప్పందం ప్రకారం వచ్చే ఏడాదిలోగా మొత్తం ఆర్వోబీ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు.

# ఉద్యోగ హామీలు అమలు చేయాలంటూ బీజేవైఎం నిరసన

ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్

**కరీంనగర్, జూలై 30(నినాదం)** తెలంగాణ చౌక్ వద్ద గురువారం భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) జిల్లా శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ల విధానానికి నిరసనగా ఆందోళన నిర్వహించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి, నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేరెళ్ల ప్రవీణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సంగ నరేష్ పాల్గొని మాట్లాడుతూ, అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగాల క్యాలెండర్, మెగా డీఎస్సీ



వంటి హామీలు నెరవేర్చకుండా యువతను నిరాశకు గురిచేసిందన్నారు. ఇటీవల విడుదల చేసిన పోలీసు ఉద్యోగాల నోటిఫికేషన్ కూడా నిరుద్యోగుల అంచనాలకు అనుగుణంగా లేదని, తూతూమంత్రంగా నోటిఫికేషన్లు విడుదల చేస్తూ యువత ఆశలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆరోపించారు. ఎన్నికల హామీల మేరకు అన్ని శాఖల్లో ఖాళీలను భర్తీ చేస్తూ వెంటనే సమగ్ర ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా యువతను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి శశిధర్ రెడ్డి, నక్క ప్రమోద్, గుర్రం వెంకటేష్ గౌడ్, చిక్కుల కిరణ్, గడ్డం అరుణ్, మణిదీప్, రాహుల్ రెడ్డి, జాగిరి రాజేందర్‌తో పాటు బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా చేనేతసెల్‌అధ్యక్షునిగా
# బండారి సదానందం



**జమ్మికుంట, జూలై 30 (నినాదం):** చేనేత సెల్ రాష్ట్ర శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా చేనేత అధ్యక్షునిగా హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన బండారి సదానందం నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీని చేనేత సహకార సంఘంలో బలోపేతం చేయాలని ఏ సమయంలోనైనా అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు సహాయ సహకారాలతో ఈ పదవి వచ్చిందని ఆయన సూచన మేరకు చేనేత సంఘాన్ని బలోపేతం చేస్తానని సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నేరెళ్ల మహేందర్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, కన్నబోయిన మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.180 కోట్ల భూగర్భ టెండర్లపై సమగ్ర విచారణ జరపించాలి

మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపణలు

**కరీంనగర్, జూలై 30(నినాదం):** నగరంలో రూ. 180 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న భూగర్భ మురుగునీటి పారుదల (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ) ప్రాజెక్టు టెండర్ ప్రక్రియపై మాజీ మేయర్, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తీవ్ర ఆరోపణలు చేశారు. టెండర్ వ్యవహారంలో రూ. 40 నుంచి రూ. 50 కోట్ల వరకు అక్రమ లావాదేవీలు జరిగి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తం చేస్తూ, కమిషన్ల కోసమే కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. బుధవారం హోటల్ తారక్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం జీవో 745 ద్వారా రూ. 180 కోట్ల నిధులు కేటాయించిన నేపథ్యంలో టెండర్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. అయితే గతంలో అదనపు ధర (ఎక్సెస్) కారణంగా రద్దు చేసిన టెండర్‌ను మళ్లీ అదే కాంట్రాక్టర్‌కు కేటాయించడం అనేక అనుమానాలకు తావిస్తోందని ప్రశ్నించారు. రూ. 50 లక్షల పనులకు ఒక నిబంధన, రూ. 180 కోట్ల పనులకు మరో నిబంధన ఎందుకని నిలదీశారు. తాను చేస్తున్నవి ఆరోపణ లేనని, వాటిపై ప్రభుత్వం స్వతంత్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. టెండర్ ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు జరగకపోతే సంబంధిత వివరాలను బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గతంలో స్మార్ట్ సిటీ కింద చేపట్టిన పనులపైనా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో తనిఖీ గదులు (ఇన్‌స్పెక్షన్ చాంబర్లు), ప్రధాన మురుగునీటి మార్గాలతో అనుసంధానాలు సరిగా లేవని ఆరోపించారు. గత పనుల నాణ్యత, ప్రజలకు అందిన ప్రయోజనాలపై సమీక్ష నిర్వహించకుండా మళ్లీ అదే సంస్థకు భారీ పనులు అప్పగించడం సమంజసం కాదన్నారు. అలాగే గతంలో ఇదే సంస్థపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఫిర్యాదు చేశారని గుర్తుచేస్తూ, ఇప్పుడు అదే సంస్థకు భారీ టెండర్ ఎలా దక్కిందో ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. టెండర్ వ్యవహారంలో కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య కుమ్మక్కు ఉందనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్న ఆయన, గత టెండర్ రద్దు నుంచి తాజా టెండర్ కేటాయింపు వరకు జరిగిన మొత్తం ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపి నివేదికను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. నగరంలోని



సీతారాంపూర్, కిసాన్‌నగర్, అలుగునూరు ప్రాంతాల్లో ఇప్పటికే ఉన్న మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్‌టీపీలు) పనితీరు, వాటి అనుసంధానంపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.
ప్రస్తుతం ఉన్న వ్యవస్థను సమీక్షించకుండా కొత్త ప్రాజెక్టు చేపట్టడం వల్ల ఆశించిన ప్రయోజనం ఉండదన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని భూగర్భ మురుగు నీటి ప్రాజెక్టును సమగ్ర ప్రణాళికతో అమలు చేయా లని, టెండర్ ప్రక్రియలో అవకతవకలు జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్దార్ రవీందర్ సింగ్ డిమాండ్ చేశారు. అవసరమైతే ప్రజల తరఫున న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో మైఖేల్ శ్రీనివాస్, దండే రాము, తదితరులు పాల్గొన్నారు.

# విలాసాగర్‌లో ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

హాజరైన ప్రభుత్వ అధికారులు..
అంటరానితనం కులవివక్ష నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత



**జమ్మికుంట, జూలై 30 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో గురువారం పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో జమ్మికుంట తహసిల్దార్ సుధాకర్ ఎస్సై రవికుమార్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలో ప్రతినెల 30వ తేదీన ఒక గ్రామంలో మండల స్థాయి అధికారుల ప్రజాప్రతినిధుల అంబేద్కర్ సంఘాల సభ్యులతో కలిసి ఎస్సీ ఎస్టీ లపై కుల వివక్ష అంటరానితనం ప్రార్థన మందిరాలలో ప్రవేశ నిరాకరణ లాంటి ఘటనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని కుల వివక్ష అంటరానితనం రెండు గ్లాసుల విధానం లాంటి సామాజిక దురాచారాల కు సమాజంలో ఎలాంటి స్థానం లేదని పేర్కొన్నారు. గ్రామాల్లో సామాజిక సమానత్వాన్ని పెంపొందించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎస్సీ ఎస్టీలపై ఎలాంటి వివక్ష జరిగిన వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కుల మతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జీవించాలని భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీకాంత్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శి బి విష్ణు కుమార్ గ్రామ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఎన్సీసీ గణతంత్ర దినోత్సవ
# పరేడ్ ఎంపిక శిబిరం

క్రమశిక్షణ, నాయకత్వం, దేశభక్తితోనే ఢిల్లీ పరేడ్‌కు




అవకాశం లభిస్తుందని ఎన్సీసీ అధికారుల సూచన

**కరీంనగర్, జులై30(నినాదం):** కరీంనగర్‌లోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో ఎన్సీసీ గణతంత్ర దినోత్సవ పరేడ్ ఎంపిక శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్సీసీ అధికారులు క్యాడెట్ల ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అధికారులు మాట్లాడుతూ, ఎన్సీసీలో చేరడం కేవలం ధ్రువపత్రం కోసం మాత్రమే కాదని, క్రమశిక్షణ, నాయకత్వం, దేశభక్తి, సేవాభావం వంటి జీవిత విలువలను అలవర్చుకునే అవకాశమని పేర్కొన్నారు. ఢిల్లీలోని కర్తవ్య పథ్‌పై గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడం ప్రతి ఎన్సీసీ క్యాడెట్‌కు అత్యున్నత జాతీయ గౌరవమని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది క్యాడెట్లలో క్రమశిక్షణ, పరేడ్ నైపుణ్యం, శారీరక దారుఢ్యం, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వం వంటి అంశాల్లో ప్రతిభ కనబరిచిన కొద్దిమందికే ఈ అవకాశం దక్కుతుందని వివరించారు. రాష్ట్ర, గ్రూపు, డైరెక్టరేట్ స్థాయిల్లో నిర్వహించే కఠిన ఎంపిక శిబిరాలను విజయవంతంగా పూర్తి చేసిన వారే ఢిల్లీ పరేడ్‌కు ఎంపిక అవుతారని తెలిపారు. విద్యార్థులంతా ఎన్సీసీ అధికారులు సూచించిన విధివిధానాలను పాటించి అర్హత సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లెఫ్టినెంట్ కల్నల్ కృష్ణమూర్తి (సంగారెడ్డి), హవీల్దార్ దేవేంద్ర సింగ్ (ఆదిలాబాద్), సుబేదార్ జంగ్‌బాజ్ ఖాన్, సుబేదార్ సునీల్ కుమార్ (నిజామాబాద్), పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్ష ప్రభావిత ప్రాంతాల్లో మేయర్,
# డిప్యూటీ మేయర్ క్షేత్రస్థాయి పరిశీలన

నీటి నిల్వ నివారణకు తక్షణ చర్యలు..
అధికారులకు పలు సూచనలు



**కరీంనగర్, జులై 27(నినాదం ):** నగరంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గురువారం మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నగరంలోని పలు వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ రోడ్డులోని ప్రధాన మురుగు నీటి కాలువను తనిఖీ చేసి, వర్షపు నీరు రోడ్డుపై నిల్వ కాకుండా మురుగు కాలువలోకి సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. స్థానికంగా ఉండి సిబ్బందితో కలిసి కాలిబాటల నీటి ప్రవాహ రంధ్రాలను తెరిపించి నీటి పారుదలను మెరుగుపరిచారు. అనంతరం నగరపాలక సంస్థ అధికారులకు, సిబ్బందికి వర్షపు నీటి పారుదలపై అప్రమత్తంగా ఉండాలని, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని మేయర్ పలు సూచనలు చేశారు. అఈ కార్యక్రమంలో డీఈ లచ్చిరెడ్డి, విపత్తు నిర్వహణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో ట్రాఫిక్ అవుట్‌పోస్ట్ ప్రారంభం

ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి మరో కీలక అడుగు
త్వరలో అదనపు సిబ్బంది.. హెల్మెట్ ధరించడం తప్పనిసరి: సీపీ






**హుస్నాబాద్, జూలై 30( నినాదం);-** హుస్నాబాద్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ అవుట్‌పోస్ట్‌ను కమిషనర్ ఆఫ్ పోలీస్ రష్మీ పెరుమాళ్ ప్రారంభించారు. రిబ్బన్ కత్తిరించి అవుట్‌పోస్ట్‌ను ప్రారంభించిన అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులను నివారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ అవుట ్పోస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



ఇప్పటికే ట్రాఫిక్ అవుట్‌పోస్ట్ ద్వారా విధులు కొనసాగుతున్నాయని, గతంలో ట్రాఫిక్ విభాగానికి ప్రత్యేక స్థలం లేక ఇబ్బందులు ఎదురయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుతం పూర్తిస్థాయిలో అవుట్‌పోస్ట్ అందుబాటులోకి రావడంతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని, త్వరలోనే అద నపు సిబ్బందిని కూడా కేటాయిస్తామని వెల్లడించారు. పట్టణ ప్రజలు, వాహనదా రులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాలను నివారించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, హుస్నాబాద్ ఏసీపీ సదానందం, హుస్నాబాద్ సీఐ శ్రీధర్, చేర్యాల సీఐ రమేష్, ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, డివిజన్ ఎస్ఐలు లక్ష్మారెడ్డి, అభిలాష్, మహేష్, ప్రశాంత్ తదితర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్

వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులు, కేసుల పురోగతిపై సమీక్ష
గ్రేవ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని.. సీసీటీవీలు, ఉద్యోగమిత్ర పోర్టల్‌పై అవగాహన కల్పించాలని ఆదేశం





**హుస్నాబాద్, జూలై 30( నినాదం):** వార్షిక తనిఖీల్లో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ గురువారం హుస్నాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కార్యాలయానికి చేరుకున్న కమిషనర్‌కు పోలీసులు గౌరవ వందనం సమర్పించగా, అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలను పరిశీలించిన సీపీ పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసుల వివరాలను నిశితంగా తనిఖీ చేశారు. అనంతరం హుస్నాబాద్ ఏసీపీ సదానందంకు పలు కీలక ఆదేశాలు జారీ చేస్తూ ఎస్సీ, ఎస్టీ, పోక్సోతో పాటు ఇతర గ్రేవ్ కేసుల దర్యాప్తును నిర్ణీత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కార్యాలయానికి సంబంధించిన అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ పారదర్శకంగా నిర్వహించాలని, ఫిర్యాదుదారులతో ఓపికగా మాట్లాడి వారి సమస్యలను వినడంతో పాటు బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందించి త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. అలాగే సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సిద్దిపేట పోలీస్ ఉద్యోగమిత్ర పోర్టల్‌ను యువత సద్వినియోగం చేసుకునేలా ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసీపీ సదానందం, హుస్నాబాద్ సీఐ శ్రీధర్, చేర్యాల సీఐ రమేష్, ఎస్ఐలు మహేష్, లక్ష్మారెడ్డి, ప్రశాంత్, అభిలాష్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలోని అన్ని కార్యాలయాలు ఈ ఆఫీస్ ద్వారానే ఫైళ్ళు పంపించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, జూలై 30 (నినాదం):** జిల్లాలో అన్ని కార్యాలయాలు, మండల కార్యాలయాలు ఈ ఆఫీస్ ద్వారా మాత్రమే ఫైళ్ళు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపిఓ లు, ఎ.పి.యం లతో ఆయా సంక్షేమ పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ ఆఫీస్, ఇందిరమ్మ ఇళ్ల గుడిసెల సర్వే, ఎస్.ఐ.ఆర్, భూభారతి పెండింగ్ కేసులు, పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల అందజేత తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లాలో అన్ని కార్యాలయాలు తమ ఫైళ్ళను ఈ ఆఫీస్ ద్వారా మాత్రమే పంపించాలని కోరారు. ముఖ్యంగా భూభారతి ఫైళ్ళు ఈ ఆఫీస్ ద్వారానే రావాలని ఆదేశించారు. అన్ని మండల కార్యాలయాలు ఈ ఆఫీస్ కు మారాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పై సమీక్షిస్తూ గుడిసెలు లేని జిల్లాగా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం గుడిసెలు ఉన్న పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని ఆయా మండలాలకు లక్ష్యం నిర్దేశించి సర్వే బాధ్యతను ఎంపీడీఓలకు ఇవ్వడం జరిగిందన్నారు. సర్వే ఆఫీసర్ల ద్వారా గుడిసెలు ఉన్న ఇళ్లను సర్వే చేయించి త్వరగా



నివేదిక ఇస్తే పరిపాలన మంజూరు ఉత్తర్వులు జారీ చేస్తామని చెప్పారు. రెండు మూడు రోజుల్లో సర్వే పూర్తి చేసి చెక్ లిస్ట్ పంపించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయి ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంకా పనులు ప్రారంభించని పేద ప్రజలతో మాట్లాడి ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా చూడాలని, అవసరమైన వారికి మహిళా సంఘాల నుండి బ్యాంకు రుణాలు ఇప్పించాలని సూచించారు. ఎస్.ఐ ఆర్ గడువు మరో మూడు రోజులు మాత్రమే మిగిలి ఉందని, ఇంకా పెండింగ్ లో ఉన్న ఎన్యూమరేషన్ లను త్వరతగతిన పూర్తి చేయాలని వెల్లడించారు. ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వని ఓటర్లను గుర్తించి ఫారాలు తీసుకొని డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక్క ఓటరు కూడా నా దగ్గరికి రాలేదు.. ఫారం తీసుకోలేదని ఫిర్యాదు రావద్దని హెచ్చరించారు. అదేవిధంగా భూభారతికి సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని చెప్పారు. ఒక్కో తహసిల్దార్ వారిగా పెండింగ్ లో ఉన్న భూభారతి ఫైళ్ళ పై సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 7లోగా అన్ని పెండింగ్ ఫైళ్లు క్లియర్ కావాలని, అన్ని ఈ ఆఫీస్ ద్వారా పంపించాలని కోరారు. జలసిరి పథకం కింద జిల్లాలో భూగర్భ జలాలు పెంచేందుకు వి.బి.జి.రాంజీ పథకం కింద అన్ని మండలాల్లో నీటి కుంటల ఏర్పాటుకు స్థలం చూసి పనులు మంజూరుకు ప్రతిపాదనలు పంపించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో 222 నీటి కుంటలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున వన మహోత్సవం మొక్కలు నాటి లక్ష్యం పూర్తి చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్లు ఎన్. ఖీమ్యా నాయక్, వినోద్ కుమార్, డిఆర్డీఓ పీడీ ఉమాదేవి, ఆర్డీఓ సుబ్రమణ్యం, డి.పి.ఒ రఘునాథ్ రెడ్డి, డిప్యూటీ సిఈఓ రామ మహేశ్వర్ రెడ్డి, హౌసింగ్ పీడీ విటోబా తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి నాటికి పతంజలి పాం ఆయిల్ ప్రాసెసింగ్ కంపెనీ నిర్మాణాన్ని పూర్తి చేయాలి



- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**నల్లగొండ ప్రతినిధి, జులై 30 (నినాదం):** నల్గొండ జిల్లా రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్న పతంజలి పామ్ ఆయిల్ ప్రాసెసింగ్ కంపెనీ నిర్మాణ పనులను వచ్చే సంక్రాంతి నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, అనుముల మండలం, యాచారం గ్రామంలో 39 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణంలో ఉన్న పతంజలి పామ్ ఆయిల్ ప్రాసెసింగ్ కంపెనీ పనులను పరిశీలించారు. నిర్మాణ యంత్రాల ఏర్పాటు, మౌలిక సదుపాయాలు, విద్యుత్ కనెక్షన్, ప్రాసెసింగ్ విభాగాలు, పార్కింగ్, ప్రధాన ప్రవేశ ద్వారం తదితర అంశాలను పరిశీలిస్తూ అధికారులను, కంపెనీ ప్రతినిధులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పతంజలి యాజమాన్య ప్రతినిధులు స్పందిస్తూ మిల్లుకు అవసరమైన యంత్రాలలో సుమారు 90 శాతం ఇప్పటికే సైట్‌కు చేరుకున్నాయని, సివిల్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. హైటెన్షన్ (ు) విద్యుత్ కనెక్షన్ ఏర్పాటుకు సంబంధించిన పనులు కూడా జరుగుతున్నాయని, మిగిలిన యంత్రాల ఏర్పాటు, అంతర్గత అభివృద్ధి పనులు పూర్తి చేసి వచ్చే సంక్రాంతి నాటికి పరిశ్రమను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్‌కు వివరించారు. జిల్లా హార్టికల్చర్ అధికారి టి. శేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, శాస్త్రవేత్త రాములమ్మ, పతంజలి ప్రతినిధులు సంగని కుమార్, బి యాదగిరి , బొబ్బిలి వినాయక, అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## గూడు కూలింది..

### వర్షాలకు ఒంటరి మహిళ ఇల్లు నేలమట్టం
### ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు



**మహాముత్తారం, జూలై 30 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కొత్త రేగులగూడెం గ్రామానికి చెందిన కాపుల లక్ష్మి అనే ఒంటరి మహిళ నివాసం ఉంటున్న పెంకుటిల్లు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కూలిపోయింది. ఇల్లు నేలమట్టం కావడంతో ఆమె ఒక్కసారిగా నిరాశ్రయురాలిగా మారింది. ఇంటి శిథిలాల మధ్య మిగిలిన సామగ్రిని చూసుకుంటూ కన్నీటి పర్యంతమైన లక్ష్మి, ప్రస్తుతం తలదాచుకునే స్థలం కూడా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రాణభయంతో కాలం గడుపుతున్నానని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం వెంటనే స్పందించి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆర్థిక సహాయం అందించాలని లక్ష్మి వేడుకుంది. అధికారులు గ్రామాన్ని సందర్శించి నష్టాన్ని అంచనా వేసి తక్షణ సాయం అందించాలని గ్రామస్థులు కూడా కోరుతున్నారు. ఇటువంటి దుర్ఘటనల్లో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ ఉపశమనం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## డ్రగ్స్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

**హన్మకొండ ,జూలై 30, (నినాదం):** వర్ధన్నపేట నియోజకవర్గంలోనీ గ్రామాలలో డ్రగ్స్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే మాజీ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అధికారులను ఆదేశించారు. హసన్ పర్తి ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మండల స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు ఎమ్మెల్యేకు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచులు,అధికారులు సమన్వయంతో గ్రామ ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఎల్ నీనో ప్రభావం వల్ల రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన కల్పించాలనీ సూచించారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో భాగస్వామ్యమై



ప్రజలకు అందుతున్నాయో లేదో అధికారుల దృష్టికి తీసుకోపోవాలని ఆయన తెలిపారు. తడి,పొడి చెత్తపై ఇప్పటికే గ్రామాలలో అవగాహన కల్పించమని,అయినప్పటికీ వాటిని పాటించడం లేదని ఇందులో సర్పంచులు సంబంధిత అధికారులు సమన్వయంతో ఉదయం వాకింగ్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసుకొని గ్రామ ప్రజలకు మరోమారు అవగాన కల్పించాలన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తితే అధికారులు తక్షణమే పరిష్కరించాలనీ అధికారుల ఆదేశించారు. గ్రామాల్లో చెట్లను నాటే కార్యక్రమం ఉద్యమంలా చేపట్టాలని సర్పంచులకు,అధికారులకుపిలుపునిచ్చారు. వైద్య,విద్య,వ్యవసాయ విషయంలోఎప్పటికప్పుడు అధికారులు గ్రామ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో 16 అంశాలపై మాట్లాడి, సర్పంచులతో,అధికారులతో చర్చించారు. అనంతరం రేపు రిటైర్మెంట్ కాబోతున్న ఎంపివో కరుణాకర్ రెడ్డికి అధికారులు,సర్పంచులతో కలిసి ఎమ్మెల్యే ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సేవలందించినందుకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శేషాద్రి,డీఆర్డీవో పిడి శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్మోహన్,మండల అధ్యక్షులుఅశోక్,ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాకేష్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి,సర్పంచులు,ఎంపీడీఓ,ఎమ్మార్వో, ఎంయివో, డిఈలు,ఏఈలు, ఏవోలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా తీజ్ పండగ సంబరాలు

### ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్



**మిర్యాలగూడ జులై 30(నినాదం ):** అడవిదేవులపల్లిమండలం జిలకరకుంట తండాగ్రామపంచాయతీలో నిర్వహించిన తీజ్ పండుగ సంబరాల్లో గురువారం తెలంగాణ శాసన మండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ హాజరైనారు. ఈ సందర్భంగా తండా మహిళలు సంప్రదాయ బంజారా వేషధారణలో తీజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించగా శు భాకాంక్షలు తెలియజేసివారి ఆనందంలోభాగస్వామ్యమయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వానలు కురవాలి..
## పంటలు పండాలని పూజలు



**నూతనకల్,జూలై 30 (నినాదం):** మండల పరిధిలో బక్కహేమ్లు తండ గ్రామంలో డప్పుల సప్పులు,సౌండ్ సిస్టంతో గురువారం వర్షం కోసం గుట్టులో ఉన్న లక్ష్మీనరసింహస్వామి, ఆంజనేయస్వామి,గండి మైసమ్మ దేవతలకు వరుణుడు కరుణించాలని విస్తారంగా వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు నిర్వహించి. దేవతలకు బెల్లం నెయ్యి చేసిన పాయసం సమర్పించారు. సర్పంచ్ కృష్ణ నాయక్.. మాట్లాడుతూ దేవుళ్ళ ఆశీస్సులు ఉమ్మడి తండ ప్రజలపై ఉండాలని రైతులు వేసిన పంటలు బాగా పండి ధాన్య సిరులతో తులతూగాలని గిరిజనులు దేవుని ప్రార్థించారు. ఈ నాటి కార్యక్రమంలో సురేందర్, సైదా, రవి,సోమ్లు,పాచ్య, బాల్సింగ్, గిరిజన నాయకులు,మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

- లబ్ధిదారులు ఇల్లు త్వరగా నిర్మించుకోవాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**అమరచింత, జూలై 30, (నినాదం):** ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన గృహ నిర్మాణాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు అందించేదా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఆయన అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్ తో కలిసి ఆత్మకూర్, అమరచింత మండలాలలో ఇళ్ల పురోగతిపై అధికారులతో సమీక్ష జరిపారు. మండలాలలో గుడిసెల్లో నివసించే వారిని పూర్తిస్థాయిలో ధృవీకరించి అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ లాగిన్ లో మా వద్దకు పంపాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూర య్యి కూడా ఇప్పటివరకు నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారుల జాబితాను పరిశీలించి వారిని వెంటనే నిర్మాణాలు ప్రారంభించేలా చైతన్యం కల్పించాలని ఆదేశించారు. ఆర్థిక కారణాలతో నిర్మించుకోలేని పరిస్థితి ఉంటే వారికి స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలను ఇప్పించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఒకవేళ మంజూరైన గృహాన్ని నిర్మించుకునేందుకు



లబ్ధిదారులకు ఆసక్తి చూపకపోతే సంబంధిత నిబంధనల ప్రకారం వారి మంజూరులను రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తద్వారా ఆ గృహాన్ని మరో అర్హులైన నిరుపేద కుటుంబానికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆత్మకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అక్కడ నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులను పరిశీలించారు. నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలతో నివేదిక సిద్ధం తయారు చేసి అందజేయాలని పాఠశాల అధికారుల ఆదేశించారు. అవసరమైన చర్యలు తీసుకొని నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. అదే పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ మమేకమై పాఠశాలలో అందుతున్న భోజన వసతులను బోధన తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి 10వ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ ప్రోత్సహించారు. ఆత్మకూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణ స్థలాన్ని ఆయన పరిశీలించారు భవన నిర్మాణ నమూనాను పరిశీలించి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు అవసరమైన సూచనలను చేశారు. అనంతరం కలెక్టర్ పట్టణంలోని ఐదో వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న భయం జానకమ్మ అనే లబ్ధిదారుల ఇంటిని కలెక్టర్ సందర్శించారు ఇంటి నిర్మాణం పనుల గురించి లబ్ధిదారులతో ఆరాతీసి కలెక్టర్ వారికి అభినందనలు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆత్మకూరు పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ నమూనా గృహాన్ని సందర్శించి పరిశీలించారు. పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ విటోబా, ఆత్మకూరు అమరచింత తహసిల్దార్లు జెకె మోహన్, రవికుమార్ కమిషనర్లు నదీమ్, నరేష్ కుమార్ సంబంధిత శాఖ అధికారులు ఎంపీడీవోలు మున్సిపల్ అధికారులు ఇంజనీరింగ్ అధికారులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ జూలై 30 (నినాదం):** విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్‌లోని ఎంజేపీటీ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ ను మండల విద్యాశాఖ అధికారి తో కలిసి సందర్శించరు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ చేపడుతోందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే ఆగస్టు 15వ తేదీ వరకు ప్రతిరోజూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను సందర్శించి అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్
- అత్యవసరమైతేనే బయటకు రండి

**భూపాలపల్లి జూలై 30( నినాదం):** భూపాలపల్లి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు,వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు. రానున్న నాలుగు రోజులపాటు భారీ నుంచి అతిబారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అత్యవసర పరిస్థితులు మినహా ప్రజలు ఇల్ల నుంచి బయటకు రావద్దని ఆయన కోరారు. వాగులు, వంకలు, చెరువులు,నదులు, కల్వర్టులు,లో లెవెల్ బ్రిడ్జిల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు




తీసుకోవాలని సూచించారు. వరద నీరు ఉదృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాల్లో ప్రయాణాలు చేయరాదని, ప్రజలు భద్రత కోసం వరద ప్రభావిత ప్రాంతాలు లో లో లెవల్ బ్రిడ్జిల వద్ద జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఎస్పి సూచించారు. ప్రజలు ఉధృతంగా ప్రవహిస్తున్న,నీటిలోకి దిగరాదని, చేపల వేట కోసం వాగులు,చెరువులు,నదుల వద్దకు వెళ్ళవద్దని సూచించారు. నీటిలో మునిగిన కల్వర్టులు,వంతెనలు దాటేందుకు ప్రయత్నించవద్దని, పశు వులను మేతకు తీసుకు వెళ్ళేటప్పుడు, వ్యవసాయ పనులకు వెళ్లేటప్పుడు, ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అలాగే విద్యుత్తు స్తంభాలు,తెగిపోయిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండి సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని,శిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసించరాదని సూచించారు. అత్యవసరం కానీ దూర ప్రయాణాలను వాయిదా వేసుకోవడం మంచిదని, వాహనాల్లో అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించవద్దని తెలిపారు. వరద ప్రాంతాలు, వాగులు,చెరువులు,జలపాతాల వద్ద సెల్ఫీలు,రీల్స్ కోసం వెళ్లి ప్రాణాలను ప్రమాదంలో పెట్టవద్దని హెచ్చరించారు. జిల్లా ప్రజలందరూ పోలీసు,రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల తో పాటు ఇతర ప్రభుత్వ శాఖలు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## రోగులకు హెడ్ నర్స్ ఎవాంజెలిన్ సేవలు మరువలేనివి

### సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్





**వనపర్తి ప్రతినిధి, జూలై 30(నినాదం):** రోగులకు హెడ్ నర్స్ ఎవాంజెలిన్ సేవలు మరువలేనివని సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ ప్రశంసించారు. వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 40 సంవత్సరాల పాటు రోగులకు అంకితభావంతో సేవలు అందించిన హెడ్ నర్స్ చీఫ్ వై. ఎవాంజెలిన్ బుధవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఆమెకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవాంజెలిన్ సేవలు ఉత్తమం, అమూల్యమైనవని కొనియాడారు. ఎంతోమంది రోగులకు అమ్మలా సేవ చేసి ఆసుపత్రికి వెన్నుదన్నుగా నిలిచారని అన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా రోగుల సంరక్షణ కోసం చేసిన కృషి అభినందనీయమని, చిరునవ్వుతో ప్రతి రోగికి ధైర్యం చెప్పిన ఆమె మాటలు నేటికీ చెవుల్లో మారుమోగుతున్నాయని గుర్తు చేశారు. ఒక నర్సుగా మాత్రమే కాకుండా ఒక తల్లిగా, ఒక గురువుగా జూనియర్ నర్సులకు ఆదర్శంగా నిలిచారని, ఆమె క్రమశిక్షణ, అంకితభావం, మానవత్వం అందరికి స్ఫూర్తి నిస్తుందని పేర్కొన్నారు. కష్టమైన సమయాల్లో కూడా చిరునవ్వు చెదరనివ్వకుండా విధులు నిర్వహించారని ఆయన అభినందించారు. పదవీ విరమణ తర్వాత కుటుంబంతో ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. సాహితీ కళా వేదిక తరపున శాలువా, జ్ఞాపికతో ఎవాంజెలిన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి ప్రొఫెసర్ డాక్టర్ చంద్రమోహన్, ప్రొఫెసర్ డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ బంగారయ్య, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ రెడ్డి కుమారి, డాక్టర్ జావిద్, డాక్టర్ బండారు శ్రీనివాస్, సామాజికవేత్త గంధం నాగరాజు, విజయేందర్ రెడ్డి, రాజశేఖర్, సద్దాం, బిక్షపతి, రజనీ దేవి, గౌరీ దేవి, భాగ్యలక్ష్మి, దైవకృప పాల్గొన్నారు



## రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలి

### ఏ డి ఏ జగదీశ్వర్ రెడ్డి



**మిర్యాలగూడ, జూలై 30(నినాదం ):** లెనోవా పరిస్థితుల వల్ల రైతులు ఆరుతడి పంటలను వేసుకోవాలని మిర్యాలగూడ డివిజన్ వ్యవసాయ అధికారి జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని శ్రీనివాస్ నగర్ లో పెసర, బొబ్బర్లు పంటలు మరియు జీలుగ సాగు క్షేత్రాలను సందర్శించి పరిశీలించారు. మాట్లాడిన ఆయన, రానున్న ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా వరి వంటి అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా ప్రాంతానికి అనుకూలమైన అరుతడి పంటల సాగు (క్రాప డైవర్సిఫికేషన్ ) వైపు రైతులు మళ్లాలని సూచించారు. దీంతో వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని సాగు వ్యయాన్ని తగ్గించడంతో పాటు రైతులు స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు. జీలుగ పంటను పరిశీలించి, దీనిని పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగించడం వల్ల నేల సారవంతం పెరిగి, భూసార ఆరోగ్యం మెరుగుపడుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి రుషేంద్ర మణి మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# సంక్షేమ సేవలు మరింత సమర్థవంతంగా అందించాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి భువనగిరి జూలై 30 (నినాదం):** యాదాద్రి జిల్లా లో అంగన్వాడీల కేంద్రాల ద్వారా అందిస్తున్న సంక్షేమ సేవలు మరింత సమర్థవంతంగా అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం మినీ మీటింగ్ హల్ లో జిల్లా మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధ్యక్షతన సీడీపీఓలు, సూపర్‌వైజర్లతో బాల్య వివాహలు, తీవ్ర లోప పోషణ ఉన్నా పిల్లలు, రక్తహీనతతో ఉన్న గర్భిణీ స్త్రీలు, దత్తత, బాల కార్మికులు, అనాధ పిల్లల సంరక్షణ, పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల వారీగా లబ్ధిదారుల వివరాలు, తీవ్రమైన పోషకాహార లోపం (సాూవీ), (సామ్) మోస్తరు పోషకాహార లోపం (పీూవీ) (మామ్) ఉన్న చిన్నారుల వివరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి అంగన్‌వాడీ టీచర్ పిల్లల పోషకాహార స్థితిని సక్రమంగా అంచనా వేసే సామర్థ్యాన్ని కలిగి ఉండాలని, పిల్లల బరువులను



ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా గుర్తించిన (సామ్, మామ్)సాూవీ, పీూవీ పిల్లలను సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తీసుకెళ్లి వైద్యాధికారుల ద్వారా చికిత్స అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సూపర్ వైజర్ తమ పరిధిలో రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీల పూర్తి సమాచారాన్ని కలిగి ఉండి, వారికి అవసరమైన సేవలు అందేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాల నివారణలో చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు (ఎజూజ), (విసిపిసి) మండల బాలల పరిరక్షణ కమిటీలు (ఎం సి పి సి) (వీజూజ) చురుకుగా పనిచేసేలా ఫీల్డ్ స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. త్వరలో శాఖల వారీగా ఏర్పాటు చేసిన అన్ని కమిటీల సమావేశాలను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ, జిల్లాలో నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు అసంపూర్తిగా ఉన్న సఖి కేంద్రాలు మరియు అంగన్ వాడీ కేంద్రాల్లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కృతిక, సాత్విక్ నాయక్, జిల్లా సంక్షేమ అధికారి శ్రీనివాస్,సీడీపీఓలు శైలజ, వెంకటరమణ, స్వరాజ్యం, నాజీ, అనంతలక్ష్మి, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సూపర్‌వైజర్లు, ఐసీపీఎస్ సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వానలోనే విధి నిర్వహణ.. ట్రాఫిక్‌కు ఊరట

**సమయస్ఫూర్తితో స్పందించిన హాజీపూర్ ఎస్సై కిరణ్**

**చెట్టు తొలగించి వాహనాల రాకపోకలు పునరుద్ధరణ**



**మంచిర్యాల, జులై 30 (నినాదం):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా హాజీపూర్ మండలం ముల్కల గ్రామం వద్ద 63వ జాతీయ రహదారిపై గురువారం ఉదయం భారీ చెట్టు విరిగిపడి రోడ్డుకు అడ్డంగా పడింది. దీంతో జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. రెండు వైపులా వాహనాలు భారీగా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే హాజీపూర్ ఎస్సై కిరణ్ తన పోలీసు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. వెంటనే మున్సిపల్ సిబ్బందికి సమాచారం ఇచ్చి, వారి సహకారంతో వర్షాన్ని లెక్కచేయకుండా రోడ్డుపై పడిన భారీ చెట్టు కొమ్మలను కత్తిరించి పక్కకు తొలగించారు. అనంతరం రహదారిని పూర్తిగా శుభ్రం చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. దీంతో కొద్దిసేపటికే జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు యథావిధిగా ప్రారంభమయ్యాయి. వర్షంలోనూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమయస్ఫూర్తితో స్పందించి ట్రాఫిక్‌ను పునరుద్దరించిన హాజీపూర్ ఎస్సై కిరణ్, పోలీసు సిబ్బంది, మున్సిపల్ కార్మికుల సేవలను స్థానికులు, వాహనదారులు అభినందించారు. ప్రజల భద్రతే తమ బాధ్యత అనే భావనతో విధులు నిర్వహించిన పోలీసుల సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ ఘటనతో అత్యవసర పరిస్థితుల్లో పోలీసు-మున్సిపల్ శాఖల సమన్వయం ఎంత ముఖ్యమో మరోసారి స్పష్టమైంది.

# కుష్ణపల్లి ఒర్రె వరద ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జులై 30(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, బెజ్జూర్ మండలం కుష్ణపల్లి శివారులోని ఒర్రె వద్ద వరద ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాన్ని సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు గురువారం పరిశీలించారు. వరద పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకొని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అటవీ శాఖ అనుమతులు లభించకపోవడంతో బెజ్జూర్ మండలంలోని కొన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రిని కలిసి అటవీ శాఖ అనుమతులు పొందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ పరిశీలనలో ఎమ్మార్వో రామ్మోహన్‌రావు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, సీఐ సంతోష్‌కుమార్, ఎస్సై పాషా, ఏవో నాగరాజు, సర్పంచ్ వడ్డేపల్లి శ్రీనివాస్, నాయకులు సామల తిరుపతి, గడ్డం రాజేష్, పొన్న ప్రవీణ్, నికాడి రమేష్, వసీఉల్లా ఖాన్, మెస్రం రాజారామ్, గూడ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

**అనాథ పిల్లలకు అన్ని విధాలా అండగా ఉంటాం**

బెజ్జూర్ మండలం రేచిని గ్రామానికి చెందిన ఆదే తిరుపతమ్మ ఇటీవల మృతి చెందగా, ఏడాది క్రితమే ఆమె భర్త ఆదే లక్ష్మణ్ మరణించడంతో వారి ముగ్గురు పిల్లలు అనాథలుగా మిగిలారు. ఈ నేపథ్యంలో సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు గురువారం ఆ కుటుంబాన్ని పరామర్శించి పిల్లల పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు బీమా ద్వారా లభించే రూ.5 లక్షలను వారి కుమార్తె పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా జమ చేస్తామని తెలిపారు. ఇద్దరు పిల్లలకు మిషన్ వాత్సల్య పథకం కింద నెలకు రూ.4 వేల చొప్పున ఆర్థిక సాయం మంజూరు చేయించడంతో పాటు, వారి విద్యాభ్యాసానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి/ముధోల్, జులై 30 (నినాదం):** ముధోల్ మండలంలోని గన్నోర గ్రామంలో, బాసర మండలంలోని కౌట గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబాలను ఎమ్మెల్యే శ్రీ పవార్ రామారావు పటేల్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతి చెందిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లేట్లతో ఉపాధ్యాయుల సందేశం

**ప్లాస్టిక్‌కు గుడ్‌బై.. పర్యావరణానికి జై'**

**మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య**



**సుల్తానాబాద్, జులై 30 (నినాదం):** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి జడ్పీ హెచ్‌ఎస్‌లో జరుగుతున్న 3 రోజుల ప్రాథమిక ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు స్టీల్ ప్లేట్లను తీసుకువచ్చి భోజనం చేయడం ప్రశంసనీయమని మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్యఅన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని, వారు ఆచరించే మంచి అలవాట్లను విద్యార్థులు, తల్లిదండ్రులు అనుసరిస్తారని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పునర్వినియోగ వస్తువులను ఉపయోగిస్తూ పర్యావరణ పరిరక్షణలో ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని సూచించారు. చిన్న చిన్న మార్పులే భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందిస్తాయని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను తమ బాధ్యతగా భావించి సహకరించాలని ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య పిలుపునిచ్చారు.

# 12 గంటల్లోనే మైనర్ల జాడ

**పోలీసుల మెరుపు ఆపరేషన్ సక్సెస్**

**సీఐ రంజిత్ రావు, ఎస్ఐ చంద్రకుమార్ లను అభినందించిన డిసిపి రామ్ రెడ్డి**





**సుల్తానాబాద్, జులై 30 (నినాదం):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీలో ఉన్న బాలసదన్ చిల్డ్రన్ హోమ్ నుంచి తప్పిపోయిన ఇద్దరు మైనర్ బాలికలను పోలీసులు కేవలం 12 గంటల్లోనే సురక్షితంగా గుర్తించి రక్షించారు. పెద్దపల్లి డీసీపీ రామ్‌రెడ్డి, ఐపీఎస్ ఆదేశాలతో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వేగంగా గాలింపు చేపట్టారు. సీసీ టీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు, ప్రయాణ మార్గాలను విశ్లేషించిన పోలీసులు బాలికలు సుల్తానాబాద్ నుంచి ఆటోలో పెద్దపల్లి రైల్వే స్టేషన్‌కు చేరుకుని, అక్కడి నుంచి రైలులో భువనగిరికి, అనంతరం బస్సులో నల్గొండకు వెళ్లినట్లు గుర్తించారు. నల్గొండ బస్టాండులో వారిని గుర్తించి సురక్షితంగా అదుపులోకి తీసుకుని, చట్టపరమైన ప్రక్రియ అనంతరం సంబంధిత అధికారులకు అప్పగించారు. ఈ ఆపరేషన్‌లో సుల్తానాబాద్ సీఐ పొన్నమనేని రంజిత్‌రావు, ఎస్సై చంద్రకుమార్, పోలీసు సిబ్బంది, టెక్నికల్ టీమ్ సమన్వయంతో పనిచేసి ఆపరేషన్‌ను విజయవంతం చేశారు. వేగంగా స్పందించి మైనర్ బాలికలను క్షేమంగా రక్షించిన పోలీసు బృందాన్ని డీసీపీ రామ్‌రెడ్డి అభినందించగా, ప్రజాప్రతినిధులు, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు, స్థానిక ప్రజలు కూడా పోలీసుల అప్రమత్తత, అంకితభావాన్ని ప్రశంసించారు.

# ఓపెన్ కాస్ట్ గనుల్లో వర్షార్పణం.. ఉత్పత్తి స్తంభనం



**మంచిర్యాల, జులై 30(నినాదం):** రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా ఓపెన్‌కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తికి గట్టి దెబ్బ కొట్టాయి. గనుల అడుగుభాగంలో భారీగా వర్షపు నీరు చేరడంతో బొగ్గు, మట్టి తవ్వకాల పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ఫలితంగా రోజువారీ ఉత్పత్తి లక్ష్యాలు దెబ్బతింటుండగా, బొగ్గు సరఫరాపై కూడా ప్రభావం పడే పరిస్థితి నెలకొంది. భారీ వర్షాలతో గనుల్లోని వర్కింగ్ ఫేస్‌లు నీటితో నిండిపోవడంతో ఎక్స్‌కవేటర్లు, డంపర్లు, డ్రిల్లింగ్ యంత్రాలు నిలిపివేయాల్సి వచ్చింది. బురదగా మారిన రహదారుల కారణంగా యంత్రాల రాకపోకలు కూడా కష్టసాధ్యంగా మారాయి. కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రమాదకర ప్రాంతాల్లో పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. వర్షపు నీటిని బయటకు పంపేందుకు అధిక సామర్థ్యం గల పంపులను వినియోగిస్తూ యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు. వాతావరణం అనుకూలించిన వెంటనే ఉత్పత్తిని పునరుద్ధరించి, కోల్పోయిన ఉత్పత్తిని అదనపు షిఫ్టుల ద్వారా భర్తీ చేయాలని సింగరేణి యాజమాన్యం కార్యాచరణ సిద్ధం చేసింది.

**ఉత్పత్తి లక్ష్యాలకు పరీక్షా సమయం...**

వర్షాల కారణంగా ఒకవైపు తవ్వకాలు నిలిచిపోగా, మరోవైపు బొగ్గు రవాణాపైనా ప్రభావం పడుతోంది. గనుల నుంచి బొగ్గును నిల్వ కేంద్రాలకు తరలించడంలో జాప్యం ఏర్పడుతోంది. వర్షాలు మరికొన్ని రోజులు కొనసాగితే నెలవారీ ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం సవాలుగా మారే అవకాశం ఉందని గని వర్గాలు భావిస్తున్నాయి.

**ముందు భద్రత.. తర్వాత ఉత్పత్తి...**

భారీ వర్షాల నేపథ్యంలో కార్మికుల భద్రతకు సింగరేణి యాజమాన్యం ప్రాధాన్యత ఇస్తోంది. నీటితో నిండిన ప్రాంతాల్లో పనులను పూర్తిగా నిలిపివేసి, పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తోంది. గనుల్లోని నీటిని తొలగించిన తర్వాత మాత్రమే యంత్రాలను తిరిగి రంగంలోకి దించనున్నారు.

# ఇనుప చక్రాలతో రోడ్లపైకి వస్తే సీజ్ తప్పదు

**కేజీ విల్స్ ట్రాక్టర్ సీజ్**

**యజమానిపై చట్టపరమైన చర్యలు**

**ఇక నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**ఎలిగేడు ఎస్సై మధుకర్**



**సుల్తానాబాద్, జులై 30(నినాదం):** ప్రధాన రహదారులను ధ్వంసం చేస్తున్న కేజ్ వీల్స్ (ఇనుప చక్రాలు) కలిగిన ట్రాక్టర్లపై ఎలిగేడు పోలీసులు కఠిన చర్యలు ప్రారంభించారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామ శివారులో ఆర్ అండ్ బి ప్రధాన రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా కేజ్ వీల్స్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని, యజమానిపై చట్టపరమైన చర్యల కోసం తహశీల్దార్ యాకన్న ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌కు అప్పగించారు. ఎస్ఐ మధుకర్ ఆదేశాల మేరకు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు ట్రాక్టర్‌ను గుర్తించి తనిఖీ చేయగా, రహదారులకు నష్టం కలిగించే విధంగా ఇనుప చక్రాలతో నడుపుతున్నట్లు తేలింది. దీంతో ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి తదుపరి చర్యలు చేపట్టారు. వ్యవసాయ పనులకు మాత్రమే వినియోగించాల్సిన కేజ్ వీల్స్‌తో ప్రధాన రహదారులపై ప్రయాణించడం ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించే చర్య అని ఎస్ ఐ మధుకర్ హెచ్చరించారు. ఇకపై ఇలాంటి ఉల్లంఘనలకు పాల్పడితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# అంతర్గాంలో అధికారులతో జిల్లా పరిషత్ సీఈఓ నరేందర్ సమీక్ష

**పారిశుద్ధ్యంఎ సురక్షిత తాగునీరు, ప్రజారోగ్య రక్షణపై ప్రత్యేక ఆదేశాలు**



**అంతర్గాం, జులై 30 (నినాదం):** వర్షాకాలంలో ప్రజారోగ్య పరిరక్షణకు ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా పరిషత్ పెద్దపల్లి ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) కె. నరేందర్ స్పష్టం చేశారు. గురువారం అంతర్గాం మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన, వర్షాకాల పరిస్థితులు, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజారోగ్య చర్యలపై అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో జి. తిరుపతి, ఎంపీఓ బి. వేణుమాధవ్, ఏపీఓ రమేష్, సూపరింటెండెంట్ ఎస్. రవిబాబుతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామాల్లో కాలానుగుణంగా వ్యాపించే అంటువ్యాధులను అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని, జలసిరి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, తాగునీటి వనరులను పరిశుభ్రంగా ఉంచాలని సీఈఓ ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడంతో పాటు, నిల్వ నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రజల్లో వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో ప్రజలు మరిగించి చల్లార్చిన నీటినే తాగాలని, జ్వరం, దగ్గు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని ప్రజలకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రజారోగ్యాన్ని సమర్థవంతంగా కాపాడగలమని సీఈఓ కె. నరేందర్ పేర్కొన్నారు. సమావేశంలో వర్షాకాలంలో తీసుకోవాల్సిన అత్యవసర చర్యలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.



# డిసిపి కార్యాలయం నుంచి గోదావరి పుష్కరాలు

**2027 భద్రత ఏర్పాట్లపై రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం**

**నిర్మల్ ప్రతినిధి, జులై 30 ( నినాదం):** గోదావరి పుష్కరాలు-2027 సందర్భంగా భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై డీజీపీ కార్యాలయం నుంచి ఏడీజీపీ (లా అండ్ ఆర్డర్) శ్రీ మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా సీసీటీవీ నిఘా, డ్రోన్ సర్వైలెన్స్, ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర స్పందన బృందాలు, పార్కింగ్, బ్యారికేడింగ్ తదితర భద్రతా ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసి పుష్కరాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో , ఏ ఓ ఎండి యూనస్ అలీ నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్ సోన్ సీఐ గోవర్ధన్ రెడ్డి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వర్ష తీవ్రతను పరిశీలించిన పోలీసులు

**ధర్మారం జులై 30 (నినాదం) :** మండలంలో వివిధ గ్రామాలలో వర్షాభావ పరిస్థితులను పరిశీలించిన సిఐ కె ప్రవీణ్ కుమార్ ఎస్సై ప్రవీణ్ కుమార్. అక్కడక్కడ గల వాగులు కల్వర్టులు మేడారం లో ఉన్న ఏడు పంపుల వద్దకు వెళ్లి వరద ఉధృతిని పరిశీలించి ప్రజలకు కొన్ని ముఖ్య సూచనలు చేశారు. వర్షాలు విపరీతంగా కురుస్తుండడంతో వాహన దారులు జాగ్రత్తగా వెళ్లాలని వాగులు కల్వర్టులు దాటేవారు వరద ప్రవాహం చూసుకొని దాటాలని అలాగే చేపలు పట్టడానికి ఎవరు వెళ్ళకూడదని కరెంటు పోల్స్ కి దగ్గరగా ఉండరాదని పురాతనమైన ఇల్లు ఉన్నవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అత్యవసర పరిస్థితులు ఉన్నట్లయితే 100 లేదా 112 కి కాల్ చేయగలరని సిఐ ప్రవీణ్ కుమార్ ప్రజలకు తెలిపాడు.



# వరద బీభత్సం.. రైతు జీవితంపై ప్రకృతి పిడుగు

**ప్రవాహంలో కొట్టుకుపోయిన రెండు బర్రెలు.. రూ.1.60 లక్షల పశుసంపద నష్టం**

**బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం అందించాలని కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి డిమాండ్**





**రామగుండం, జులై30 (నినాదం):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు రైతుల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. 29వ డివిజన్ పరిధిలోని లింగాపూర్ గ్రామంలో వరద ఉద్ధృతికి రైతు తిప్పని రాములు చెందిన రెండు బర్రెలు కొట్టుకుపోయి మృతి చెందాయి. ఈ ఘటనతో రైతు కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. స్థానికుల వివరాల ప్రకారం, మృతిచెందిన రెండు బర్రెల విలువ సుమారు రూ. 1.60 లక్షలు ఉంటుందని తెలిపారు. ఆ పశువులపైనే కుటుంబ జీవనోపాధి ఆధారపడి ఉండటంతో ఒక్కసారిగా ఆర్థికంగా తీవ్ర దెబ్బ తగిలిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యం తమ కుటుంబాన్ని కుదేలు చేసిందని కన్నీరుమున్నీరయ్యారు. ఘటనపై సమాచారం అందుకున్న 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ప్రభుత్వ అధికారులతో మాట్లాడి, పశుసంపద నష్టాన్ని వెంటనే అంచనా వేసి అత్యవసర నష్టపరిహారం మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రకృతి విపత్తుల కారణంగా జీవనాధారాన్ని కోల్పోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, బాధిత కుటుంబానికి ప్రత్యేక ఆర్థిక సహాయం అందించి తిరిగి నిలదొక్కుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.

# కార్పోరేషన్ నిర్లక్ష్యంవల్లే రామగుండంలో వరద పరిస్థితులు

**ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ బాధ్యుడు దినేష్**

**మురికి కాలువలు, యూజీడీ పూడికలు తొలగించకపోవడమే ప్రధాన కారణమని ఆరోపణ**

**కాలువలు, చెరువుల ఆక్రమణలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**



**గోదావరిఖని, జులై 30 (నినాదం):** వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఆరోపించారు. ఈ మేరకు గురువారం ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పలు అంశాలను ప్రస్తావించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో ప్రధాన మురికి కాలువలు, అంతర్గత డ్రైనేజీలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలలో పేరుకుపోయిన పూడికలను ముందస్తుగా తొలగించకపోవడం వల్లే నగరంలో వరద పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన పేర్కొన్నారు. వర్షాలు కురిసిన తర్వాత మాత్రమే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని విమర్శించారు. ప్రధాన కాలువల పక్కనే అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే వరద నీటి నిల్వకు ఉపయోగపడే చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురికావడంతో వర్షపు నీరు వెళ్లే మార్గాలు మూసుకుపోయాయని, ఫలితంగా అనేక డివిజన్లలోని ఇళ్లలోకి వరద నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం ప్రాంతంలో ప్రత్యేకంగా "హైడ్రా" తరహా వ్యవస్థను ఏర్పాటు చేసి, చెరువులు, కుంటలు, కాలువలపై జరిగిన ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని మద్దెల దినేష్ కోరారు. భవిష్యత్తులో వరద ముప్పు నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జోరు వానలో ప్రతిక్షణం ప్రజాసేవలో కౌన్సిలర్ సిద్ధ తిరుపతి

**13 వ వార్డు ప్రమాద ప్రాంతాల్లో ప్రత్యక్ష తనిఖీలు**

**వానలోను వర్దే ముందే.. ప్రజలకు అండగా కౌన్సిలర్**





**సుల్తానాబాద్, జులై 30 (నినాదం):** ప్రతిక్షణం ప్రజా సేవలో జోరువానను సైతం లెక్క చేయకుండాలోతట్టు ప్రాంతాలతో పాటు డ్రైనేజీల ను, శిధిలావస్థలో ఉన్న ఇండ్లను పరిశీలిస్తూ 13 వ వార్డు కౌన్సిలర్ సిద్ధ తిరుపతి ప్రజల సమస్యలు వింటూ సమన్వయంతో ముందుకెళ్తున్నాడు .గత మూడు రోజులుగా ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో 13వ వార్డులో కౌన్సిలర్ సిద్ధ తిరుపతి మున్సిపల్ సిబ్బందితో కలిసి విస్తృతంగా పర్యటించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లు, ప్రమాదకర ప్రాంతాలను పరిశీలించి, ప్రమాదం ఉన్న ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలకు తక్షణ జాగ్రత్తలు సూచించారు. పాత భవనాలు, బలహీనమైన ప్రహరీ గోడల సమీపంలో సంచరించ వద్దని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ప్రజలకు సూచించారు. వార్డులో నీటి నిల్వలు, డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించి, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సిద్ధ తిరుపతి మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే మా ప్రధాన లక్ష్యం, అని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో వార్డు అధికారి తిరుపతి, కాంగ్రెస్ నాయకుడు వేగోళం కర్ణాకర్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





నినాదం
శుక్రవారం 31 జులై 2026
ninadam.in

NINADAM CINEMA



# మరో లవ్ ట్రాక్ మూవీ శ్రీనివాస మంగాపురం

**ఆకట్టుకున్న జయకృష్ణ, రాషా తండానీ నటన**


ఘట్టమనేని కుటుంబం నుంచి యువ హీరోగా పరిచయమవుతున్న జయకృష్ణ, ప్రముఖ నటి రవీనా టండన్ కూతురు రాషా తడాని జంటగా నటించిన తాజా చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. 'ఆర్ఎక్స 100', మంగళవారం వంటి సంచలన చిత్రాల తర్వాత దర్శకుడు అజరు భూపతి తెరకెక్కించిన ఈ చిత్రంపై మొదటి నుంచి భారీ అంచనాలున్నాయి. మోహన్ బాబు, శ్యామ్, బ్రహ్మాజీ వంటి హేమాహేమీలు ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తిరుపతి నేపథ్యంతో ఈ కథ సాగుతుంది.

# శ్రీరాగా... మూడేళ్లుగా దగా

## పర్మిషన్ రాకున్నా పాఠశాల నిర్వహణ

### ఆర్జేడీ చెప్పినా చర్యలు శూన్యం!... ఆదేశాల అమలులోనూ అధికారుల మీనమేషాలు

### మౌలిక వసతులు లేకున్నా పట్టించుకోని వైనం.. విద్యాశాఖ అధికారుల తీరుపై విమర్శల వెల్లువ!




**ఉన్నతాధికారుల ఆదేశాలు ఇక్కడి అధికారులకు పట్టవు.. పాఠశాల పర్మీషన్ల విషయంలో వారిదే ఇష్టారాజ్యం..!! ఎలాంటి అనుమతులు లేకున్నా.. మౌలిక వసతులు లేకున్నా దర్జాగా పాఠశాల నడిపించుకోవచ్చు. అనుమతి లేకుండా నడుపుతున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు వచ్చినా.. వాటిని పట్టించుకోరు.!! అందుకు నిలువెత్తు సాక్ష్యంగా కొత్తగూడెం పట్టణంలోని శ్రీరాగా స్కూల్ నిర్వాకం అద్దం పడుతోంది. షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా నాలుగేండ్లుగా పాఠశాల నడుపుతున్నా.. కనీసం ఆ స్కూల్‌పై చర్యలు తీసుకోకపోవడం పట్ల అధికారుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది.**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూలై30 (నినాదం)**

శ్రీరాగా పాఠశాల యాజమాన్యం వాస్తవానికి భవనం నంబర్ 7-7-173 నందు మాత్రమే నిర్వహణ అనుమతులు ఉన్నాయి. కానీ, అధికారుల నుంచి ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోకుండానే భవన నంబర్ 7-7-174/2లో గత మూడేళ్లుగా అక్రమంగా పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఈ అంశంపై గత ఎంఈవో జరిపిన విచారణలో అక్రమాలు వెలుగులోకి రావడంతో, జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) గతేడాది ప్రస్తుతం స్కూల్ నడుస్తున్న 7-7-174/2 భవనానికి వెంటనే షిఫ్టింగ్ అనుమతులు తెచ్చుకోవాలని, లేనిపక్షంలో పాఠశాల అనుమతులను పూర్తిగా రద్దు చేస్తామని యాజమాన్యాన్ని తీవ్రంగా హెచ్చరించారు. కానీ శ్రీరాగా స్కూల్ యాజమాన్యంలో ఎలాంటి చలనం రాకపోవడంతో వరంగల్ ప్రాంతీయ విద్యాశాఖాధికారి (ఆర్జేడీ) నేరుగా రంగంలోకి దిగి పాఠశాలకు నోటీసులు జారీ రాశారు. అయినప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో, ఆర్జేడీ చివరి అవకాశంగా తక్షణమే షిఫ్టింగ్ ప్రక్రియ పూర్తి చేయకపోతే 7-7-173 నందు ఉన్న అసలు అనుమతులను రద్దు చేస్తామని స్పష్టం చేయడంతో, యాజమాన్యం షిఫ్టింగ్ పర్మిషన్ కొరకు అప్పటి ఎంఈవోకు దరఖాస్తు చేసుకుంది.

**మౌలిక వసతులు నిల్లు.. షిఫ్టింగ్ పర్మిషన్ రిజక్ట్!!**

యాజమాన్యం పెట్టుకున్న దరఖాస్తుపై ఎంఈవో ఇచ్చిన ప్రాథమిక నివేదికను పరిశీలించిన డీఈవో ఆర్జేడీకి ఒక సమగ్ర లేఖ ద్వారా షాకింగ్ విషయాలను వెల్లడించారు. భవన నంబర్ 7-7-174/2 పాఠశాల నడపడానికి కేవలం పనికిరాదని తేల్చి చెప్పారు. ఆ భవనంలో విద్యార్థులకు కనీస తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, కూర్చోవడానికి సరైన ఫర్నీచర్ కూడా లేవని పేర్కొన్నారు. అంతేకాకుండా, అత్యంత కీలకమైన అగ్నిమాపక భద్రత (ఫైర్ సేఫ్టీ) ప్రమాణాలు పాటించలేదని, ఆటస్థలం (ప్లేగ్రౌండ్) అసలే లేదని వివరించారు. ఈ నివేదిక ఆధారంగా ఆర్జేడీ వరంగల్ యాజమాన్యం పెట్టుకున్న షిఫ్టింగ్ దరఖాస్తును పూర్తిగా వెనక్కి పంపారు (రిజెక్ట్ చేశారు). అయినా కూడా శ్రీరాగా స్కూల్ యాజమాన్యం మాత్రం తమ దరఖాస్తు ఆర్జేడీ ఆఫీసులో పెండింగ్ ఉందంటూ అటు తల్లిదండ్రులను ఇటు అధికారులను తప్పుదారి పట్టిస్తూ అక్రమంగా పాఠశాలను నడిపిస్తున్నారు. అయితే ఈ వ్యవహారంలో డిఈవో కార్యాలయంలో పనిచేసే కొంతమంది సిబ్బంది సహకారం పుష్కలంగా ఉన్నట్టుగా విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఆదేశాలు ఉన్నా.. చర్యలు శూన్యం..**

శ్రీరాగా పాఠశాలకు సంబంధించి కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం, షిఫ్టింగ్ పర్మిషన్‌ను ఉన్నతాధికారులు తిరస్కరించడం, అంతేకాకుండా 2025-26 విద్యాసంవత్సరం నిలిపివేస్తామని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆ స్కూల్ ఇప్పటికీ తెరిచే ఉండడం కింది స్థాయి అధికారుల పనితీరు పట్ల అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. కింది స్థాయి అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాలను అమలు చేయకుండా, అక్రమంగా నడుస్తున్న స్కూల్‌ను మూసివేయకుండా చూసీచూడనట్లు వ్యవహరించడంపై పలువురు విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'షిఫ్టింగ్ పెండింగ' అనే సాకుతో కాలయాపన చేస్తూ, లాభాపేక్షతో విద్యార్థుల జీవితాలతో, ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న శ్రీరాగా స్కూల్ యాజమాన్యంపై, వారికి సహకరిస్తున్న అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు విద్యావేత్తలు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**మాకు షిఫ్టింగ్ పర్మిషన్ వస్తుంది : శ్రీరాగా య్యాజమాన్యం..**

మాకు డోర్ నెం.7`7`173లో పాఠశాలకు సంబంధించి అన్ని పర్మిషన్లు ఉన్నాయి. కానీ ఇప్పుడు నడుపుతున్న బిల్డింగ్‌కు సంబంధించి మాకు షిఫ్టింగ్ పర్మిషన్ లేదు. షిఫ్టింగ్ పర్మిషన్‌కు సంబంధించి ఆర్జేడీ ఆఫీసులో ఫైలు పెండింగ్‌లో ఉంది. త్వరలోనే వస్తుంది.

**నాలుగు రోజుల్లో రిపోర్ట్ పంపిస్తా.. : ఎంఈవో**

శ్రీ రాగా స్కూల్‌కు సంబంధించి ఆర్జేడీ ఆఫీసుకు పెట్టుకున్న షిఫ్టింగ్ పర్మిషన్ రిటర్న్ అయ్యింది. తిరిగి పర్మిషన్ కొరకు మళ్లీ దరఖాస్తు చేసుకోలేదు. ఆ స్కూలుకు సంబంధించి వివరాలు పంపాలని డిఈవో ఆదేశాలు ఇచ్చారు. మరో నాలుగు రోజుల్లో పాఠశాలను తనిఖీ చేసి ఆ వివరాలను డిఈవోకు పంపిస్తాం. పై అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.

# విశ్వంభరతో పోటీ పడనున్న జైలర్-2





అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకోవడానికి ఆయన అభిమానులు ఇప్పటినుంచే ఇప్పటి నుంచే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అయితే ఆగష్టు 22న రానున్న మెగాస్టార్ బర్త్ డే కానుకగా ఆయన నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సోషియో-ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' నుంచి అదిరిపోయే అప్‌డేట్ రాబోతున్నట్లు తెలుస్తుంది. దర్శకుడు మల్లిడి వశిష్ట తెరకెక్కిస్తున్న ఈ భారీ బ్జడెట్ చిత్రం, విజువల్ ఎఫెక్ట్స పనుల కారణంగా ఇంతకాలం ఆలస్యం అయినప్పటికీ, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను శరవేగంగా ముగింపు దశకు తీసుకువచ్చింది. యూవీ క్రియేషన్స్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో అందాల తార త్రిష నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి అద్భుతమైన బాణీలు, నేపథ్య సంగీతాన్ని అందిస్తున్నారు. కాగా, ఈ సోషియో-ఫాంటసీ అడ్వెంచర్‌ను దసరా పండుగకు టార్గెట్ చేస్తూ అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన ఆగస్టు 22న చిరంజీవి జన్మదిన వేడుకల సందర్భంగా చిత్రబృందం ప్రకటించబోతున్నట్లు సమాచారం. అయితే చిరంజీవి దసరా పండుగకు రాబోతుండటం అంతకంటే ఒక్కరోజు ముందుగానే రజనీకాంత్ జైలర్ 2 ప్రేక్షకులు రాబోతుండడంతో ఈ రెండు సినిమాలకు బాక్సాఫీస్ వద్ద బిగ్ క్లాష్ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ భారీ పోటీతో టాలీవుడ్ వర్సెస్ కోలీవుడ్ బాక్సాఫీస్ వార్ తారాస్థాయికి చేరడం ఖాయమని ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు.

# ధరణి అక్రమాలపై ఉక్కుపాదం.. బాధ్యులపై కఠిన చర్యలు!

**ధరణి మోసాల వెనుక ఉన్న నిజాలు త్వరలోనే బయటపెడతాం: మంత్రి పొంగులేటి**

**శ్రీనివాసరెడ్డి- పేదల భూములు కాజేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు అని ప్రకటన**





**ఖమ్మం ప్రతినిధి/తల్లాడ, జూలై 30(నినాదం):** ధరణి పోర్టల్ ద్వారా జరిగిన భూ అక్రమాలను సమూలంగా వెలికితీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. గురువారం కల్లూరులోని డీఎన్‌పీ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన సత్తుపల్లి క్లస్టర్ ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొని, ప్రజల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించారు.- ధరణి అక్రమాలు బాహ్య ప్రపంచానికి వెల్లడిస్తాంఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ధరణి వ్యవస్థను ఆసరాగా చేసుకుని అనేక అక్రమాలు, భూముల మళ్లింపులు, ప్రభుత్వ భూముల అక్రమ బదిలీలు జరిగాయని తెలిపారు. పేదల భూములను ఎలా కాజేశారో సమగ్ర విచారణ ద్వారా ఆధారాలతో సహా త్వరలోనే ప్రజల ముందుకు తెస్తామన్నారు. ఎంతటి వారైనా సరే తప్పు చేసిన వారిని వదిలిపెట్టేది లేదని, కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు.- 50 ఏళ్ల రెవెన్యూ సమస్యలకు పరిష్కారంసత్తుపల్లి, కల్లూరు ప్రాంతాల్లో గత 50 ఏళ్లుగా నలుగుతున్న భూ సమస్యలను సమగ్ర భూ రీ-సర్వే ద్వారా పరిష్కరిస్తున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. మరో ఏడాదిన్నర వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా సర్వే పూర్తి చేసి రైతులకు, భూయజమానులకు శాశ్వత పరిష్కారం అందిస్తామన్నారు.ఈ ప్రజాదర్బార్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్‌రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సూర్య 47 దీపావళి బరికోసం సిద్ధం

తమిళ స్టార్ హీరో సూర్యకు ఇప్పటికే వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. రీసెంట్ గా జితు మాధవన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'సూర్య47' షూటింగ్‌ను పూర్తి చేశారు. చిత్రబృందం విడుదల చేసిన బీహైండ్ ది సీన్స్ వీడియోతో షూటింగ్ ముగిసిన విషయాన్ని అధికారికంగా వెల్లడించగా, ఇప్పుడు ఈ సినిమా విడుదల తేదీపై ఆసక్తికర చర్చ మొదలైంది. అందుతున్న సమాచారం ప్రకారం, 'సూర్య47'ను ఈ దీపావళి సందర్భంగా థియేటర్లలో విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ వార్త నిజమైతే సూర్యకు ఇది వరుసగా మూడో థియేట్రికల్ విడుదలగా నిలవనుంది. ఇప్పటికే 'కరుప్పు'తో ప్రేక్షకులను పలకరించిన ఆయన, ఆగస్టు 14న వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు.





# లెనిన్ సరికొత్త రికార్డులు


**వందకోట్ల క్లబ్బులో అఖిల్ లెనిన్ చేరిక**


టాలీవుడ్ యువ సామ్రాట్ అఖిల్ అక్కినేని కెరీర్‌లో ఓ సరికొత్త చరిత్రాత్మక అధ్యాయం మొదలైంది. ఆయన నటించిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ లెనిన్ చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు సృష్టిస్తూ, ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్ల మైలురాయిని విజయవంతంగా అధిగమించింది. దీంతో అఖిల్ కెరీర్‌లో తొలి బ్లాక బస్టర్‌ను నమోదు చేయడంతో పాటు తొలి రూ.100 కోట్ల సినిమాగా రికార్డుల కెక్కింది. జూలై 10న భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా, తొలి ఆట నుంచే పాజిటివ్ టాకనూ సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టించింది.

# ప్రజలకు ఆధునిక... పట్టణ మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**రూ.76.46 కోట్లతో నాలుగు ప్రధాన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు**





మేడ్చల్ కలెక్టరేట్ జులై 30 (నినాదం): నాణ్యతతో, పారదర్శకంగా నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు & వాణిజ్య శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో రూ.76.46 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐ.ఎ.ఎస్., మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ మిక్కిలినేని మను చౌదరి, ఐ.ఎ.ఎస్., ఉప్పల్ జోనల్ కమిషనర్ శ్రీమతి రాధికా గుప్తా, ఐ.ఎ.ఎస్., కీసర డివిజన్ ఆర్డీఓ, ఎంఎంసీ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు, డిప్యూటీ కమిషనర్ (ఉప్పల్) ఆనంద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ బాబు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రామంతాపూర్ భజరంగ్ వ్యాయామశాల (రూ.90 లక్షలు): యువతకు ఆధునిక క్రీడా సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో భజరంగ్ వ్యాయామశాల భవనం గ్రౌండ్ ఫ్లోర్ విస్తరణ, బోర్‌వెల్ ఏర్పాటు, ఆధునిక జిమ్ పరికరాల ఏర్పాటుకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ పనుల ద్వారా క్రీడాకారులకు మెరుగైన శిక్షణ వాతావరణం కల్పించనున్నారు.

రామంతాపూర్ భాగాయత్ ఉప్పల్ (రూ.56.355 కోట్లు):ఈ ప్యాకేజీ కింద ప్రధాన స్టార్మ్ వాటర్ డ్రైన్ల నిర్మాణం, ఫుట్‌పాత్‌ల అభివృద్ధి, మల్టీ స్పోర్ట్స్ అరేనా నిర్మాణం, పలు కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం మరమ్మతులు, వి.టి. కమాన్ వద్ద బస్ స్టాప్ అభివృద్ధితో పాటు అనుబంధ మౌలిక వసతుల కల్పన పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పనులు వర్షపు నీటి పారుదల వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన రవాణా, క్రీడా సౌకర్యాలను అందించనున్నాయి.

బొడ్రాయి – చిలకనగర్ బీరప్పగడ్డ (రూ.3.23 కోట్లు):ఈ ప్రాంతాల్లో దెబ్బతిన్న సీసీ రోడ్ల మరమ్మతులు, స్టార్మ్ వాటర్ డ్రైన్ల పునర్నిర్మాణం, రిటైనింగ్ వాల్, స్టీల్ గిర్డర్ వంతెన నిర్మాణం, శ్మశానవాటికల అభివృద్ధి పనులు, బీరప్పగడ్డ ప్రాంతంలో రోడ్ల అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

చెర్లపల్లి (రూ.15.97 కోట్లు):చెర్లపల్లి, వాంపుగూడ, కాప్రా ప్రాంతాల్లో కల్వర్టుల పునర్నిర్మాణం, బలోపేతం, విస్తరణ, టెర్షియరీ స్టార్మ్ వాటర్ డ్రైన్ల నిర్మాణం, పునర్నిర్మాణం, ఆర్‌సీసీ పైప్‌లైన్ల ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం, వర్షపు నీటి పారుదల వ్యవస్థ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన పట్టణ మౌలిక వసతులు, ఆధునిక పౌర సేవలు, సమర్థవంతమైన వర్షపు నీటి పారుదల వ్యవస్థను అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం రహదారి సౌకర్యాలు, డ్రైనేజీ వ్యవస్థ, క్రీడా మౌలిక వసతులు, ప్రజా సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణాలు మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటాయని తెలిపారు.అభివృద్ధి పనులను అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో, పూర్తి పారదర్శకతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. మొత్తం రూ.76.46 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఈ కార్యక్రమంలో శంకుస్థాపనలు నిర్వహించబడగా, ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at RAHNUMA-E-DECCAN PRESS, H.No.12-2-837/A/3, Asifnagar, Hyderabad., Telangana-500028
Published at 6-3-439, Kisannagar, Karimnagar-505001(TS) Editor: B. Srinivas, PRGI.REGN.NO. APTEL/2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL: +91 8333068787